తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 10 పేజీలు: 12 వెల: 6.50




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT ONGOLE Ph: 9582547709.

10-02pg2exHMNWJQEC 2_10-02pg2exHMNWJQEC.qxd 10/Feb/26 12:33 AM Page 1



# చట్టాలను మార్చుకొందాం

>> సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైంది. విద్యుత్ రంగంలో ట్రూ అప్ నుంచి ట్రూడౌన్ చేసే పరిస్థితికి వచ్చాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 5757 మంది కానిస్టేబుళ్ల నియామకం కూడా పూర్తి చేశాం... వారి స్టైఫండ్ రూ.4500 నుంచి రూ రూ.12,500కు పెంచాం. మార్చిలోగా రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**రూ.4వేల కోట్లతో రహదారులు కళ కళ..**

సీఎం తన ప్రసంగాన్ని సమావేశంలో కొనసాగిస్తూ రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేశాం..మరో రూ.3 వేల కోట్లు ఖర్చు చేసి రోడ్లను నిర్మిస్తున్నాం. పల్లె పండుగ ద్వారా రూ.4 వేల కోట్లు ఖర్చు పెట్టి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. జీ రామ్ జీ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు పెడుతున్నాం. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని గతంలో అస్తవ్యస్తం చేశారు. దాన్ని సరిదిద్ది రూ.25 వేల కోట్లతో ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నాం, స్కూల్ కిట్లు పంపిణీ చేశాం. ఈసారి 9.88 గ్రోత్ రేట్ సాధించాం. త్వరలోనే డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలి. తలసరి ఆదాయం పెరిగేలా నిర్దుష్టమైన ప్రమాణాలను పెట్టుకున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ కేర్ నిర్వహించాలని నిర్ణయించాం. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రూ.440 కోట్లతో కట్టిన డయాఫ్రమ్ వాల్ ను గత పాలకులు ధ్వంసం చేశారని అన్నారు.

**సంజీవనితో జూలై 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్,**

సమావేశంలో సీఎం ఆరోగ్య అంశాలు,సంక్షేమ వసతి గృహాలపై మాట్లాడుతూ సంజీవని ద్వారా జూలై 2026 నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీ నింగ్, 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల స్క్రీనింగ్. చేస్తామన్నారు..12 తరగతి వరకూ ఉన్న 70 లక్షల మంది విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్స్ కూడా తయారు చేయాలన్నారు.కేర్ అండ్ గ్రో ద్వారా మాతా శిశు ఆరోగ్యం, పెరుగుదలను నమోదు చేయాలన్నారు.పౌష్టికాహారం అందించటంతో పాటు అవసరమైన సప్లిమెంట్స్ అందించేలా చర్యలు. చేపడతాయప్నారు..మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీలలోనూ పౌష్టికాహారాన్ని అందించేలా కార్యాచరణ ఉండాలి.అవిశ, మునగ, రకరకాల ఆకు కూరల్లో పౌష్టికాహారం లభిస్తుంది..వీలుంటే అన్న క్యాంటీన్లల్లో కూడా పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.నార్మల్ డెలివరీలు పెరిగేలా చూడాలన్నారు. సీజేరియన్ ఆపరేషన్లు తగ్గాలన్నారు.60 ఏళ్లు దాటితే ఇక ఏ పనీ చేయలేనన్న సైకాలజీని ప్రజల్లో మార్చాలి.

వివిధ వర్గాల ప్రజలతో అధికారులు మాట్లాడుతూ ఉంటే చాలా సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి... ..మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ... జనాభా విషయంలో చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య బాగా పెరిగిపోయిందని సీఎం చంద్రబాబు అన్నారు యూరప్‌లోని దాదాపు 20 దేశాల్లో ఏజింగ్ సమస్య ఉంది, లోన్లీగా తయారైంది. సామాజిక వేడుకలే లేవని తెలిపారు.



పాట్నాలో సోమవారం బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ని గజమాలతో సన్మానిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి

# ఫస్ట్.. విజయవాడ

>> బి గ్రేడులో ఒకే ఒక్క నియోజకవర్గం ఉంది. ఈ క్రమంలోనే 93 శాతం మార్కులు సాధించి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఈ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బీజేపీ నేత సుజనా చౌదరి ఉన్నారు. ఇక 92 శాతం మార్కులతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గాజువాక నియోజకవర్గం నిలిచింది. కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గం మూడో స్థానంలో నిలవగా.. విజయవాడ తూర్పు నాలుగో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచేలా పనిచేయాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు నిలిచారు. తాజాగా పనితీరు విషయంలో ఆయన నియోజకవర్గం రెండో స్థానంలో ఉండటం విశేషం.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 2% డిఎ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుశాతం డిఎను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు సిద్ధంచేసింది తాజా గణాంకాల ప్రకారం డీఏ 2 శాతం పెరిగి, మొత్తంగా 60 శాతానికి చేరుకోనుంది. ప్రస్తుతం కేంద్ర ఉద్యోగులకు 58 శాతంగా ఉన్న డీఏ, తాజా పెంపుతో 60 శాతానికి చేరుతుంది. కార్మిక శాఖ విడుదల చేసిన డిసెంబర్ 2025 నాటి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) డేటా ప్రకారం ఈ పెరుగుదల ఖాయం చేసారు. మార్చి మొదటి వారంలో జరిగే కేంద్ర క్యాబినెట్ భేటీలో దీనిపై అధికారిక ముద్ర పడనుంది. ఈ పెంపు జనవరి 1, 2026 నుండి అమలులోకి వస్తుంది. మార్చి నెల జీతంతో పాటు జనవరి, ఫిబ్రవరి నెలల బకాయిలు కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఒక ఉద్యోగి కనీస వేతనం రూ. 50,000 అనుకుంటే, ఇప్పటివరకు 58 శాతం డీఏ కింద రూ. 29,000 పొందుతున్నారు. ఇప్పుడు అది 60 శాతానికి చేరడంతో ఆమొత్తం రూ.30,000 అవుతుంది. అంటే నెల కు రూ. 1,000 అదనంగా లబ్ధి చేకూరుతుంది. అరియర్స్ కూడా తోడవ్వడంతో హోలీ లోపే ఉద్యోగుల చేతికి భారీ నగదు అందనుంది. 7వవేతనసంఘం గడువుముగిసిన నేపథ్యంలో, ఈడీఏ పెంపు ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలోఏర్పాటుకానున్న 8వ వేతన సంఘం ద్వారా ఈ డీఏను బేసిక్ జీతంలో విలీనం చేసే అవకాశం ఉంది.



తెలుగుభాషోత్సవాలలో పాల్గొన్న విద్యార్థులు

# తెలుగుభాషకు జవసత్వాలు పెంచాలి

**అంతర్జాతీయ తెలుగుభాషా సమావేశాలలో వక్తలు**

## ఉస్మానియా వర్సిటీలో రెండు రోజుల పాటు తెలుగు వేడుకలు

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, తెలుగు సంపద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంర్భంగా 4వ అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఫిబ్రవరి నెలలో ఒక్కో విశ్వ విశ్వవిద్యాలయాల్లో నిర్వహిస్తున్న సమావేశాల్లో నాల్గవది.తెలుగు...2026 సమావేశాలు రెండవ తెలుగు సాహిత్య కాంగ్రెస్ సంయుక్తంగా జరుగుతున్న ఈ సమావేశాలకు తెలుగుభాషను దీర్ఘకాలం నిలుపుకోవాల్సిన అవసరం, దాని పరిరక్షణకు ఉన్న మార్గాలను అన్వేషించడమే ఈ సదస్సుల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు సంపద సంస్థ గత మూడు సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో ఇలాంటి అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలను నిర్వహిస్తూ వస్తోంది.ప్రారంభ సదస్సులో ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు తెలుగులో పరిశోధనల అవసరాన్ని, పరిశోధన అంశాల ఎంపికలో తీసుకోవాల్సిన మెళకువలను వివరించారు. అనంతరం ప్రాచార్య శలాక రఘునాథ శర్మ తెలుగు భాష మాధుర్యాన్ని, ప్రత్యేకతను వివరించి, దాని పరిరక్షణకు తీసుకోవాల్సిన సులభ మార్గాలను సూచించారు.తెలుగుభాషా మాధుర్యం–పరిరక్షణ మార్గాలు, తెలుగుభాషా పరివ్యాప్తికి అవకాశాలు వంటి అంశాలపై నిర్వహించిన వివిధ సదస్సులో సుమారు 30 మంది పత్రాలను సమర్పించారు. యువ ప్రతినిధులు ఆధునిక సాంకేతికత, ప్రచార–ప్రసార మాధ్యమాల వినియోగంతో తెలుగును ఎలా నేర్చుకోవచ్చో, విస్తరింపజేయవచ్చో వివరించారు.ఈ సమావేశాలు కేవలం ఉపన్యాసాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రతినిధులుగా పాల్గొనే వారికి కూడా విస్తృత అవగాహన కల్పించేలా రూపొందించారు. తెలుగులో బోధనేతర ఉద్యోగాలు, పత్రికలు, టీవీ ఛానళ్లు, ప్రచురణ రంగంలో ఉన్న అవకాశాలు, భాషా పరిశోధనల్లో డిజిటల్ సాంకేతికత వినియోగం, ప్రవాస దేశాల్లో తెలుగు భాష స్థితిగతులు, నేటి తరానికి ఆటల ద్వారా భాషను నేర్పించే విధానాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నారు.

## భారత్- సీషెల్స్ బంధం

# మరింత బలోపేతం

>> పూర్తి సభ్యదేశంగా స్వాగతించారు. దీని వల్ల హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. భారత్- సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకం ప్రజల మధ్య సంబంధాలే ఇరు దేశాల బలమని మోదీ అన్నారు. సెషెల్స్‌లో నివసిస్తున్న భారతీయులు అక్కడి సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. తరతరాలుగా స్నేహబంధాన్ని వారు మరింత బలపరుస్తున్నారని తెలిపారు. అ సందర్భంగా సెషెల్స్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈమొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు,రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు ప్రధాని వివరించారు.ప్రధాని మోడీతో భేటీకి ముందు సెషెల్స్ అధ్యక్షుడు హెర్మినీ రాజ్‌ఘాట్‌ని సందర్శించి మహాత్మాగాంధీకి నివాళి అర్పించారు.

# రాజ్ కెసిరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

>> పిటిషన్‌లో జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా రాజ్ కెసిరెడ్డి ఉన్నారని, ఆయనకు రెగ్యులర్ బెయిల్ ఎలా సాధ్యమని ప్రశ్నించింది. హైకోర్టు అన్నీ పరిశీలించాకే బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిందని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా నాగమత్తు వాదనలు కొనసాగించగా ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన కుట్రకు రాజ్ కెసిరెడ్డి కేంద్ర బిందువుగా ఉన్నట్లు మాకు అనిపిస్తోంది. ఈ దశలో మేం జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదు. ఆయనకు బెయిల్ ఇస్తే దాని ప్రభావం కేసుపై తీవ్రంగా ఉంటుంది. ఈ కేసులో ఇప్పటివరకు తేలిన లెక్కల ప్రకారం రూ.750 కోట్లు డిపాజిట్ చేసిన షెల్ కంపెనీలతో కెసిరెడ్డికి నేరుగా సంబంధాలున్నట్లు కనిపిస్తోంది అని ధర్మాసనం పేర్కొంది. 9 నెలలుగా రాజ్ కెసిరెడ్డి జైలులో ఉన్నారని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. 700 కోట్లకు పైగా అక్రమాలు చోటుచేసుకున్న వ్యవహారంలో 9 నెలలు జైలులో ఉండటం ఎక్కువేమీ కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని విషయాలు కోర్టు ముందు ఉంచేందుకు న్యాయవాది సమయం కోరారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

10-02-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
అష్టమి ఉ.7.27
విశాఖ ఉ.7.55
వర్జ్యం : మ.12.24-2.12
దు.ఉ.8.55-9.41, 2) రా.10.46-11.32
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కోర్టు వ్యవహారములు, రాజకీయ వ్యవహారములు అనుకూలము. శుభ కార్యాలకు హాజరవుతారు.శ్రమ అధికం.

**వృషభం:** కుటుంబములోని వారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి ఉంటుంది.క్రయ విక్రయాలలో లాభాలు.

**మిథునం:** ఏదైనా ఒక విషయాన్ని అమలు పరిచే ముందు పూర్వాపరాల పూర్తిగా తెలుసుకొని రంగంలోకి దిగండి.

**కర్కాటకం:**నిర్మాణాత్మకమైన నిర్ణయాలను అమలుచేయుటకు తగిన వ్యక్తులను కలుస్తారు.నూతన విద్యావకాశాలు కలవు.

**సింహం:** వెనువెంటనే కాకపోయినా మీ నిజాయితీ, శ్రమ గుర్తింపుకు వస్తాయి. విందు, వినోదాలు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**కన్య :** వ్యాపార పరముగా చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు వుండవు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు.

**తుల :**ఆర్థిక సర్దుబాటులో మీ వ్యూహాలు ఫలిస్తాయి. ప్రజానంబంధాలు మెరుగుపడుతాయి..శ్రమ అధికం.

**వృశ్చికం:**తనఖాలలో ఉంచిన డాక్యుమెంట్లను విడుదల చేసుకుంటారు. ఇతరులకు సాయం అందిస్తారు.

**ధనుస్సు:** వీసా, పాస్పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కార మున్నది జాగ్రత్త.ఖర్చులు అధికంగా ఉంటాయి.

**మకరం:**స్వంత విషయాలలో ఇతరుల జోక్యమును రానీయకండి. ప్రముఖులతో పరిచయాలు.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**కుంభం:** పంచాయితీలు మధ్యవర్తిత్వములు చోటుచేసుకుంటాయి. నష్టం రావలసిన చోట నష్టం రాదు.క్రయ విక్రయాలలో లాభాలు.

**మీనం :** వ్యతిరేక వాతావరణంలో అనుకూల ఫలితాలు సాధించడానికి విశేషంగా కృషి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నాగాయలంక ఈల చెట్ల దిబ్బ గ్రామంలో దారుణం

## పీతలుపట్టే వృత్తికారులపై దాడులు, వెట్టి చాకిరి

**విజయవాడ.ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** పీతలు పట్టే వృత్తికారులను కూలీకి తీసుకుని వచ్చి.వేట పడని రోజున వారిని శారీరకంగా శిక్షిస్తూ అమానవీయంగా వ్యవహరిస్తున్న కొందరి దుశ్చర్యల బాగోతం వెలుగులోకి వచ్చింది.నాగాయలంకలో ఈల చెట్ల దిబ్బ గ్రామంలో ఈ దారుణం కొనసాగుతుంది దివిసీమ చరిత్రలో ఎన్నడూ ఎరుగని రీతిలో జరుగుతున్న ఘోరం.

నాగాయలంక మండలం ఈల చెట్ల దిబ్బ గ్రామంలో చేపలు,పీతలు వంటి వాటిని పట్టే వృత్తికారులను బంధించి వారి చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు.

తమ ప్రాణాలకు రక్షణ కల్పించి మమ్మల్ని విడిపించండి మహాప్రభూ అంటూ వేడుకుంటున్న ఎస్టీ కులానికి చెందిన ఈ మైదాన ప్రాంత ఆదివాసులు కోరుతున్నారు.

నాగాయలంక మండలం ఈల చెట్ల దిబ్బ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మైదాన ప్రాంత ఆదివాసీలు పీతల వేటకు వెళ్లాలని డబ్బు ఆశ చూపించి వారిని ఈల చెట్ల దిబ్బ గ్రామానికి తీసుకొని వెళ్లి మడ అడవుల్లో వారిచేత పీతలు వేట చేయిస్తున్నారు.

మొదటి రెండు రోజులు కావలసినవి ఇచ్చి తర్వాతి రోజు నుంచి వారికి మద్యం పోయించి దొంగ లెక్కలు రాసి వీళ్లే వాళ్లకి బాకీ ఉన్నట్లు దొంగ లెక్కలు పుట్టించి బందీలుగా చేసి వారిచే వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు.

వేటపడని రోజుల్లో కొంతమందిని ఈ దుర్మార్గులు తలకిందులుగా చెట్టుకు వేలాడదీసి కర్రలతో కొట్టి హింసిస్తున్నారని వారి బాధను వెలగకుతున్నారు

మహిళలు చిన్నపిల్లలు అని కూడా చూడకుండా గదిలో బంధించి దాడులకు పాల్పడుతున్నారని వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారి నుంచి మాకు విముక్తి కల్పించాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు

వాళ్ల కుటుంబ సభ్యులు బంధువులు చనిపోయిన పంపించకుండా వారి ఆధార్ కార్డులు రేషన్ కార్డులు లాక్కుని వారిని గదిలో బంధించి చిత్ర హింసలకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. యానాదులుగా పుట్టటమే మేము చేసిన తప్పా అని అధికారులను ప్రశ్నిస్తున్నారు? ధైర్యం చేసి ఎవరన్న ఎదురు తిరిగితే వారిని కనపడకుండా చేస్తున్నారని వారి ముందు మాట్లాడాలన్నా భయమేస్తుందని ఆ దుర్మార్గుల నుండి వారికి విముక్తి కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.ఈ గ్రామంలోనే మండలంలో ఇంకొన్ని గ్రామాల్లో ఇలాగే యానదులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ యానాదులను బందీలుగా చేస్తున్నారని వారందరికీ విముక్తి కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు

గతంలో ఇలాంటి ఘటనలపై గుంటూరు జిల్లాలో కూడా పలు కేసులు నమోదయ్యాయని అధికారులు ఎవరన్నా విచారణకు వస్తే వారిని డబ్బుతో కొనేసి వీరిని అడవుల్లో దాచేస్తున్నారని ఎవరైనా నోరు విప్పితే పీక మీద కత్తి పెట్టి చంపేస్తామని బెదిరిస్తున్నారని అక్కడి యానాదులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

వెంటనే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న దుర్మార్గులపై ప్రభుత్వం చర్యలు చేపట్టి వారిని వారి సొంత గ్రామాలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.



సోమవారం న్యూఢిల్లీలో పరీక్షా పే చర్చ 2026 కార్యక్రమంలో విద్యార్థులతో సంభాషిస్తున్న ప్రధాని మోడీ

# నాలుగు ఎన్ఐటిటిటి కేంద్రాలు

>> స్థానిక పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రంగాల వారి శిక్షణ కార్యక్రమాల రూపకల్పన చేపడుతున్నట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లో NITTTR సేవల వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి వివరంగా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వి।గిగిగిళి ప్రధాన సంస్థలు దేశంలో భోపాల్, చండీగఢ్, చెన్నై, మరియు కోల్ కతాలలో ఉన్నాయని చెప్పిన కేంద్ర మంత్రి వీటికి అనుబంధంగా విజయవాడ (ఆంధ్రప్రదేశ్) సహా పలు చోట్ల విస్తరణ కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు.

2016లో స్థాపించబడిన చెన్నై వి।గిగిగిళి ఆధ్వర్యంలో నడుస్తున్న విజయవాడ విస్తరణ కేంద్రం ప్రస్తుతం గుంటూరు జిల్లా మంగళగిరిలో ఉన్న సాంకేతిక విద్య, శిక్షణ మండలి ప్రాంగణం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాల పరిధిని విస్తరించినందుకు జాతీయ విద్యా విధానం (వినిశి) 2020 కి అనుగుణంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. వీటిలో స్వయం అభ్యాసానికి తోడ్పడే ఆన్లైన్ ఓపెన్ కోర్సులు శీజూతిత్రిలీ వేదిక ద్వారా అందించడం, ఈ ప్రశిక్షణ్ అనే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర సాంకేతిక విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ లు, ఇంజనీరింగ్ కళాశాలలు మరియు ఇతర ఉన్నత విద్యాసంస్థలతో సహకారాన్ని పెంచి, అవసరాల ఆధారిత కార్యక్రమాలు, సామర్థ్య అభివృద్ధి చర్యలు మరియు హిందీతో పాటు ఇతర భారతీయ భాషల్లో శిక్షణ మాడ్యూళ్ళ అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు ఏలూరు ఎంపీకి ఇచ్చిన సమాధానంలో మంత్రి వివరించారు.

# ప్రజలపై విద్యుత్ భారం లేదు..

>> వల్ల వేగంగా ట్రాన్సిషన్ జరుగుతుంది. గతంలో ఏపీలో నీరు, విద్యుత్ విషయంలో లోటు ఉండేది. ఇప్పుడు మిగులు పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక మీటరు వరకు భూగర్భ జలాలను పెంచటం ద్వారా దాదాపు రూ.4 వేల కోట్ల రూపాయలు ఆదా అవుతుంది." అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

చిన్న రైస్ మిల్లు పెట్టడానికి 30కు పైగా అనుమతులు కావాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితి పోవాలి. చిన్నపాటి వ్యాపారం ప్రారంభించడానికి 30 చోట్లకు తిరగడం కష్టసాధ్యమైన అంశం. మరోవైపు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నాం... వివిధ కీలక శాఖల్లో నిబంధనలను సరళతరం చేయాలి. అగ్నిమాపక, పురపాలక, అటవీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇలా వేర్వేరు శాఖల్లో నిబంధనలను మరింత సడలించాలి. నిర్దేశిత కాలపరిమితి ముగిసిన తర్వాత చట్టాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. సంస్కరణల్లో ముందుండాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి ఎలాంటి ఆటంకమూ రాకూడదు. శాండ్, మైన్ తదితర అంశాల్లో నిబంధనలు సులభంగా ఉండాలి.సింగిల్ విండో విధానం అనుసరించాలన్నారు.. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ కూడా రానీయకుండా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అధికారుల నుంచి ఇబ్బందులు వస్తున్నాయనే ఫిర్యాదులు ఇంకా వస్తున్నాయి. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మెటీరియల్ సరఫరాకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సేవలను అందుబాటులోకి తేవాలి. వీటి గురించి చాలా కాలంగా మాట్లాడుతున్నాం... దేవదాయం వంటి శాఖలు ఇంకా గాడిలో పడాల్సి ఉంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా పనులు పూర్తి చేసుకోగలిగేలా చేయడమే సుపరిపాలన. ఆ దిశగా అందరూ కృషి చేయాలి.. అందరూ భాగస్వాములు కావాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నాణ్యమైన ఉత్పత్తులు వస్తేనే ఎక్కువ మార్కెట్ సాధ్యం అవుతుంది. స్వయం సహాయ సంఘాలకు కూడా స్వయం అనే పేరిట బ్రాండ్ రూపొందించాం.

ఈ బ్రాండ్ ద్వారా వారు తయారు చేసిన ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండింగ్ రావాలి. ఉత్పత్తుల నాణ్యతతో పాటు బ్రాండ్ ఇమేజ్ ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది. నగర ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణం కోసం అవసరమైన మేరకు భూసేకరణ చేపట్టాలి...దీనికి అవసరమైన నిధులను పీసీబీ సమకూరుస్తుంది. రూ.300 కోట్ల వ్యయంతో ఎస్టీపీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో లెగసీ వేస్ట్‌ను వేగంగా క్లియర్ చేయాలి. 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యంగా ప్రణాళికలు చేయాలి. ఉగాది నుంచి పాఠశాలల్లో గ్రీన్ కవర్ కోసం దేశీయ వృక్ష జాతుల పెంపకంపై కార్యాచరణ రూపొందించాలి. గ్రీన్ కవర్ పెంచే విషయంలో విద్యార్థులను భాగస్వాములను చేయటం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. తీర ప్రాంతంలో ఆర్కిడ్స్ సాగు ద్వారా రైతులకు ఆదాయం, కోత నివారణ సాధ్యం అవుతుంది. పన్నులను పూర్తి స్థాయిలో వసూళ్లు చేయాలి... అలాగని వ్యాపారులను వేధించి వసూలు చేయవద్దు.. రాష్ట్ర ఖజానాకు నష్టం రాకూడదని సిఎం అన్నారు.

# అంబటికి బెయిల్

>> ఉన్నారు. ఈ కేసులో బెయిల్ మంజూరైనప్పటికీ, ఇతర కేసుల్లో రిమాండ్ కొనసాగుతోంది. గత నవంబర్ 12న నమోదైన ఒక కేసులో ఈ నెల 22 వరకు రిమాండ్ పొడిగించింది. అంబటి మీద మొత్తం 36కు పైగా కేసులు ఉన్నాయి. గుంటూరు, ఈస్ట్ గోదావరి, బాపట్ల, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో నమోదయ్యాయి.ఇక తనపై ఉన్న కేసులు క్వాష్ చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అంబటి పిటిషన్‌ను దాఖలు ఫిబ్రవరి 11కు వాయిదా వేసింది.

# రేపటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**విజయవాడ.ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఈనెల 11వ తేదీ నుండి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు సమాచారం. మొత్తం 20 పని దినాలుగా సమావేశాలు కొనసాగునట్లు నిర్ణయించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిపై, ప్రభుత్వం ఆకర్షించిన పెట్టుబడులపై పెట్టుబడులపై, రాష్ట్రంలో అమలు చేస్తున్న జల వనరుల నిలవలపై, నిర్మాణాలపై సుదీర్ఘ చర్చను కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. కనీసం ఈ సమావేశాలకైనా గతంలో అధికారం చలాయించిన వైకాపా సభ్యులు హాజరవ్వాలని ఇప్పటికే సూచించినట్లు సమాచారం. సమావేశాలకు హాజరు కాకపోతే వారి జతపత్యాలను నిలిపేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదన చేసినట్లు తెలియ వచ్చింది . ముఖ్యంగా ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అసెంబ్లీ ద్వారా సూచన చేయాలని ప్రభుత్వ వర్గంలో చర్చ జరిగింది. అందువలన మార్చి మొదటి వారం వరకు సమావేశాలు కొనసాగే అవకాశం ఉందని విశ్వసనీయంగా తెలిసింది. ఈనెల 11వ తేదీన స్పీకర్ అధ్యక్షతన జరిగే బీఏ సి సమావేశంలో నిర్ణయించే అవకాశం ఉంది.

# రాజకీయంగా దెబ్బతీసేందుకే అక్రమ సంబంధాలు అంటగడుతున్నారు: తేజ్ ప్రతాప్ యాదవ్

**పాట్నా, ఫిబ్రవరి 9:** ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆ పార్టీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుట్ర వెనుక ఆర్జేడీ మహువా ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని తేజ్‌ప్రతాప్ అన్నారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకుఅక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు ప్రచారం చేసి, పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారన్నారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తామన్నారు. తేజ్ ప్రతాప్ 2018లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు. అయతే వీరి మధ్య విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల సమయంలో తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ప్రత్యక్షమైంది. ఆమె పేరుఅనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు ఆ పోస్టులో ఉండడంతో అప్పట్లో అది వైరల్‌గా మారింది.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 10 పేజీలు: 12 వెల: 6.50

రేపటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2
భక్తులకు ఇక తేలికగా తిరుమల లడ్డూ ప్రసాదం 9

**జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.16,855 కోట్ల నిధులు**

**ఎంపి మేడా రఘునాథరెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి సోమన్న జవాబు**

## గ్రామాల్లో 75% ఇళ్లకు నీటి కనెక్షన్లు



**రాజంపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకు 74.87శాతం లై కనెక్షన్ ఇవ్వడం పూర్తయిందని కేంద్ర జలశక్తి మంత్రి సోమన్న వెల్లడించారు. సోమవారం రాజ్యసభలో జరిగిన చర్చలో రాష్ట్రంలో జలజీవన్ మిషన్ పురోగతిని ఎంపీ మేడా రఘునాథరెడ్డి కోరారు. ఎందుకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.జల్ జీవన్ మిషన్ ప్రారంభమైన ఆగస్టు 2019 నాటికి రాష్ట్రంలో కేవలం 30,74,310 గ్రామీణ ఇళ్లకు (32.18!!) మాత్రమే నల్లా నీటి కనెక్షన్లు ఉన్నాయన్నారు.మిషన్ అమలులోకి వచ్చిన తర్వాత అదనంగా 40,78,016 ఇళ్లకు నల్లా నీటి కనెక్షన్లు అందించబడ్డాయన్నారు.6.2.2026 నాటికి రాష్ట్రంలోని 95,53,169 గ్రామీణ ఇళ్లలో 71,52,326 ఇళ్లకు (74.87!!) కుళాయి నీటి కనెక్షన్లు పూర్తయ్యాయన్నారు. పథకం అమలు బాధ్యత రాష్ట్రాలదే ఉన్నారు. కేంద్రం సహకారం మాత్రమే అందిస్తుందన్నారు. తాగునీరు రాష్ట్ర పరిధిలోని అంశం కావడంతో ప్రణాళిక, అమలు, నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వానివే అన్నారు.అయితే కేంద్ర ప్రభుత్వం సాంకేతిక, ఆర్థిక సహాయం అందిస్తూ మద్దతుగా నిలుస్తోందన్నారు.జల్ జీవన్ మిషన్ కింద 201920 నుండి 2025 26 వరకు ఆంధ్రప్రదేశ్‌కు 16,855.66 కోట్ల నిధులు కేంద్ర వాటాగా కేటాయింపు జరిగిందన్నారు.ఇందులో 2,324.89 కోట్ల నిధులు ఉపసంహరించుకోగా 2,316.42 కోట్లు వ్యయం చేయబడిందన్నారు. నీటి నాణ్యత - ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ప్రాధాన్యంఫ్లోరైడ్ వంటి రసాయన కాలుష్యంతో ప్రభావిత ప్రాంతాలకు జల్ జీవన్ మిషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం తెలిపింది. సురక్షిత ప్రత్యామ్నాయ నీటి వనరులతో పైప్ నీటి సరఫరా పథకాలు అమలు చేయాలని రాష్ట్రాలకు సూచనలు చేయడం జరిగింది అన్నారు. జల్ జీవన్ మిషన్‌ను డిసెంబర్ 2028 వరకు పొడిగించినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు.

భారత్- సీషెల్స్ బంధం

## మరింత బలోపేతం

**ప్రధాని మోడీతో ఆ దేశ అధ్యక్షుడు హెర్మినీ చర్చలు**

రక్షణ, ఆరోగ్యం, సముద్ర భద్రత తదితర అంశాలపై కీలక ఒప్పందాలు

సీషెల్స్‌కు ఆర్థిక సాయం ప్రకటించిన మోడీ




న్యూఢిల్లీలో సోమవారం ప్రధాని మోడీతో భేటీ అయిన సీషెల్స్ అధ్యక్షుడు హెర్మినీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారత పర్యటనకొచ్చిన సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. రక్షణ, ఆరోగ్యం, సముద్ర భద్రత తదితర అంశాలపై కీలక ఒప్పందాలు జరిగాయి. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ సంయుక్త ప్రకటన చేశారు. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. "భారత్ సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోడీ తెలిపారు. రక్షణ సహకారం, సముద్ర భద్రత ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలని మోడీ స్పష్టం చేశారు. సెషెల్స్‌ను కొలంబో సెక్యూరిటీ కాన్క్లేవ్‌లో

>>2

# చట్టాలను మార్చుకొందాం



**ప్రపంచంతో పోటీ పడాలంటే చట్టాలలో మార్పు రావాలి..**

**సంక్షేమంతోనే అసమానతల తగ్గుదల**

**టెక్నాలజీతో మరిన్ని అవకాశాలు**

**మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**విజయవాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి,సంక్షేమం అందినప్పుడే రాష్ట్రం అభ్యున్నతి సాధించినట్టుగా భావించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని... వాటిని నిబద్ధతతో క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలపై చర్చించారు. 202627లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఇక రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై సమావేశంలో ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూయర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిచంద్రబాబు మాట్లాడుతూ. ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను నెల వారీగా సమీక్షించుకోవాలి, క్షేత్రస్థాయిలో పనుల్ని బేరీజు వేసుకోవాలి. ప్రతీ నెలా 2 సార్లు కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ ద్వారా ప్రాజెక్టులకు ఆమోదం ఇస్తున్నాం. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇంఛార్జ్ మంత్రులు కూడా అదే వేగంతో పనులు జరిగేలా చూడాలి. గత 19 నెలల్లో ఏపీలో చేపట్టిన కార్యక్రమాలు, టెక్నాలజీ సహా ఏఐ అప్లికేషన్ల వినియోగం ఎలా జరుగుతుందో అంచనా వేసుకోవాలి. ప్రతీ మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి... పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. ఇలా ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవడంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఏమేరకు చేరుకున్నామన్నదానిపై స్పష్టతతో ఉంటున్నాం. గడచిన 19 నెలల్లో అగాధం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టగలిగాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్ల తల్లుల ఖాతాల్లో వేశాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మొబిలిటి పెరిగింది... 4.29 కోట్ల మేర ఉచిత ప్రయాణాలు ఇప్పటి వరకూ జరిగాయి. ప్రస్తుతం ఉన్న బస్సుల తోనే ఆక్యుపెన్సీ పెరిగింది. అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 6,310 కోట్ల ఆర్థిక సహకారం అందించాం. రాయలసీమలో హార్టికల్చర్ హబ్, కోస్తాలో ఆక్వా కల్చర్ పెంచేలా చర్యలు చేపట్టాం. రైతు ఆత్మహత్యలనేవి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం... ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే.. వాటిని అధ్యయనం చేసి రైతులను ఆదుకుంటున్నాం. దీపం 2.0 ద్వారా 4 విడతల్లో 3.64 కోట్ల గ్యాస్ సిలెండర్లు ఇప్పటి వరకూ ఇచ్చాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా రూ.58 వేలకోట్ల మేర ఆర్థిక చేయూత అందించాం. సంక్షేమ పథకాలు అవసరమా...? అనే చర్చ సరికాదు... పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే"అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటి వరకూ రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. క్వాంటం వ్యాలీకి ఇటీవలే శంకుస్థాపన చేసి అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా మారుస్తున్నాం. విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర

>>2

## ఢిల్లీకి ముఖ్యమంత్రి

**నేడు అమిత్ షా, సీతారామన్‌తో భేటీ**

**విజయవాడ.ఫిబ్రవరి9.ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం ఐదుగురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు కలవనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతారు. కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌లతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, వివిధ పథకాలు, కార్యక్రమాలకు నిధుల కేటాయింపుపై కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి చర్చిస్తారు. భేటీల అనంతరం సాయంత్రం 5 గంటలకు అమరావతికి తిరుగుప్రయాణం అవుతారు.

## అంబటికి బెయిల్

**అయినా జైలులోనే!**

**క్వాష్ పిటిషన్‌పై విచారణ**

11కు వాయిదా వేసిన హైకోర్టు



**విజయవాడ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరైంది. స్పెషల్ మొబైల్ కోర్టు అంబటికి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇదే కేసులో అంబటిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. అయితే అంబటి రాంబాబు పీటీ వారెంట్ కేసులో రిమాండ్‌లోనే ఉండనున్నారు.ప్రస్తుతం అంబటి రాంబాబురాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో

>>2

## రాజ్ కెసిరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

**మద్యం కుంభకోణం కేసు**



**విజయవాడ ఫిబ్రవరి 09 ప్రభాత వార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో జరిగిన ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన బెయిల్ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఈ కేసులో ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో రాజ్ కెసిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది నాగముత్తు వాదనలు ప్రారంభించగానే ఈ

>>2

పంచాయతీరాజ్ పథకాలకు

## 11,328 కోట్లు

**రూ.10వేల కోట్ల పనులు ఇప్పటికే ప్రారంభం: డి. సిఎం పవన్**

**క్షేత్రస్థాయిలో అధికారుల ఉదాసీనత తగ్గాలి**

**జల్‌జీవన్ మిషన్‌కు రూ. 25 వేల కోట్లు సమీకరణ**



మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో డి.సిఎం పవన్

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన వివిధ శాఖల కార్యదర్శుల సమీక్షలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనన్నారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని, అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని స్పష్టం చేశారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని డిప్యూటి సిఎం పవన్ అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న పథకాలపైన సమీక్షించుకుంటున్నట్టు చెప్పారు. పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల విలువైన పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజలకు అందుబాటులోకి రావాల ఈ సేవలన్నీ ప్రజలకు చేరేలా అధికారులు పని చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. నగర వనాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అటవీశాఖ ద్వారా చేపడుతున్నామని వెల్లడించారు. తక్కువ ఆర్థిక వనరులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఉదాసీనత లేకుండా పని చేయాలన్నారు.దీనిని అధిగమించేలా మన కార్యచరణ ఉండాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ గ్యాప్స్ సవరించుకుని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్న కార్యక్రమాల్ని పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం కోరారు.

## ఫస్ట్.. విజయవాడ

**2- గాజువాక, 3- కాకినాడ**

**నియోజకవర్గాల ర్యాంకులు ప్రకటించిన ప్రభుత్వం**

**ఎ-ప్లస్‌లో 21, ఎ గ్రేడ్‌లో 15 సెగ్మెంట్లు**



**విజయవాడ.ఫిబ్రవరి 9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ర్యాంకులు ప్రకటించింది. ప్రధాన ఇండికేటర్లను దృష్టిలో పెట్టుకొని ఈ ర్యాంకులు ప్రకటించారు. కూటమి ఎమ్మెల్యేలు 164 అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అనేక కేటగిరీల వారీగా పలు అంశాల పైన నియోజకవర్గాల్లో పని తీరు ఆధారంగా ఈ ర్యాంకు లను ఖరారు చేసారు. ర్యాంకులను అధికారుల సమక్షంలో వెల్లడించటం ద్వారా రానున్న రోజుల్లో తీసుకురావాల్సిన మార్పులు.. చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వివిధ అంశాలను ప్రాతిపదికన తీసుకుని నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి మార్కులతో పాటుగా..ఎ+, ఎ.బీ గ్రేడులుగా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించారు. శాసనసభ్యుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ఫైళ్ల క్లియరెన్స్, గతంతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు ఇలాంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకుని నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వ హించారు. ఈ సర్వేల వివరాలను తాజాగా వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఎ+ గ్రేడులో 21 అసెంబ్లీ నియోజకవర్గాలకు చోటు దక్కింది.ఎ గ్రేడులో 153 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా..

>>2

## ప్రజలపై విద్యుత్ భారం లేదు..

**ఆర్టీసీలో వెయ్యి విద్యుత్ ఆధారిత బస్సులు కొనుగోలు: సిఎం చంద్రబాబు**

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. ట్రూ డౌన్ ఫలితాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ కొనుగోలు భారాన్ని కూడా తగ్గించుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయంలో ఏఐ సాంకేతికత, విద్యుత్, విత్తన నిర్వహణ, డ్రోన్లు, యాంత్రీకరణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం లోమంత్రులు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి భోజన అనంతర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు, ప్రభుత్వ పాలసీలు, పథకాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్, మెరుగైన ధరలు లభించేందుకు ఉన్న అవకాశాలపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉండాలి. గ్లోబల్ మార్కెట్ ఉండే పంటలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. రాయలసీమను ఉద్యాన రంగంలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేటు పెట్టుబడులపైనా దృష్టి పెట్టాలి. ప్రస్తుతం రాయలసీమ నుంచే 220 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది... త్వరలోనే 400 మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని చేరుకుంటాం. ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకూ 4 లేన్ రైల్వే లైన్ వస్తోంది... స్పీడ్ ట్రైన్ ప్రాజెక్టు కూడా త్వరలోనే సాకారమవుతుంది. నెట్ జీరో ఎమిషన్ కాన్సెప్టుతో విద్యుత్ ఉత్పాదన జరగాలి. పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులు వేగంగా చేపట్టాలి. రూ.3.90కే విద్యుత్ కొనుగోలు ధర తగ్గేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆర్టీసీలో కనీసం వెయ్యి బస్సులను ఈవీగా మార్చాల్సిన అవసరం ఉంది. కుప్పంలో ఇటీవల ఓ 5 వేల పైచిలుకు ఇసైకిళ్లు పంపిణీ చేశాం... ఈ తరహా విధానాల

>>2

## దేశవ్యాప్తంగా నాలుగు ఎన్ఐటిటిటి కేంద్రాలు

**పరిశ్రమలకు తగ్గట్లుగా సాంకేతిక ఉపాధ్యాయ శిక్షణ**

**చెన్నై సంస్థకు అనుబంధంగా వ్యవసాయ విస్తరణ కేంద్రం**



**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్యను తీర్చిదిద్దేందుకు "జాతీయ సాంకేతిక ఉపాధ్యాయ శిక్షణ మరియు పరిశోధన సంస్థల (ఎన్ఐటిటిటి)"కు "డీమ్డ్ టు యూనివర్సిటీ" హోదా కల్పించినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ చెప్పారు. ఎన్ఐటిటిటి ద్వారా వివిధ రాష్ట్రాలలో నిర్వహిస్తున్న సాంకేతిక ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో సోమవారం కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ సమాధానం ఇచ్చారు. దేశంలో ఉన్న మొత్తం నాలుగు "జాతీయ సాంకేతిక ఉపాధ్యాయ శిక్షణ మరియు పరిశోధన సంస్థల (ఎన్ఐటిటిటి)" ద్వారా గత ఐదేళ్లలో 4,45,074 టీచర్లకు సాంకేతిక శిక్షణ ఇచ్చినట్లు తెలిపిన కేంద్రమంత్రి, ఇందుకోసం ఐదేళ్లలో 776.57 కోట్ల నిధులు వెచ్చించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. NITTTR సంస్థాగత బలోపేత చర్యల్లో భాగంగా అవసరాల ఆధారిత సాంకేతిక అధ్యాపక శిక్షణ అభివృద్ధి కార్యక్రమాలు, తక్కువ భాగస్వామ్యం ఉన్న రాష్ట్రాల్లో శిక్షణ లోపాలను గుర్తించేందుకు ప్రాంతీయ సహకారం, కోర్సుల సమాచారం ప్రచారం, సామాజిక మాధ్యమాల వినియోగం, అలాగే

>>2

నైతిక విలువలు విడిచిపెట్టి పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా అది భక్తి కాదు రాక్షసభక్తి.

-బెర్నార్డ్ షా

# 'ఆర్డర్లీ' వ్యవస్థకు మంగళం ఎప్పుడు?

రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా,ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అంతకంతకు పెరిగిపోతున్న వివిపి సంస్కృతి అటుసాధారణ ప్రజలతోపాటు, ఇటు అధికార వర్గాలను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వాహనాలకు ఎర్ర బుగ్గ, నీలి బుగ్గ పెట్టుకోడానికి వీలు కల్పించే నిబంధనలు రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితమే ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆబుగ్గ సంస్కృతికిమంగళం పాడినట్లేనని, ఆవాహనాలు కనుమరుగుఅవుతాయని అందరూ భావించారు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, కొన్ని పోలీసు వాహనాలు లాంటి వాటికి మాత్రమే నీలిదీపాన్ని వాడేందుకు మినహాయింపు ఇచ్చారు. ఎర్ర, నీలిదీపాలు తొలగింపునకు వీలుగా కేంద్రం మోటారు వాహనాల నిబంధనల 1989కి సవరణ చేస్తున్నట్లు అప్పట్లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఉన్నత స్థాయిలో ఉన్న కొందరు వ్యక్తులు వాడే వాహనాలపై ఈ బుగ్గలు ఏర్పర్చ డానికి వీలు లేదని, సైరన్లు కూడా రద్దుచేస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి ఆనాడే ప్రకటించారు. ఈ వాహనాలపై ప్రత్యేక దీపాలను ఎప్పుడో తొలగించాల్సి ఉందని, ప్రధాని మోడీ కూడా అభిప్రాయపడ్డారు. 2017మే ఒకటో తేదీ నుండి అమలు అవుతున్నట్లు చెప్తున్నా ఇప్పటికీ కొందరు విఐపిలు,ఆ సంస్కృతిని కొనసాగిస్తూనే ఉన్నాయి. కొందరు సీనియర్ అధికారులు కూడా సైరన్ మోగిస్తున్నారు. ఇంకా ఇది పూర్తిగా సమిసిపోలేదనే చెప్పొచ్చు. బుగ్గకార్లే కాదు వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీవ్యవస్థ కూడా నేటికీ ప్రజాస్వామ్యంలో కొనసాగుతుండడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసు శాఖలో దశాబ్దాల తరబడిసాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంతమొందించేందుకు ఎన్నిసార్లు ప్రయత్నాలు చేస్తున్నా అది ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉన్నది.ఆర్డర్లీవ్యవస్థ అన్నా, మరో పేరుతో పిలిచినా బ్రిటిష్ కాలం నుండే మొదలైన ఈ దుస్సంప్రదాయాన్ని స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా పారద్రోలలేకపోతున్నారు. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దుచేస్తూ సెప్టెంబరు 19వ తేదీన జీవో నెం.612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు.ప్రత్యామ్నాయంగా అప్పటివరకు ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సెటరీ అలవెన్సు కింద రూ.120నుంచి రూ.250 వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా ఆతర్వాత యధా తథంగా కొనసాగింది.అటు ప్రభుత్వం ఇచ్చేకాంపెన్సెటరీ అలవెన్సు తీసుకుంటూనే మరొకపక్క ఆర్డర్లీని నియమించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థను నియంత్రించలేకపోతున్నామనే భావనతో1988 అక్టోబరు 31న కాంపెన్సెటరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వును జారీచేశారు. అలవెన్సు రద్దు కావడంతో తిరిగి వారిని నియమించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈవ్యవస్థవల్ల ముఖ్యంగా హోంగార్డులు, మరికొందరు కానిస్టేబుల్స్ కూడా తీవ్రఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మళ్లీ ఇదే విషయం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ దృష్టికిరావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలుతీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఇలా ఎన్నిసార్లుపాలకులు పదేపదే ప్రకటించినా అధికారులనుహెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థ మాత్రం దూరం కాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పని చేస్తున్న వారు తమ గోడు వెళ్లబోసుకున్నప్పుడు విచారణ చేసి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లుచెప్పి ఆ తర్వాత మరచిపోతున్నారు.గతంలో అంత చదువుకున్న వారు హోంగార్డ్లు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారుకాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలిపోయింది. జీవనాధారం లేక మరో దిక్కులేక అదే పదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకుసైతండిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ చదివినవారు క్యూకడుతున్నారు.ఇటువంటి వారితో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో ఒక్కసారి ఆలోచించాలి.కొందరు కానిస్టేబుల్స్ కూడా ఆర్డర్లీగానే మగ్గిపోతున్నారు.వేలాది రూపాయలు ప్రజా ధనం వెచ్చించి నెలలతరబడి శిక్షణలు ఇచ్చి శాంతిభద్రతలను కాపాడాల్సిన చేతులతో ఇంటి పనులు చేయించడం అత్యంత దురదృష్టకరం,బాధాకరం. ఇక భద్రతకోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరు రాజకీయ నేతలు,మరికొందరు అధికారులు వ్యక్తిగత పనులకువాడుకోవడం జరుగుతున్నది. అసలు బాడీగార్డు అనేది ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. రక్షణకోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకేచోట ఉండడం,తూపాకివాడే పద్ధతులు, విధానాలు మరిచిపోయి అటెండర్లుగా కొనసాగుతున్నారు. మొత్తం మీద ప్రభుత్వం జీతాలు ఇస్తూ వారితో ఆర్డర్లీ పేరుతోనో, రక్షణ పేరుతోనో వ్యక్తిగత పనులు చేయించుకునే సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ఆర్డర్లీ అని పేరు అన్నిశాఖల్లో లేకపోయినా, ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెరికివేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులు,సాటి మానవులు అన్న విష యాన్ని ఎప్పుడూవిస్మరించకూడదు. అందరిలాగే వారికి ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

# పట్టణ 'పీఠాల' కోసం త్రిముఖ సమరం

**ఈ ఎన్నికల్లో యువకులు, మహిళలు, శ్రీమంతులు, పోటీ చేసిన వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. కానీ అసలు కీలకపాత్ర మాత్రం ఓటర్లదే. ప్రచార ఆర్భాటాలు, హామీల వర్షం, వ్యక్తిగత ప్రలోభాలకు లోనుకాకుండా,తమ నగరాలపట్టణాల అభివృద్ధికి నిజంగా పని చేసే వారిని ఎంపిక చేయాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది. నేటి ఓటు రేపటి ఐదేళ్ల పట్టణాల అభివృద్ధికి తోడ్పడుతూ..ప్రజలకు సేవకులుగా, పాలకుల ఒప్పందం లాంటిదని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మంచి నాయకత్వాన్ని ఎంచుకున్నప్పుడే పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెందుతాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.అందుకే విచక్షణతో, స్వేచ్ఛగా మీ ఓటును వినియోగించండి.ప్రజా గెలుపే ప్రజాస్వామ్యానికి నిజమైన గెలుపు.**




మేకిరి దామోదర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టణ, నగర పాలక(స్థానిక సంస్థల) ఎన్నికలు ప్రజల జీవన ప్రమాణాలను నేరుగా ప్రభావితం చేసేఅత్యంత కీలక ఘట్టాలు. ఈ పాలకవర్గాలు ప్రజల దైనందిన అవసరాలుతాగు నీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, కాలుష్య రహిత పట్టణ, నగరాల అభివృద్ధి తదితరాలన్నీ స్థానిక పాలనతోనే ముడిపడి ఉంటాయి. ఇలాంటి నేపథ్యంలో రాష్ట్రంలో ఫిబ్రవరి 11న జరగనున్న పుర(నగర)పాలక ఎన్నికలు రాజకీయంగానే కాదు, సామాజికంగా కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 7 నగరపాలక సంస్థలకు,116 పురపాలక సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ఉధృతం చేశాయి. విమర్శలు, ప్రతివిమర్శలతో పట్టణ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. పార్టీగుర్తులపై ఎన్నికలు జరుగుతున్నందున, అన్ని రాజకీయ పార్టీలు ఈ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆధిపత్యం కోసం పోటీపడుతున్నాయి. అగ్ర నేతలను రంగంలోకి దించి, బహిరంగ సభలు, రోడ్‌షోలు, సమావేశాలతో పట్టణాలన్నీ రాజకీయ ఎన్నికల రంగస్థలాలుగా మారాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీగా కాంగ్రెస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.అన్ని నగరపాలక సంస్థలు, అధిక శాతం పురపాలక సంఘాలను దక్కించుకోవడమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ప్రజల ముందుకెళ్తుంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించి, పార్టీని సంఘటితంగా ముందుకు నడిపిస్తున్నారు. గత రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు,అలాగే వచ్చే మూడేళ్లలో అమలు చేయబోయే ప్రణాళికలనుప్రజలకు వివరించడం కాంగ్రెస్ ప్రచారంలో ప్రధాన అస్త్రంగా మారింది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన నిధులు అందకపోవడాన్ని ప్రస్తావిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ ప్రచారం కొనసాగిస్తోంది. అభివృద్ధి కావాలంటే స్థానిక సంస్థలలోనూ కాంగ్రెస్‌కే అధికారం ఇవ్వాలి అన్న నినాదంతో ముందుకు వెళ్తోంది. 'కేంద్ర అధికారంతో పట్టణాలపై దృష్టి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, తెలంగాణలో జరుగుతున్న ఈ అర్బన్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏడు నగరపాలక సంస్థలలో మూడు చోట్ల బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహించడం ఈపార్టీకి అదనపు బలంగా మారింది. నిజామాబాద్‌లో ఎంపీతోపాటు ఎమ్మెల్యేఉండగా, కరీంనగర్ నుంచి కేంద్రమంత్రి, మహబూబ్‌నగర్ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షురాలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.మూడునగరాలపై బీజేపీ ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించింది. జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకత్వం ప్రచారంలో పాల్గొంటూ రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలనే ప్రధానఅస్త్రంగా చేసుకున్నారు. నెరవేరని హామీలు, మోసపూరిత వాగ్దానాలంటూ కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టడంతో పాటు, బీఆర్ఎస్ ఓటు బ్యాంక్‌ను చీల్చే ప్రయత్నాలు కూడా సాగిస్తున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత పాలనపై నమ్మకంతో ముందడుగు ప్రతిపక్షంగా ఉన్నభారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గత పదేళ్లపాలనలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలనే ప్రధాన ఆయుధంగాప్రచారం




చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ప్రజలు నిరాశ చెందుతున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. నగరపాలక,పుర పాలక సంఘాల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమించి, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులుముమ్మరంగా ప్రచారంలో పాల్గొంటున్నారు.పార్టీ ప్రధాన నేతలు వ్యూహాత్మక దిశానిర్దేశం చేస్తూ, ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల మధ్య ఉన్న విభేదాలు, అలాగే గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన పనులు ప్రజలకు ఇంకా గుర్తున్నాయన్న నమ్మకంతో ఈ ప్రభావం ఫలితాలపై పడుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఏడు(7)నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944 (ఏకగ్రీవలతో కలిపి)మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీలవారీగా పోటీచేస్తున్న స్థానాలు గమనిస్తే రాజకీయ ఉత్సాహం ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది. కాంగ్రెస్: 2,948 స్థానాలు (98.3 శాతం), బీఆర్ఎస్: 2,878 స్థానాల (96శాతం), బీజేపీ: 2,634 స్థానాలు (87.3శాతం), స్వతంత్రులు: 2,786 స్థానాలు (94శాతం), జనసేన: 332 (11.1 శాతం),మజ్లిస్: 282 (9.4 శాతం), ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్: 288 (11.1 శాతం ),బీఎస్పీ: 213 (7.1 శాతం), సీపీఐ:168(5.6 శాతం), సీపీఎం: 108 (4.2 శాతం), ఐయూఎంఎల్:9 (0.3శాతం ). 7, కార్పొరేషన్లు, పురపాలక వారీగా ఏడు కార్పోరేషన్ల పరిధిలో 414 డివిజన్ ఉండగా 2,225 మంది పోటీలో ఉన్నారు. పురపాలికల వారీగా చూస్తే 116లో 10,719 మంది పోటీ చేస్తున్నారు. ఈ గణాంకాలు పట్టణ,నగర రాజకీయాల్లో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రుల ప్రభావం కూడా గణనీయంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి. శ్రీమంతుల ఆధిపత్యం ఖర్చుతో కూడిన రాజకీయాలు పుర(నగర)పాలక పోరులో మరో ముఖ్యమైన అంశంధనం ప్రభావం. గతంలో ప్రజాసేవ చేయాలన్న భావనతో సామాన్యులు, సామాజిక కార్యకర్తలు రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ప్రస్తుతం ఎన్ని కలు ఖర్చుతో కూడిన వ్యవహారంగా మారడంతో, సమాజంపై అవగాహన, సేవాభావన ఉన్న చాలామంది పోటీకి వెనుకడుగు వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రధాన పార్టీలు ఆర్థికంగా బలమైన శ్రీమంతులకు, వ్యాపారవేత్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయన్నది నిర్వివాదాంశం. వ్యాపారాలు, మైనింగ్, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ రంగాల్లో ఉన్నవారు పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి వస్తున్నారు. కొన్నిచోట్ల పార్టీ టిక్కెట్లు దక్కకపోయినా, స్వతంత్రులుగా బరిలోకి దిగినరు. వార్డు కౌన్సిలర్ పదవికన్నా, భవిష్యత్తులో చైర్మన్,అధ్యక్ష స్థానాలపై కన్నేసిన వారే ఎక్కువగా కనిపిస్తున్నారు.ఈ పోటీతో ఎన్నికల ఖర్చు క్రమంగా పెరుగుతూ,సామాన్యులకు అందని స్థాయికి చేరుతోంది. యువత,మహిళలు పాల్గొనడం ఆశాజనక సంకేతం.ఈసారి పుర(నగర)పాలక ఎన్నికల్లో యువరక్తం పెద్ద ఎత్తున ముందుకొచ్చింది. మొత్తం12,944 మంది అభ్యర్థుల్లో 56.1శాతం మంది 40ఏళ్లలోపుయువత ఉండటం విశేషం. వీరిలో దాదాపు70శాతం మంది గ్రాడ్యుయేట్లు,అండర్ గ్రాడ్యుయేట్లు కావడం పట్టణ పాలనపై చదువుకున్న యువత ఆసక్తి పెరుగుతున్నదానికి నిదర్శనం. అలాగే మహిళల భాగస్వామ్యం కూడా గణనీయంగా ఉంది. ఈ ఎన్నికల్లో యువకులు, మహిళలు, శ్రీమంతులు, పోటీ చేసిన వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. కానీ అసలు కీలకపాత్ర మాత్రం ఓటర్లదే. ప్రచార ఆర్భాటాలు, హామీల వర్షం, వ్యక్తిగత ప్రలోభాలకు లోనుకాకుండా, తమ నగరాలపట్టణాల అభివృద్ధికి నిజంగా పని చేసే వారిని ఎంపిక చేయాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది. నేటి ఓటు రేపటి ఐదేళ్ల పట్టణాల (నగరాల) అభివృద్ధికి తోడ్పడుతూ.. ప్రజలకు సేవకులుగా, పాలకుల ఒప్పందం లాంటిదని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మంచి నాయకత్వాన్ని ఎంచుకున్నప్పుడే పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెందుతాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.అందుకే విచక్షణతో, స్వేచ్ఛగా మీ ఓటును వినియోగించండి.ప్రజా గెలుపే ప్రజాస్వామ్యానికి నిజమైన గెలుపు. ●

అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.



మహాత్మాగాంధీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ సమర్థనీయమా?

సి.హెచ్.ప్రతాప్

భారతదేశ ఇంధన రంగంలో విద్యుత్ పంపిణీ సంస్థల ప్రైవేటీకరణ అంశం ప్రస్తుతం ఒక కీలక చర్చనీయాంశంగా మారింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ డిస్కంలు తీవ్రమైన ఆర్థిక నష్టాల్లో ఉండటం, పెరుగుతున్న బకాయిలు, సాంకేతిక లోపాల కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది.ప్రస్తుతం దేశంలోని డిస్కంల మొత్తం అప్పులు దాదాపు 6లక్షల కోట్ల రూపాయలకు పైగా ఉండటం ఈ సంస్కరణల ఆవశ్యకతను తెలియజేస్తోంది.ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక స్థితిగతులు నానాటికీ దిగజారుతుండటంతో వ్యవస్థలో సమూల మార్పులుతీసుకురావాలని పాలకులు నిర్ణయించారు. డిస్కంల ప్రైవేటీకరణకు సంబంధించిన ఇటీవలి ప్రతిపాదనను 16వ ఆర్థిక సంఘం ముందుకు తెచ్చింది. పార్లమెంటులో సమర్పించిన తన నివేదికలో, దీర్ఘకాలిక ఆర్థిక నష్టాలను అధిగమించడానికి నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి విద్యుత్ పంపిణీ సంస్థలప్రైవేటీకరణను ప్రోత్సహించాలని కమిషన్ సిఫార్సు చేసింది. డిస్కంలను ప్రైవేట్ పెట్టుబడిదారులకు మరింత ఆకర్షణీయంగా మార్చడానికి ప్రత్యేక యంత్రాంగాలను రూపొందించాలని,ఆర్థిక పునర్నిర్మాణ మద్దతు ద్వారా ప్రైవేటీకరణను ప్రోత్సహించాలని సూచించింది. నీతి ఆయోగ్ కూడా విద్యుత్ రంగంలో సామర్థ్యాన్ని పెంచడానికి ప్రైవేట్ భాగస్వామ్యం అవసరమని బలంగా సిఫార్సు చేయగా, విద్యుత్ చట్ట సవరణ బిల్లు ద్వారా ఈ సంస్కరణలను అమలు చేయాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది.డిస్కంల ప్రైవేటీకరణ వల్ల అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా ప్రైవేట్ సంస్థల ప్రవేశంతో ఈ రంగంలోకి అత్యాధునిక సాంకేతికత, భారీ పెట్టుబడులు వస్తాయి. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ చౌర్యం నివారణ, పంపిణీ వ్యవస్థల ఆధునికీకరణ వేగవంతం అవుతుంది. ఉదాహరణకు ఢిల్లీలో విద్యుత్ పంపిణీని ప్రైవేటీకరించిన తర్వాత 'అగ్రిగేట్ టెక్నికల్ అండ్ కమర్షియల్' నష్టాలు 50 శాతం నుండి కేవలం 8శాతానికి తగ్గాయి. ప్రైవేట్ యాజమాన్యంలో జవాబుదారీతనం పెరగడం వల్ల నిర్వహణ సామర్థ్యం మెరుగుపడుతుంది. విద్యుత్ కోతలు తగ్గడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగడం వల్ల పారిశ్రామిక,వాణిజ్య రంగాలు మరింత వృద్ధి చెందుతాయి. పోటీ పెరగడంవల్ల వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయి. ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారం తగ్గి, ఆ నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించే అవకాశం ఉంటుంది. అయితే ఈప్రక్రియలో అనేక సవాళ్లు కూడా దాగిఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలకువిద్యుత్ సరఫరా చేయడం ప్రైవేట్ సంస్థలకు భారంగా అనిపిస్తే, ఆప్రాంతాల అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు, పేద వర్గాలకు ఇస్తున్న విద్యుత్ సబ్సిడీల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఒడిశాలో మొదట చేపట్టిన ప్రైవేటీకరణ ప్రయోగం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడం,ప్రైవేట్ సం స్థలుమధ్యలోనే తప్పుకోవడం వంటి ఉదాహరణలు భయాం దోళనలకు కారణమవుతున్నాయి. ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ ఉద్యోగుల భద్రత దెబ్బతింటుందనే వాదనతో కార్మిక సంఘాలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ అంశంపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలు వాదిస్తున్నాయి. ●



# ప్రజావాక్కు

## టికెట్లలో రాయితీ పునరుద్ధరించాలి

మోడీ ప్రధానిగా అయిన తరువాత రైల్వే ప్రయాణాలు అధ్వాన్నంగా తయారయ్యాయి. కరోనా పేరుతో ఆర్థిక ఇబ్బంది అనిసినీయర్ ప్రయాణికులకు టికెట్లలో రాయితీ తీసివేశాడు.పాసెంజర్ రైళ్ళను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చాడు.చిన్నచిన్న రైల్వేస్టేషన్లలో గబ్బిలాలు కాపురంచేస్తున్నాయి. నిజంగా ఆర్థికఇబ్బంది వలన రాయితీ తీసివేయటం నిజమయితే, ప్రయాణికులకు ఎసి రైళ్ళు ఎందుకు?వందే భారత్, వందేమాతరం రైళ్లువేయమని ఎవడు అడిగాడు? ఈరైళ్లు వస్తుంటే మిగతారైళ్లు పక్కకు తప్పుకోవాలి.రాజుగారు వస్తుంటే సేవకులు పక్కకు తప్పుకున్నట్లు.ఒక్కొక్క ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒకటో,రెండో జనరల్ బోగీలు తగిలిస్తారు. సామన్యుడు ఎక్కాలంటే యుద్ధంచేయాలి.మాకొద్దు బాబోయ్ ఈ రైళ్లు అని జనం అనుకుంటున్నారు.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## వైద్య కళాశాలల విస్తరణ అవసరం

వైద్య విద్యను,ఆరోగ్యసేవలను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రభుత్వ వైద్యకళాశాలల విస్తరణ అవసరంగా మారింది. ప్రస్తుతం లభ్యమవుతున్న గణాంకాల ప్రకారం రెండు తెలుగురాష్ట్రాలలో ప్రైవేటు వైద్యకళాశాలల సంఖ్య ప్రభుత్వ కళాశాలలకంటే ఎక్కువగాఉంది. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 18 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణలో ఇటీవల 8 కొత్త కళాశాలలు మంజూరు కావడంతో ప్రభుత్వ కళాశాలల సంఖ్య 34కి పెరిగింది.అయినప్పటికీ విద్యార్థులపెరుగుతున్న డిమాండ్‌కి, జనాభాకు తగిన వైద్యుల నిష్పత్తి దృష్ట్యా ఈ సంఖ్య పరిమితంగా ఉంది.

-కె.రామారావు, నల్గొండ

## బలూచి వనరులే పాక్‌కు కావాలి

పాక్ ఆర్థిక పరిస్థితి అడ్డగోలుగా ఉన్న నేపథ్యంలో పాక్ కన్ను బెలూచిస్తాన్ మీదపడింది. బాలూచిలో ఉన్న విలువైనవనరులే పాక్‌కుకావాలి.ఇప్పుడు చైనాబలంతో బెలూచిపైఆధిపత్య భావనలకుపోతున్నది.చైనా,పాకిస్థాన్ ఆర్థిక నడవ బెలూచి గుండా పోతుండటం వల్ల పెట్టుబడి, ఆర్థిక మహమ్మారి ఎంత ప్రభావం చూపుతుందో అని బెలూచి పౌరులు భయపడుతున్నారు.

- భారత అవినాష్, జనగామ

## ఈ పాపం ఎవరిది?

తిరుపతి లడ్డూలో కల్తీ నిజమే. కానీ ఆ పని ఎవరు చేసారో తెలియదని మాజీ తితిదే ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి గారు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అలాగే ఓ వీడియోలో వైసిపి నాయకురాలు తాము ఆ దేవుడితో పెట్టుకున్నాం ఏం చేస్తాడో ఆస్వామి అనిభయంగా ఉందని మాట్లాడుకున్నారు. ఈ రెండు ఆధారాలు చాలు నెయ్యి కల్తీ చేయబడిందనేందుకు. అదీకాక నేతిని పెద్ద పెద్ద మూకుళ్ళలో పోసి కాస్తున్నప్పుడు కల్తీ వాసన వేయాలి. మరి అలా అనిపించలేదా వంటల వారికి, లేదా వారి నోళ్ళనుకట్టివేశారా?ఎక్కడచూసినాకల్తీ,అంతామోసాల మయం. ఎవర్ని నమ్మాలో నమ్మకూడదో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నేరాలు, ఘోరాలు చూస్తూ ఆ దేవుడు ఇంకా కళ్ళు మూసుకునిఉన్నాడెందుకు?'ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి' ఇంకా ఎన్నాళ్లకో,ఇంకాపాపం పరిపూర్ణంగాపండలేదేమొ.ఇంకా మనం కలియుగంలో ప్రథమ పాదంలో ఉన్నాము. యుగాంతానికి యింకా మూడు లక్షల సంవత్సరాల పైగా సమయం ఉంది.

- ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## కాలానికి రైతు బంధు?

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రామాలయం వెనక కాలనీకి ఒక రైతుపేరిట రైతుబంధు, రైతు భీమా, రైతు పంట నష్టం రాష్ట్ర వ్యవసాయశాఖ, రెవిన్యూ రికార్డ్‌ల ప్రకారం రావడంగత 20సంవత్సరాల నుండి వస్తుంది. ఆ రైతు కాలనీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి భూమిఅమ్మడం జరిగింది. ప్రభుత్వం నుండి కూడా ఆ సమయంలో భూమి అమ్మినందుకు గానుడబ్బులు కూడాతీసుకోవడం జరిగింది. అధికారులు, ప్రజాప్రతినిధుల జోక్యంతో రికార్డులుమార్చలేదు. ఇప్పుడు అట్టి కాలనీలోభూమి కబ్జాలు జరుగుతున్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి కాలనీలలో విచారణ జరిపి కాలనీవాసులకు న్యాయం చేయాలి. భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలను ఆపి ఎస్సీ ఎస్టీ వికలాంగులకు న్యాయం చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

## చర్యలు తీసుకోవాలి

స్వతంత్ర భారత తొలి నాళ్ళలోనే సంపన్నులు తప్ప సామాన్యులెవరూ అడుగు పెట్టలేనంతగా మన ఎన్నికల ప్రక్రియ భ్రష్టు పట్టింది. ఈ తీరు మార్చాలి. సామాన్యులు అడుగు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో అందరూ పాల్గొనేలా, అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పార్టీ కార్యకర్తలు కూరలో కరివేపాకులా!

కైలసాని శివప్రసాద్

రాజకీయ పార్టీల మనుగడ వెనుక ఆపార్టీ కార్యకర్తల శ్రమ, త్యాగం ఆధారపడి ఉన్నాయనేది నిర్వివాదాంశం. అదే రాజకీయ పార్టీలు ఇటీవలి కాలంలో కార్యకర్తల పట్ల అనుసరిస్తున్న వైఖరి అవకాశవాదాన్ని బట్టబయలు చేస్తూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా ఈ పరిణామంప్రాంతీయ పార్టీలలో నూటికి నూరు శాతం కనిపిస్తూ ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ విషయం సామాన్య మానవునికి సైతం సులభంగా అర్థమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, వై.యస్.ఆర్.కాంగ్రెస్, జనసేన పార్టీలు, తెలంగాణా రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధానంగా ప్రాంతీయ పార్టీలుగా మనుగడ సాగిస్తున్నాయి. 1982 లో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ22సంవత్సరాల 302 రోజులు,2001లో ఆవిర్భవించిన తెలంగాణా(భారత)రాష్ట్ర సమితి పార్టీ 9 సంవత్సరాల 187 రోజులు,2011లో ఆవిర్భవించిన వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ 5సంవత్సరాలు అధికారం అనుభవించాయి. 2014లో ఆవిర్భవించిన జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 17 నెలల నుంచి ప్రధాన భాగస్వామిగా అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి ఇంకా 3 సంవత్సరాలకు పైగా కచ్చితంగా అధికారంలో ఉంటాయి. కార్యకర్తల సమయం, డబ్బు,కుటుంబాల త్యాగ ఫలితంగానే ఈ విధంగా ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని అనుభవిస్తూ సుదీర్ఘ కాలం నుంచి మనుగడ సాగిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహంలేదు. కానీ కార్యకర్తలు చనిపోయినప్పుడు సంబంధిత కుటుంబానికి పార్టీ తరఫున ఇన్సూరెన్సు చెక్, కార్యకర్తకు లేదా వారి కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే వారికి సి.ఎం రిలీఫ్ ఫండ్ తప్ప కార్యకర్తలకు ఇతర లబ్ధి చేకూరుతున్నట్లు ఏమీ కనిపించడం లేదు. వాస్తవంగా రాజకీయ చదరంగంలో పావులుగా మారి చురుకుగా ఉండేకార్యకర్తలు అనేకమంది కేసులలో ఇరుక్కుంటున్నారు. వారిని పట్టించుకునే నాధుడేలేక వారు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. మరి కొంత మంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. రాజకీయ వైరంలో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్త కుటుంబ సభ్యులను సంబంధిత పార్టీ స్థానిక నాయకులు కలిసి తాత్కాలిక ఖర్చులకు కొద్దిగా డబ్బులు ఆ కుటుంబానికి ఇచ్చి పార్టీ మీకు అండగా ఉంటుందని సమయానుకూల హామీలు గుప్పిస్తారు. తరువాత ఎవరి దారి వారిదే. ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలు మాత్రం రోడ్ల పాలే. కార్యకర్తలు తమ పార్టీలను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం. అధికారంలో లేనప్పుడు కుటుంబ సభ్యులుగా, అధికారంలో ఉన్నప్పుడు అంటరాని వారుగా చూస్తూ కార్యకర్తల జీవితాలతో రాజకీయ పార్టీలు ఆడుకుంటున్నాయని కచ్చితంగా చెప్పవచ్చు. ఈ పరిణామం అన్ని ప్రాంతీయ పార్టీలలో కనిపిస్తూ ఉంది. ప్రాంతీయ పార్టీలు అన్నీ వ్యక్తిగత పార్టీలు. అందువలన ఆ పార్టీలన్నీ వాటి అధినేతలైన ఏక వ్యక్తి నిర్ణయాలపైన ఆధారపడి వ్యవహారాలు నడిపిస్తూ ఉంటాయి. గత కొద్దికాలంగా ఈ పార్టీల



లో సిద్ధాంతాలు, విలువలు ఏమీ కనిపించడం లేదు. అధికారమే ధ్యేయంగా పార్టీలు రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండడం గమనార్హం. అధికారం లేనప్పుడు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో కష్టపడి పార్టీకి పని చేసినవారికే టికెట్లు ఇస్తామని కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పార్టీల అధిష్టానం తెలియచేస్తూ ఉంటుంది. పార్టీల అధిష్టానం మాటలను నమ్మి కార్యకర్తలు, నాయకులు ఇల్లూ, వళ్లూ గుల్ల చేసుకుని పార్టీకి కష్టపడుతూ ఉంటారు. కానీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ గెలుపు గుర్రాలకే టికెట్లు అంటూ పార్టీల అధిష్టానం స్వరంలో మార్పు కనిపిస్తూ ఉండడం నిత్యకృత్యంగా మారింది. అందుకు అనుగుణంగా డబ్బు, కులం, పరపతి కలిగిన వ్యక్తులను ఎక్కడెక్కడినుంచో తెచ్చుకుని వారికి ఎం.ఎల్.ఎ, ఎం.పి. టికెట్లు కేటాయిస్తున్నారు. మరికొన్ని పార్టీలైతే అప్పటి వరకు తమ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిన ప్రత్యర్థి పార్టీ నాయకులను స్థానిక కార్యకర్తలు, నాయకుల అభీష్టానికి వ్యతిరేకంగా పార్టీలో చేర్చుకుని వారికి టికెట్లు ఇస్తూ ఉన్నాయి. అయినా అధికారం కొరకు కార్యకర్తలు, నాయకులు అధినేత నిర్ణయాన్ని గౌరవించి తమ అభ్యర్థి విజయానికి కష్టపడుతున్నారు. అధికారం లభించాకయినా రాజకీయ పార్టీలు కార్యకర్తలకు న్యాయం చేస్తున్నాయా? అంటే అదీ లేదు. అధికారం లభించాక డబ్బు, కులం, పరపతి అవసరం లేని శాసనసభ్యుల కోటాలో, గవర్నర్ కోటాలో శాసన మండలి స్థానాలు, రాజ్యసభ స్థానాలు ప్రతిపార్టీకీ అనేకం లభిస్తాయి. క్షేత్ర స్థాయిలో పార్టీ కొరకు కష్టపడే కార్యకర్తలను నాయకులుగా తయారుచేసి వారికి న్యాయం చేయాలని ఈ ప్రాంతీయ పార్టీలకు నిజంగా ఉంటే ఈ పదవులువారికి ఇవ్వవచ్చు. కానీ ఇప్పటి వరకు ఏపార్టీ అయినా సామాన్య కార్యకర్తకు ఎం.ఎల్.ఏ కోటా, గవర్నర్ కోటాలోని శాసన మండలిలో స్థానం లేదా రాజ్యసభలో స్థానం కల్పించాయా? కార్యకర్తల చేత జీవితాంతం జెండా మోపిస్తారు. ఇటీవలి కాలంలో గ్రామ స్థాయి నాయకునికి రాష్ట్ర స్థాయి పదవులు, ఎం.ఎల్.ఏ స్థాయి, రాష్ట్ర స్థాయి నాయకునికి చిన్న,చిన్న డైరెక్టర్ పదవులుకేటాయించడం అన్ని పార్టీలలో కనిపిస్తూ ఉంది. ఈ పరిణామాలు ఎందుకు జరుగుతున్నాయో? ఆపార్టీల అధిష్టానానికే తెలియాలి. సాంకేతికత, సలహాదారులపై ఎక్కు వగా ఆధారపడుతూ ఉండడంతో పార్టీల అధినేతలకు, క్షేత్ర స్థాయిలో పార్టీకి చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తకు మధ్య తీవ్ర అగాధం ఏర్పడింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. కార్యకర్తలతో సమావేశమై వారిని స్వేచ్ఛగా మాట్లాడ నిచ్చేపరిస్థితి ఏఅధినేత చేయడం లేదు. కార్యకర్తను స్వేచ్ఛగా మాట్లాడనిస్తేనే కదా పార్టీలోటుపాట్లు అధినేతకు తెలిసేది. కార్యకర్త దగ్గర తాము చేసే తప్పులను చెప్పించుకు నేందుకు ఏ పార్టీ అధినేత సాహసించడం లేదు. తాము చెప్పిందే కార్యకర్తలు వినాలి అనే ధోరణితో ప్రతి పార్టీ అధి నేత వ్యవహరిస్తూ ఉన్నారు. ఒక వేళ ఏ కార్యకర్త అయినా అధినేతలు చేసే తప్పులు ఎత్తిచూపితే ఆ కార్యకర్త బ్రతుకు బస్టాండే. అదేవిధంగా క్షేత్రస్థాయిలో అష్ట కష్టాలు అనుభవిస్తూ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తను మించి సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై పోస్టులు పెట్టే వారికి, ప్రత్యర్థి పార్టీల నేతలను తిట్టేవారికి, భజనపరులకు ఇటీ వల అన్నిపార్టీలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఉండడం స్పష్టంగా కని పిస్తూ ఉంది. పార్టీలు చేసేమంచి పనులను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియచేసేది అధినేతలు ఇచ్చేఅలివికాని హామీలను క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తీసుకుపోయేది, అధినేతలు ప్రత్యర్థిపార్టీలపై రాజకీయ అవసరాలకొరకు చేసే విమర్శలకు క్షేత్రస్థాయిలోఅండగా నిలబడేది కార్యకర్తలే. ●

ong-5_ong-5.qxd 2/10/2026 12:09 AM Page 1



## మార్కెట్లోకి గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కీటక నాశిని టకాయ్ విడుదల

**ఒంగోలు, ప్రభాతవార్త**




గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కీటక నాశిని టకాయ్‌ని విడుదల చేసింది. భారత్లోని ప్రముఖ వైవిధ్యభరితమైన అగ్రి, బిజినెస్ సంస్థల్లో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయని మార్కెట్లోకి వదిలారు. జపాన్‌కు చెందిన ఐఎన్కో సంస్థ అభివృద్ధి చేసిన సైక్లోప్రిన్ టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనిని నాట్లు వేసిన 1530 రోజుల తర్వాత ఒకసారి, మళ్లీ 4060 రోజుల తర్వాత 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుంది. మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ మరియు చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉంది. గోద్రేజ్ ఆగ్రోవెట్ ఎండీ, సీఈఓ సునీల్ కటారియా మాట్లాడుతూ భారతీయ వరి రైతు విజయం అనేది సమర్థవంతమైన తెగుళ్ల నివారణపైనే ఆధారపడి ఉంటుంది. టకాయ్ ద్వారా మేము వరి రైతులకు తమ పంటలను తెగుళ్ళ నుండి రక్షించుకునేలా చేయడమే కాకుండా, వేగవంతమైన నియంత్రణను, సుదీర్ఘ కాలం పాటు పని చేసే పరిష్కారాన్ని అందిస్తున్నామని తెలిపారు. తద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, రైతు అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ద్వారా మరింత ఉత్పాదకత కలిగిన స్థితిస్థాపకత గల, స్థిరమైన వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి కంపెనీ కృషి చేస్తోందన్నారు.

## గ్రూప్ 1లో విజయం సాధించిన శృతిని సన్మానించిన దామచర్ల

**కొత్తపట్నం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



కొత్తపట్నం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బేతాళ శ్రీనివాసులు కుమార్తె బేతాళ శృతి గ్రూప్ 1 లో విజయం సాధించడంతో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు కొత్తపట్నం లోని బేతాళ శృతి ఇంటి వద్ద తనను సోమవారం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం మహిళలందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండాలని అలాగే ప్రతి విద్యార్థిని ఉన్నతమైన చదువులు చదివి గ్రామానికి, మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేశారు. ఆమెను హుడా చైర్మన్ షేక్ రియాజ్ సన్మానించడం జరిగింది. మరియు అనేకమంది ప్రముఖులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఒంగోలు టిడిపి ప్రజా అధ్యక్షులు బండారు మదన్ కొత్తపట్నం మండల అధ్యక్షులు ద్వారపాకల శ్రీను, మండల నాయకులు గేనం సుబ్బారావు, బలగాని రామచంద్ర గౌడ్, తిరుపతి, యువ నాయకులు పిన్ని దేవప్రసాద్, చాపల జాలరాం,సింగిరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి గొట్టిపాటిచే కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**జె.పంగులూరు, జనవరి ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం పంగులూరు మండలంలోని కొండ మంజులూరు కమ్యూనిటీ హాల్ ను ఉదయం 11 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుందని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బాధ్యులు తెలిపారు.

## ఫోక్సోకేసు నమోదు

**కొత్తపట్నం, ఫిబ్రవరి 8.ప్రభాతవార్త**

గమండ్ల పాలెం గ్రామానికి చెందిన విస్తారపు ప్రమోద్ 30 సంవత్సరాలు పై ఫోక్సు కేసు నమోదు చేయటం జరిగిందని కొత్తపట్నం ఎస్సై వి సుధాకర్ తెలియజేశారు. వివరాల్లోకెళ్తే తాత రాధా ఫిర్యాదు మేరకు తన కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. రెండవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై విస్తారపు ప్రమోద్ అసభ్యకరంగా ప్రవర్తించడంతో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలియజేశారు.

## గ్రూప్2 విజేతలకు కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**ఒంగోలుకలెక్టరేట్, ప్రభాతవార్త**




ఇటీవల విడుదలైన ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ గ్రూప్2లలో విజేతలైన కమ్మ కుటుంబ సభ్యులకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్షిని గ్రూప్ ఆఫ్ కాలెజెస్ చైర్మన్ గోరంట్ల రవికుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ విజేత అయినటువంటి వారిని అభినందించి వారిని ప్రతి ఒక్కరూ పూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో సివిల్స్ గ్రూప్ వన్ గ్రూప్ టు అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగాలలో మరింతమంది విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండలం మురళీకృష్ణ మాట్లాడుతూ ఎవరైనా సివిల్స్ గ్రూప్ వన్ గ్రూప్ 2 వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేటటువంటి వారికి తమ సంఘం యొక్క సహకారం అందిస్తామన్నారు. ఇటీవల భారత స్పెషల్ ఒలంపిక్స్ లో కొండేపి మండలం వెన్నూరు గ్రామానికి చెందిన వెలిగి మారుతి పవన్ కుమార్ షాట్ పుట్ లో బంగారు పతకం సాధించిన సందర్భంగా అతనిని కూడా అభినందించారు. అలానే ఈ కార్యక్రమంలో విజేతలైన అభ్యర్థులు వారి యొక్క స్వీయ అనుభవాలను తెలియజేశారు విజేతలైన ప్రతి ఒక్కరిని శాలువా పూలమాల మెమంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు ఆలా హనుమంతరావు పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కోటపాటి కాశీరావు మండవ సుబ్బారావు, మన్నం శ్రీనివాస్ రావుల పద్మజ వడ్డంపూడి సుజాత రావు బొడ్డపాటి వెంకట్ విజేత తల్లిదండ్రులు కమ్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు



## సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**ఉలవపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలు రద్దుచేస్తూ తీసుకొచ్చిన సర్క్యులర్ నంబర్12/14 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12వ తేదీ జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఆర్,మోహన్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, సోమవారం కరేడు పంచాయతీ అలాగా య పాలెంలో ఐయఫ్‌టియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీ జరుగు సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు సిహెచ్ రవి, ఆర్ వీరయ్య, ఆర్ ఆశీర్వదం, పున్నెపల్లి చిన్న, చెరుకూరి రమణయ్య పాల్గొన్నారు.

## బంగారు వ్యాపారికి బెదిరింపు లేఖ

### - అదుపులో రెవిన్యూ ఉద్యోగి

**చీమకుర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

చీమకుర్తిలోని ఓ బంగారు వ్యాపార కుటుంబాన్ని, డబ్బు కోసం ఓ వ్యక్తి బెదిరింపు లేఖ పంపాడు. దీంతో సదరు కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. చీమకుర్తి రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ని పోలీసులు అదుపులోకి తీసుకొని ఒంగోలుకు తరలించి విచారిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. చీమకుర్తిలోని కొత్తపేట వీధిలో నివాసం ఉంటున్న బంగారు ఆభరణాల వ్యాపార కుటుంబమైన చలువాది శ్రీలక్ష్మి ఆదివారం సాయంత్రం ఇంటి బయట కూర్చుని ఉన్నప్పుడు, ఓ యువకుడు బండి మీద వెళుతూ ఒక లేఖను విసిరి వెళ్ళిపోయాడు. దానిని ఆ మహిళ తన కుమార్తెకు ఇచ్చి చదివించి నిర్ఘాంత పోయారు. సోమవారం సాయంత్రం లోపుగా సుమారు కోటి 30 లక్షల రూపాయల డబ్బులు తమకు అందజేయాలని, లేనట్టయితే వారి కుటుంబాన్ని అంతం చేస్తామని ఆ లేఖలో పేర్కొన్నట్టుగా తెలిసింది. దీంతో భయపడిపోయిన వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒంగోలు నుంచి రెండు వాహనాలలో పోలీసు బృందాలు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో వచ్చి విచారణ ప్రారంభించారు. చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలు సాయంతో, సెల్ ఫోన్ టవర్ల సాంకేతికత ఆధారంగా ఒక యువకుని అనుమానితునిగా గుర్తించారు. చీమకుర్తి రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఫణి అనే యువకుని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ జరుపుతున్నారు. చీమకుర్తిలో బంగారు వ్యాపారిగా పేరుపొందిన చలువాది సత్యనారాయణ కరోనా సమయంలో మరణించారు. ప్రస్తుతం వారి భార్య శ్రీలక్ష్మి ఆ కుటుంబ వ్యాపార బాధ్యతలు తీసుకొని తన ముగ్గురు కుమార్తెలతో ఉంటున్నారు. ఈ లేఖ కారణంగా వారు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. చీమకుర్తిలో ఈ లేఖ కలకలం సంచలనం రేకెత్తించింది.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ముస్లిం నాయకులు

**ఒంగోలు, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ముస్లిం ఆస్తులైనటువంటి వక్ఫ్‌బోర్డు ఆస్తులను ప్రభుత్వం భూములుగా మార్చి ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తున్నందున జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సుల్తాన్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కలిసి శాంతియుతంగా వెళ్లి జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధి అధికారిపై ఏసీబీ దాడి



**కొత్తపట్నం, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త**

మండలం కే పల్లిపాలెం గ్రామ పంచాయతీకి చెందిన పంచాయతీ అభివృద్ధి అధికారి సంపత్ కుమార్ కాంట్రాక్టర్ వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడటం జరిగిందని ఏసీబీ డిఎస్పి పి రామకృష్ణుడు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం కే పల్లెపాలెంలోని సచివాలయంలో ఏసీబీ అధికారులు పంచాయతీ అభివృద్ధి అధికారిపై దాడి చేయడం జరిగింది. వివరాల్లోకెళ్తే కొత్తపట్నం గ్రామపంచాయతీకి ఇంచార్జ్ పంచాయతీ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తూ అదే గ్రామానికి చెందిన డిడి కాలనీ వద్ద స్మశాన వాటికకు చుట్టూ నిర్మాణం పనులు పూర్తిగా దానికి సంబంధించిన ఎం బుక్కులు తయారు చేసినప్పటికీ బిల్లు 4,71,000 చెల్లించడంలో జాప్యం చేశాడని అందుకుగాను త్వరగా చేయడానికి లంచంగా కాంట్రాక్టర్ జాజుల జాలరాం వద్ద 55000 డిమాండ్ చేసినట్లు సమాచారం. సోమవారం కే పల్లిపాలెం గ్రామపంచాయతీలో 55000 లంచం ఇవ్వగా ఏసిపి అధికారులుకు పట్టుబడటం జరిగింది. సచివాలయంలోని ఉద్యోగస్తులందరినీ దాదాపు రెండు గంటల పాటు విచారించడం జరిగింది. ఎసిబి డిఎస్పి పి రామకృష్ణుడు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి అధికారి సంపత్ కుమార్ స్థానిక కాంట్రాక్టర్ వద్ద 55000 డిమాండ్ చేశాడని విషయం తెలుసుకున్న తమ సిబ్బంది అతనిపై దాడి చేశామన్నారు.డెంటల్ డాక్టర్ గా విజయవాడలో పూర్తి చేసి యుపిపిఎస్సి లో 2019లో పంచాయతీ అభివృద్ధి అధికారిగా ఉద్యోగం చేరారని అద్దంకి నియోజకవర్గం లో చేసి బదిలీలలో కే పల్లిపాలెం గ్రామానికి రావడం జరిగిందని తెలియజేశారు. ముద్దాయిని నెల్లూరు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఇంత కుల వివక్షా...?

*- రాజుపాలెంలో కులాంతర వివాహ జంటపై గ్రామ పెద్దలు అమానుషం*

*- గ్రామ బహిష్కరణ చేయాలంటూ గౌడ పెద్దలు హుకూం*

*- జిల్లా పోలీసు మీకోసంలో బాధిత కుటుంబం ఫిర్యాదు*

**ఒంగోలు క్రైం, ప్రభాతవార్త**




కులాంతర వివాహం చేసుకున్న ఓ ప్రేమ జంటను ఊరి నుండి బహిస్కరించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. అమ్మాయి మాల, అబ్బాయి గౌడ్ కులస్తుడు కావడంతో అబ్బాయి తరుపు గ్రామస్తులు జీర్ణించుకోలేక పోయారు. అబ్బాయి తల్లిదండ్రులు వీరి వివాహం ఇష్టం ఉన్నప్పటికీ గ్రామ పెద్దలు దీనికి అంగీకరించలేదు. గ్రామ గుడి వద్ద పంచాయితీ పెట్టి గ్రామ బహిష్కరణ తప్పదని ఆ కుటుంబాన్ని హెచ్చరించారు. దీంతో చేసేదేమి లేక సోమవారం జిల్లా పోలీసు మీకోసంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య నేతృత్వంలో కొత్తపట్నం మండలంలోని రాజుపాలెం. గ్రామ బాధిత కుటుంబం ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే..... చెక్క సాత్విక (మాల కులం) కొత్తపట్నం మండల పరిధిలోని పంకువారికుంట నివాసి. రాకేష్ (గౌడ కులం) అదే మండలంలోని రాజుపాలెం గ్రామ నివాసి. ఇరువురు ప్రేమించుకొని కులాంతర వివాహం చేసుకుని గత ఆరు నెలలుగా అబ్బాయి స్వగ్రామం రాజుపాలెం గ్రామంలో నివాసం ఉంటుందన్నారు. అబ్బాయి తల్లిదండ్రుల వీరి వివాహం ఇష్టమే. కాని గ్రామ పెద్దలకే రోజులు గడిచే కొద్ది కుల పిచ్చి పట్టుకుంది. ఈనెల 7న రాజుపాలెంలో గ్రామ కుల పెద్దలు కులస్తులందరిని ఏకం చేసి పంచాయితీ పెట్టి ఊరి నుండి బహిష్కరించాలని నిర్ణయానికి వచ్చారు. దీంతో బాధిత కుటుంబాన్ని తీసుకొని బిల్లా చెన్నయ్య ఆధ్వర్యంలో జిల్లా పోలీసు మీకోసంలో ఫిర్యాదు చేయించారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించింది. మమ్మల్నీ గ్రామ బహిష్కరణ చేయాలనే చూస్తున్న వారిపై కుల పెద్దలు, మా కుటుంబంలో మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మా కుటుంబానికి పోలీసు అధికారులు రక్షణ కల్పించాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేస్తుంది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు మాల మహానాడు అండగా ఉంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య స్పష్టం చేశారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే మీకోసం లక్ష్యం

### - పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ (మీ కోసం) కార్యక్రమంకు 124 ఫిర్యాదులు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ''మీకోసం'' (పిజిఆర్ఎస్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్‌డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు రూరల్ ఇన్స్పెక్టర్ యం.శేషగిరి రావు, సంతమాగులూరు సీఐ కె.వెంకటరావు, కొండేపి సీఐ సోమశేఖర్, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్సాహంగా ముగిసిన క్విస్ ఫెస్ట్ 2026

*- నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహణ*

*- వివిధ పోటీల్లో భారీగా పాల్గొన్న విద్యార్థులు*

*- గెలుపొందిన వారికి నగదుబహుమతి, ప్రశంసపత్రాలు అందజేత*

*- ఏపీ ఉన్నత విద్యామండలి ముఖ్య అతిథిగా ఎస్ విజయ్ భాస్కర్*

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని క్విస్ ఇంజీనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న క్విస్ ఫెస్ట్ 2026 ఘనంగా ముగిసింది. సోమవారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. నాలుగు రోజుల పాటు జరిగిన వివిధ పోటీల్లో దాదాపు 75 కాలేజీలు, యూనివర్సిటీల నుంచి విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు దాదాపు 10 లక్షల రూపాయల విలువ గల బహుమతులు, నగదు బహుమతులు అందజేశారు. ఇక ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ఎస్ విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల్లో ఉన్న టాలెంట్ ని వెలికి తీసేందుకు ఇలాంటి ఫెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు మొబైల్స్ పక్కన పెట్టి అన్నింట్లో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ఒక ప్రాణాళికతో చదివి, ఇండస్ట్రీలో ఎలాంటి టెక్నాలజీ ట్రెండింగ్ లో ఉందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చదవాలని అన్నారు. ఎలక్ట్రానిక్స్ లో అద్భుతమైన అవకాశాలు వస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐటీ ఒక్కటే కాకుండా చాలా రంగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అన్ని విషయాలు టెక్స్ పుస్తకాల్లో ఉండవని, మనం స్వతహాగా నేర్చుకోవాలని చెప్పారు. స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. సోషల్ మీడియా, మొబైల్ కి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మాట్లాడిన శ్రీ నిడమానూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ బాచిన చెంచుప్రసాద్ మాట్లాడుతూ... నాలుగు రోజుల పాటు జరిగిన ఈ ఫెస్ట్‌లో ఎన్నో ప్రాజెక్ట్ లు ప్రదర్శించారని, అవన్నీ అద్భుతంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. విద్యార్థులు ఆ ప్రాజెక్ట్ లను వివరించే తీరు ఆకట్టుకుందని వారి టాలెంట్ చూసి గర్వపడుతున్నానని అన్నారు. ఇక ఈ సందర్భంగా క్విస్ ఫెస్ట్ 2026 కన్వీనర్ డాక్టర్ సమీర్ కుమార్ దేవరకొండ ఫెస్ట్ రిపోర్ట్ ని చదివి వినిపించారు. దేశంలోని అనేక యూనివర్సిటీల నుంచి విద్యార్థులు హాజరయ్యారని వివరాలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ శ్రీ గాయత్రి దేవి ధన్యవాద ఉపన్యాసం చేశారు. నాలుగు రోజుల పాటు క్విస్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ ఏడాది అద్భుతమైన ప్రాజెక్ట్‌లు ప్రదర్శించారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో పాల్గొన్న వారికి, గెలుపొందిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఫెస్ట్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయని అన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, కో కన్వీనర్ డాక్టర్ జి.ఎల్ వి ప్రసాద్, డాక్టర్ అరుణ్ నంబి, వివిధ విభాగాల డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంతగానో ఎంజాయ్‌చేశాం. ఈ సందర్భం గా విద్యార్థులు మేనేజన్మెంట్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అద్భుతమైన ప్రదర్శనలు,మ్యూజికల్ కన్సర్ట్,డీజేనైట్ ఎంతగానో అలరించాయన్నారు. తమ టాలెంట్ నిరూపించుకునేందుకు ఈ క్విస్ ఫెస్ట్ తమకు ఎంతగానో ఉపయోగపడిందని ఆనందం వ్యక్తం చేశారు.

# జనన ధృవీకరణ పత్రాల్లో జంతర్ మంతర్..?


*- బర్త్ సర్టిఫికెట్ కోసం ఏళ్ళతరబడి పడిగాపులు..?*

*- కాళ్లరిగేలా తిరిగినా సమస్య తీరలేదంటూ గిరిజన మహిళ గోడు..?*

*- నిరక్షరాసులైన గిరిజన మహిళకు నకిలీ సర్టిఫికెట్ ఇచ్చిన వైద్య సిబ్బంది..?*

*- ఇది నకిలీ సర్టిఫికెట్ అంటూ సచివాలయ సిబ్బంది తిరకాసు..?*

**(పుల్లలచెరువు ఫిబ్రవరి 9 ప్రభాత వార్త)**



అడవి తల్లి ఒడిలో జీవనం సాగిస్తున్న ఓ గిరిజన మహిళకు మూడేళ్ల తర్వాత కూడా నిరాశే ఎదురైంది. తన బిడ్డ జనన ధ్రువీకరణ పత్రం కోసం రెండేళ్లగా ప్రదక్షణ చేసిన చివరికి నకిలీ సర్టిఫికెట్ దక్కింది. నిరక్షరాస్యులై న ఓ గిరిజన మహిళా గతంలో దాదాపు గా మూడేళ్ళ కిందట ప్రభుత్వ వైద్యశాలలో ఓ బిడ్డను ప్రసవించింది.కానీ అప్పట్లో తెలిసి తెలియని జ్ఞానం తో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో జనన సర్టిఫికెట్ కోసం వెళ్ళితే అక్కడ సిబ్బంది డాక్టర్ ఎవరో తెలియని ఆ మహిళకు జనన దృవీకరణ పత్రాన్ని అందజేశారు. అయితే అవసరం నిమిత్తం స్థానిక సచివాలయంలో చూపించగా నకిలీ సర్టిఫికెట్ తిరస్కరించడంతో ఆ గిరిజన మహిళా నివ్వెరపోయింది. అయితే ఆ గిరిజన మహిళా తాను ఓ బిడ్డకు జన్మనివ్వడం జరిగిందని, మూడేళ్ల తర్వాత నకిలీ జనన ధ్రువీకరణ పత్రంను ఇవ్వడం జరిగిందని ఆ మహిళా ఆరోపించింది. గిరిజనులమనే చిన్న చూపుతో బర్త్ సర్టిఫికెట్ కోసం ఏళ్ళతరబడి ప్రభుత్వ వైద్యశాల చుట్టూ తిప్పారని మండలంలోని అక్కపాలెం గిరిజన గూడేనికి చెందిన సావిడి అను ఆరోపించారు.స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో 2024 మార్చి 10వ తేదీన రెండో కాన్పు జరిగిందని అయితే ప్రభుత్వం నిబంధనల మేరకు పుట్టిన బిడ్డకు 21 రోజులులోపే బర్త్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉండగా ఆ సమయానికి వెళ్లి అడగగా రేపు మాపంటూ ఏడాది పాటు తిప్పుకొని గత సంవత్సరం ఆగస్టు 7వ తేదీన జనన ధ్రువీకరణ పత్రం జారీ చేశారని ఆమె తెలిపారు. అప్పటికి వారు ఆ దృవీకరణ పత్రాన్ని ఇవ్వకుండా ఈ బర్త్ సర్టిఫికేట్ ను వారికి 2026 ఫిబ్రవరి నెలలో చేతికి ఇచ్చారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే వారు ఇచ్చిన ఆ బర్త్ సర్టిఫికేట్ తీసుకొని చిన్న పాపకు ఆధార్ కార్డు నమోదు చేయించుకోవడానికి స్థానిక గ్రామ సచివాలయానికి వెళ్ళగా అక్కడ ఆధార్ కార్డు నమోదు చేయుటకు బర్త్ సర్టిఫికెట్ చెల్లదని అది నకిలీ సర్టిఫికెట్ గా సచివాలయ సిబ్బంది చెప్పారని ఆమె పేర్కొన్నారు. హాస్పిటల్ వద్దకు వచ్చి విషయాన్ని చెప్పగా అక్కడ మరలా హాస్పటల్ వారు దానిపై ఒక ముద్రణ వేసి వేరే తేదీని రాశారని బాధితులు ఆరోపించారు.అయినప్పటికీ ఆధార్ కార్డు నమోదు నిమిత్తం ఎన్నిసార్లు సచివాలయానికి వెళ్లినా ప్రభుత్వ వైద్యశాల నందు ఇచ్చిన బర్త్ సర్టిఫికెట్ చెల్లదని చెప్పారని బాధితులు వాపోయారు. సర్టిఫికెట్ పై ఓ వైద్యాధికారి ని ప్రశ్నించగా అసలు నేను ఆ సంతకం పెట్టలేదని, ఈ సంతకం తనది కాదని, ఎవరో తన సంతకాన్ని ఫోర్జరీ చేశారన్నారని స్పష్టం చేయడంతో గిరిజన కుటుంబ సభ్యులు నివ్వెర పోయారు. బర్త్ సర్టిఫికెట్ ఇచ్చే ముందు తమ వద్ద నుండి వైద్యశాల సిబ్బంది కొంత డబ్బు కూడా తీసుకున్నారని బాధితులు ఆరోపించారు. పంచాయతీ సెక్రటరీ దగ్గరికి వెళ్లి మళ్లీ బర్త్డే సర్టిఫికెట్ తీసుకో తీసుకోవాలని వైద్య సిబ్బంది ఉచిత సలహా ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఇదే హాస్పటల్లో తాను బిడ్డకు జన్మనిచ్చానని, మీరే వీడియో సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉండగా ఎందుకు నిరాకరిస్తున్నారని గిరిజన మహిళ వైద్య సిబ్బందిని నిలదీశారు.ఇదిలా ఉండగా 21 రోజుల్లోపు జారీ చేయవలసిన బర్త్ సర్టిఫికెట్ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ సరైన రీతిలో బర్త్డే సర్టిఫికేట్ జారీ చేయకపోవడంతో తన బిడ్డ ఆదార్ కార్డును పొందలేకపోతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో పాప పుడితే, 2025లో బర్త్డే సర్టిఫికెట్ జారీ చేస్తే జారీ చేస్తే,2026లో మాకు ఇచ్చారని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తన బిడ్డ కు సక్రమమైన జన ధ్రువీకరణ పత్రం జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆ గిరిజన మహిళ వేడుకుంటున్నారు. రెండేళ్లగా జనన ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా ఈ నిర్లక్ష్య ధోరణి వ్యవహరించిన వైద్యశాల అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ గిరిజన కుటుంబం అధికారులను వేడుకుంటున్నారు.

# నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు



**బల్లికురవ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం అద్దంకి, పంగులూరు, బల్లికురవ మండలాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయ వర్గాలు వివరాలు వెల్లడించారు. ఉదయం 9.30గంటలకు మణికేశ్వరం గ్రామంలో మీనోత్సవం కార్యక్రమంలో భాగంగా గుండ్లకమ్మ నదిలో చేప పిల్లలు విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు పంగులూరు మండలంలోని కొండమంజులూరుగ్రామంలో సామాజిక భవనాన్ని ప్రారంభించ నున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు బల్లికురవ మండలంలోని కొణిదెన గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు.

# సుబ్బారావుకు కరణం నివాళి



**బల్లికురవ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
సంతమాగులూరు వైకాపా కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు తండ్రి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం సోమవారం కుందుర్రులో జరిగింది. ఈ కార్యక్రమానికి చీరాల వైకాపా ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు, బాపట్ల పార్టీ అధ్యక్షులు మెరుగ నాగార్జునలు హాజరయ్యారు. సంతమాగులూరు, బల్లికురవ మండలాలకు చెందిన వైకాపా కార్యకర్తలు వీరికి ఘనంగా స్వాగతం పలికారు. సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బల్లికురవ మండల కన్వీనర్ దేవినేని కృష్ణబాబు, అద్దంకి పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధా, మాజీ జడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, కూకట్లపల్లి సర్పంచ్ ఇప్పల అయ్యప్పరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల రక్తదాన, ఉచిత వైద్య శిబిరం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**వెలిగండ్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్-1104 ప్రారంభించి 12/2/2026 నాటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలో అడుగుపెడుతున్న తరుణంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులకు రక్తదానం శిబిరం, వైద్య శిబిరం 12వ తేదీన ఒంగోలు యూనియన్ కార్యాలయం ఆవరణంలో ఒంగోలు ప్రాంతీయ శాఖ అధ్యక్ష, కార్యదర్శి సీహెచ్ హరికృష్ణ, ఆర్.సంజీవరావు ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ రక్తదాన వైద్య శిబిరం సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కనిగిరి రమాకాంత్, సునీల్, కృష్ణారెడ్డి, డివిజన్ ఉన్నటువంటి ఏఈలు కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం మంచి శుభ పరిణామం ఆపదలో ఉన్నటువంటి వారికి రక్తదానం చేయడం వలన ఒక నిండు ప్రాణం కాపాడిన వారు అవుతారని రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే విధానంతో ముందుకు వెళ్లాలని డివిజన్లో ఉన్నటువంటి విద్యుత్ కార్మికులకు తెలియజేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ నిత్యం మనం ఎమర్జెన్సీ డిపార్టుమెంట్‌లో పనిచేయుచున్నాము ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది కనుక ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్ని అవయవాలకు సంబంధించినటువంటి డాక్టర్లు ఒకే చోట ఉండటం అవయవ టెస్టింగ్లు, మెడిసిన్ ఉచితంగా ఇవ్వడం మంచి కార్యక్రమం కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి జిల్లాలో ఉన్నటువంటి విద్యుత్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ఏఈలు డివిజన్ అధ్యక్షులు ఎల్ఎస్ఎస్ అనిల్ కుమార్, ఎస్కే అజీమ్, కేవీ రమణయ్య, బి.నరసింహారావు, మధుబాబు, వై.రవిషాన్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంతయ్య దశదిన కర్మలో పాల్గొన్న మేరుగ



**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం మద్దిరాల, ముప్పాళ్ళ గ్రామంలో కరణం శ్రీధర్ తండ్రి కరణం కాంతయ్య దశదిన కర్మకు మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త, బాపట్ల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డాక్టర్ మేరుగ నాగార్జున, చీరాల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటి ఆరోగ్య కార్యక్రమం



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
మండలంలోని చుండిలో మోడల్ స్కూల్, విపిపాలెంజెడ్పీహెచ్ పాఠశాల,పోకూరు, కేజీబీవీఎస్ పాఠశాల, గురుకుల పాఠశాల విద్యార్థులకు ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. పాఠశాల కంటి ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా చూపు సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దప్ప, పాఠశాల ఉపాధ్యాయులు ఆప్తమాలిక్ ఆఫీసర్ రావూరి చంద్రశేఖరరావు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన విద్యార్థులకు కళ్లజోళ్లు అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి సహకారం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల కంటిఆరోగ్యాన్ని మెరుగుపరచడం,చదువులో మెరుగైన ప్రతిభకనబరిచేందుకు సహాయపడటం లక్ష్యంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.శివరామయ్య, సీహెచ్ఓ. పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆస్తులు ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోం

**- వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దీన్**



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
వక్ఫ్ ఆస్తులు ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోమని వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రతిదీ ప్రైవేటు పరం చేసే చంద్రబాబు సర్కార్ తాజాగా వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తోందని గౌస్ మొహిద్దీన్ విమర్శించారు. వక్ఫ్ ఆస్తులు కేవలం పేద ముస్లింల సంక్షేమానికి ఉద్దేశించినవి అని ఆయన పేర్కొన్నారు. అలాంటి ఆస్తులను ప్రైవేటు వ్యక్తులు తీసుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వక్ఫ్ చట్టంలో వుంటే అందుకు భిన్నంగా ఏపీ సర్కార్ ఈ ఆస్తులను ప్రైవేటు వారికి ధారాదత్తం చేయడానికి ప్రయత్నించడం నేరపూరితమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న కూటమి సర్కార్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వుందన్నారు. పేద ముస్లింలకు దుల్హన్ తదితర పథకాలను అమలు చేయకపోగా పేద ముస్లింలకు చెందిన వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగించాలని చూడడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వారికి ఇవ్వాలన్న ఆలోచనను కూటమి సర్కార్ విరమించుకోకపోతే ముస్లిం సమాజం నుంచి పెద్ద ఎత్తున్న ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వంలో ఉన్న ముస్లిం మంత్రులుతోపాటు ముస్లిం నేతలు తమ సమాజానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వారికి ధారాదత్తం చేయకుండా ఉండేందుకు వైసీపీ పెద్ద ఎత్తున్న పోరాటానికి సిద్ధమవుతుందని, ముస్లిం సమాజం తమతో కలిసి నడవాలని సయ్యద్ గౌస్ మొహిద్దీన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌లో ఆయన వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ సుల్తాన్ భాష తదితరులు ఉన్నారు.

## కాంతయ్యకు కరణం నివాళి



**బల్లికురవ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
మద్దిరాలపాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కరణం కాంతయ్య దశదిన కర్మకు సోమవారం చీరాల వైకాపా ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాపట్ల వైకాపా అధ్యక్షులు మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అందరూ కలిసి కృషి సాగించాలి



**ముండ్లమూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అందరూ కలిసి కృషి సాగించాలని ముండ్లమూరు ఎంపీడీవో శ్రీదేవి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్‌డీఏ ఏపీఎం హనుమంతరావు అధ్యక్షతన సోమవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండల స్థాయి అధికారులు, వీఓఏలతో అక్షరాంధ్ర నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. అక్షరాంధ్ర డేటా రిజిస్ట్రేషన్, యాప్ ద్వారా హాజరు నమోదు తరగతుల నిర్వహణ తదితర అంశాలపై వయోజన విద్య పర్యవేక్షకులు వై.చౌడిరెడ్డి అవగాహన కల్పించారు. మండలంలోని 14 సచివాలయాల పరిధిలో మొత్తం 4075 మంది నిరక్షరాస్యులను గుర్తించామని వారికి చదువు నేర్పేటందుకు 408 మంది వాలంటరీ టీచర్లను ఎంపిక చేసినట్లు వయోజన విద్య పర్యవేక్షకులు వై.చౌడిరెడ్డి వివరించారు. ప్రతి రోజు సాయంత్రం వేళల్లో ఓ గంట పాటు శిక్షణ తరగతులు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని అక్షరాంధ్ర యాప్ ద్వారా అభ్యాసకుల హాజరు నమోదు చేయాలని కోరారు. ఎంఈఓ ఖాలేషా వలి, డిప్యూటీ ఎంపీడీవోలు జనార్ధన్, బుచ్చిబాబు, ఏవో తిరుమలరావు, ఏఈలు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, శివరామకృష్ణ, పలువురు వీఓఏలు సమావేశంలో పాల్గొన్నారు.

## సొసైటీ ప్రెసిడెంట్‌ని కలిసి మార్కాపురం జిల్లా

# జేపీసీ ఉపాధ్యక్షులు గొట్టిముక్కల యోహాను



**దర్శి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు కాటమాల చెన్నకేశవులని కంభంలో తన ఆఫీసులో కలిసిన మార్కాపురం జిల్లా మాలల జేపీసీ ఉపాధ్యక్షులు గొట్టిముక్కల యోహాను బొందలపాటి లింగరాజు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**దర్శి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ఈనెల 12వ తేదీ దర్శిలో జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం దర్శి పట్టణంలోని గుజ్జుల సరళాదేవి భవన్లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెల గోడ పత్రిమలను ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రకాశం జిల్లా ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం ఏఐటీయుసీ ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గం ఏఐటీయుసీ కార్యదర్శి హనుమంతరావు, దర్శి నియోజకవర్గం సీపీఐ పార్టీ ఇన్‌చార్జి రాచపూడి కరుణానిధి, జిల్లా నాయకులు సింగరకొండ శ్రీను, నాయకులు విజయ్. ఈ కార్యక్రమంలో ముట్ట వర్కర్ యూనియన్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మాతృ సురక్షిత కార్యక్రమం



**ముండ్లమూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
పీహెచ్‌సీ మారెళ్ళలో డాక్టర్ సీహెచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మొత్తం 35 మంది గర్భవతులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భవతి కాన్పు అయ్యేంత వరకు పౌష్టికాహారం తీసుకోవాలని అదే విధంగా గర్భవతి, భర్త ఇద్దరు రక్త పరీక్షలు ఉచితంగా పీహెచ్‌సీ మారాలిలో చేయించుకోవచ్చని సూచించారు. రక్తం ఏడు శాతం కన్నా తక్కువ ఉన్నప్పుడు హెచ్‌బీ పర్సంటేజ్ పెంచుటకు ఇంజక్షన్లు ఇస్తామని పదవ నెల వరకు జాగ్రత్తగా ఉండాలని అంగన్‌వాడీలో ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని రోజు కంచెం కొంచెంగా ఆహారాన్ని మూడు నాలుగు సార్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ డి.వెంకట్రావు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కేప రాజు, హెల్త్‌సూపర్‌వైజర్ ఏ.అంజమ్మ, బి.నాగమోహన్, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొని జయప్రదం చేశారు.

## యూటీఎఫ్ సంక్షేమ సంఘం చెక్కును

# బలుమూరి శ్రీనివాస్ కుటుంబానికి అందజేత



**దర్శి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
దర్శి మండలం పోతవరం ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూశనివారం రాత్రిహృదయ సంబంధిత వ్యాధితో అకాలమరణం పొందటం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. యూటీఎఫ్ సంఘంలో ఏక సభ్యుడిగా ఉంటూ సంఘం యొక్క అభివృద్ధికి అవిరాళ కృషి చేశారు. సంఘం యొక్క నియమ నిబంధనలకు కట్టుబడి పని చేసి జీవిత పర్యంతం విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం పని చేసేవారని జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, జిల్లా కార్యదర్శి టి.రాజశేఖర్ తెలియజేశారు. యూటీఎఫ్ సంక్షేమ సభ్యులుగా ఉన్నందున దర్శి మండల యూటీఎఫ్‌శాఖ పక్షాన వారి కుటుంబ సభ్యులకు వారి కుమారుడు రామ్ చరణ్‌కు రెండు లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.విజయ్ కుమార్, నర్రా వెంకటేశ్వర్లు, కే.శ్రీనివాసరావు, ఎస్.ఏడుకొండలు, జే.రవికుమార్, జి.ప్రసాద్, కే.విజయ్ భాస్కర్, అట్లూరి రామారావు, బి.రామాంజనేయులు, పి.ఆదిశేషయ్య, కుమారుడు, కుమార్తె, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన**

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ఉపాధి కూలీలకు నష్టం చేకూర్చే విబిజీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేసి పాత ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని కొనసాగించాలని కొనకనమిట్ల ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం వద్ద సీపీఐ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. వీబీజీ రాంజీ పథకం వల్ల కూలీలకు, రైతులకు ఎంతో నష్టం వాటిల్లుతుందని,పదిదినాలు కూడా తగ్గించే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని నాయకులు కే.కోటేశ్వరరావువిమర్శించారు. కేంద్రప్రభుత్వంకు వ్యతిరేకంగానినాదాలు చేశారు. అనంతరం ఏపీఓకువినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లోనాయకులుఎస్.వెంకటేశ్వర్లు, ఏ.శ్రీను,కొండలు,కాంతారావు,గోవిందయ్య,పలువురు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వ్యవహారాన్ని తప్పు పడుతున్న

# వైసీపీ నేతలపై ధ్వజమెత్తిన జనసేన నేత పవన్



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ అందించిన ప్రాథమిక నివేదికపై వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్టు పేర్నమిట్టలోని ఒంగోలు నగర పాలక సంస్థ 41వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పేర్నమిట్ట శ్రీనివాస్ పవన్ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ నెయ్యి మీద సిట్ విచారణలో 2019 నుండి 2024 వరకు క్లియర్‌గా రసాయనాలతో తయారు చేసిన సింతటిక్ నెయ్యిని(నెయ్యిలా అనిపించే రసాయనాల మిశ్రమం) సప్లై చేసి దానికి కాను అప్పటి వైసీపీ ఆలయ పాలకవర్గం కమీషన్‌ను తీసుకున్నట్టు సిట్ పేర్కొన్న వైసీపీ నేతలు నేడు బుకాయించడం నీచమైన చర్య అని ఆయన వెల్లడించారు. త్వరలోనే సిట్ దర్యాప్తు ప్రకారం సంబంధిత నాయకులు అరెస్టు కాక తప్పదని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ పవన్ హెచ్చరించారు. ఇలాంటి పాపలు ఎన్నో చేసినందు వల్లే ప్రజలు గత ఎన్నికల్లో వైసీపీ పార్టీకి 11 సీట్లకి పరిమితం చేశారన్నారు. ఆయా తీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీ సింగిల్ డిజిట్‌కి పరిమితమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకొని ఆ వెంకటేశ్వరస్వామికి క్షమాపణ కోరాలని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ పవన్ కోరారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి జోలికి వెళ్లిన ఎవరిని ఆయన వదలరు అని త్వరలోనే మరిన్ని నిజాలు ప్రజలకి తెలుస్తాయని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ పవన్ వెల్లడించారు.

## మాతృత్వ వందన రక్త పరీక్షలు



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి నెల తొమ్మిదో తేదీన ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద సరిపడా రక్త పరీక్షలను బీపీ,షుగర్,హెచ్‌బి పరీక్షలను చేశామని వైద్యాధికారి సిద్దప్ప తెలిపారు. పీహెచ్‌సీలో సౌకర్యాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ శివరామయ్య, సూపర్‌వైజర్లు కే.పద్మావతి, కేతురా, రక్తపరీక్షల ఎల్‌టి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# పావులూరి శ్రీనివాసులు మృతి బాధాకరం

**- టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి**



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం లింగంగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పావులూరి శ్రీనివాసులు(50) గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. శ్రీనివాసులు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే తిరుపతిరెడ్డి అక్కడికి చేరుకుని శ్రీనివాసులు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు చీకటి వెంకట సుబ్బయ్య,మండల యూనిట్ ఇన్‌చార్జి దేవిరెడ్డి రాజారెడ్డి, లింగంగుంట్ల ఎఫ్ఏ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విబిజి రామ్‌జీ చట్టాన్ని తొలగించి మహాత్మాగాంధీ

## జాతీయ ఉపాధి హామీ పథకం అనే పాత చట్టాన్ని కొనసాగించాలి



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ఉపాధి కూలీలకు నష్టం చేసే విబిజి రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అనే పాత చట్టాన్ని కొనసాగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సర్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 1నుంచి 8వరకు సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమైక్య ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రచారం ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కలినంపచి వలసలు ఆపాలన్నారు. రోజు కూలి రూ.700, 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. పని కల్పించకపోతే ఉపాధి భృతిగా సంవత్సరంలో ప్రతి కూలీకి రూ.12వేలు అందించాలన్నారు. ఉపాధి హామీలో యంత్రాలను, కాంట్రాక్టర్లను నిషేధించాలన్నారు. 100 రోజులు పని పూర్తి చేసుకున్న ప్రతి ఉపాధి కూలీకి పథకంలో చేపట్టే విధంగా పనిముట్లు ఇవ్వాలన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలన్నారు. మేట్ల వ్యవస్థ తీసుకువచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు 5 రూపాయలు పారితోషికం ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న పాత బకాయిలు తక్షణం విడుదల చేయాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఆయన వెంట సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేవీ కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, నక్కా తిరుపతయ్య, వై.వెంకటశివయ్య, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల అభ్యున్నతికి సహాయ సహకారాలు అందిస్తాం



**ఒంగోలు , ప్రభాతవార్త**
బ్రాహ్మణుల అభ్యున్నతే లక్ష్యం బ్రాహ్మణుల సర్వతో ముఖ అభివృద్ధి లక్ష్యంగా బ్రాహ్మణ సంక్షేమసమితి పనిచేస్తుందని సమితి నిర్వాహకులు తెలిపారు. నూతనంగా ఏర్పడిన బ్రాహ్మణ సంక్షేమ సమితి ఆత్మీయ సమ్మేళనం స్థానిక కేశవ స్వామి పేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం ప్రాంగణంలో మినీ కళ్యాణ మండపంలో సోమవార రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన పలువురు బ్రాహ్మణ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా మహిళలు లలితా సహస్రనామం విష్ణు సహస్రనామ పారాయణం చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. సమితి నిర్వాహకులు గంజాం శ్రీ రంగనాథ్, డివిఎల్ రాఘవరావు, దేనుకొండ వెంకట సుబ్బారావు, మాగంటి శ్రీనివాసుమూర్తి సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కోఆర్డినేటర్ టీవీ శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ బ్రాహ్మణులు సమాజంలో అభివృద్ధి సాధించాలంటే విభేదాలు విడనాడి ఐక్యతగా ముందుకు సాగాలన్నారు. బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన వివరించారు. హెల్ప్ సంస్థ నిర్వాహకులు ఎన్వీఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ రాబోయే మూడు నెలలు పేద బ్రాహ్మణ మహిళలకు నెలకు 2000 రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులు ఉచితంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ జ్యోతిష్య పండితులు పురోహితులు వ్యామజాల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా కదిలితే అభివృద్ధి అసాధ్యం కాదని అందుకోసం చేపట్టే ఏ కార్యక్రమానికైనా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని అన్నారు. బ్రాహ్మణ సంఘ నాయకులు దైతా రామ్మూర్తి మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఒకరికొకరు మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని వీటి ద్వారా కలిసికట్టుగా ముందుకు సాగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి రాఘవేంద్రరావు, గాలి సత్యవాణి, ఆడిటర్ రాంప్రసాద్, ఇనమనమెల్లూరి మురళీకృష్ణ, మరుదూరి సాయిబాబు, లంక,వై వి కె ప్రసాద్, కె వరలక్ష్మి, పింగళి ప్రభాకర్, రామచంద్రుని చలపతిరావు, మానేపల్లి నా కుమార్ శర్మ, పి.బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన మహిళలకు అండగా నిలిచిన సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు


**- మానవత్వాన్ని చాటిన పోలీసు సేవ**





**సంతనూతలపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
పేర్నమిట్ట సంతనూతలపాడు వైపు పొగాకు గ్రేడింగ్ పనులకు వెళ్తున్న మహిళా కూలీలతో ప్రయాణిస్తున్న ఆటో ఆటో సోమవారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో సంతనూతలపాడులోని ఒంగోలు- కర్నూలు రహదారి లో గల శ్రీ అయ్యప్ప ఇండియన్ గ్యాస్ కంపెనీ సమీపంలో ఆటో బోల్తా పడగా వెనువెంటనే సంతనూతలపాడు పోలీసులు స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయింది. ఎదురుగా వాహనం వస్తుండటంతో ఆటో డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఐదుగురు మహిళా కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఎలాంటి ప్రాణహాని జరగలేదు. అయితే సమాచారం అందుకున్న వెంటనే సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని పరామర్శించి వెంటనే రెండు అంబులెన్స్‌లను ఫోన్ ద్వారా ఏర్పాటు చేసి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. అంబులెన్స్‌లో పోలీసు సిబ్బందిని పంపించి బాధితులకు అవసరమైన సహాయం అందించారు. సమయానికి స్పందించి మానవత్వంతో వ్యవహరించిన సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు సేవలను స్థానికులు ప్రత్యక్షంగా చూసి అభినందించారు. ప్రమాద సమయంలో పోలీసుల వేగవంతమైన చర్యల వల్ల బాధితులు త్వరగా వైద్య సహాయం పొందగలిగారు. దీనిపై స్థానికులు పోలీసు సేవలను ప్రత్యేకంగా అభినందించారు.

## కొత్తకోట తిరుపాలును పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం చేసిన దద్దాల



**కనిగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
పామూరు మండలం వగ్గంపల్లి పంచాయతీ పార్టీ కార్యకర్త కొత్తకోట తిరుపాలు ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలువ విరిగి శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు ఆరాతీసి, త్వరగా కోలుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, పార్టీ జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, ఎలిక అచ్చయ్య, శ్రీరామ శ్రీనివాసులు, రెక్కల వెంకటేశ్వర్లు, మన్నెం మాధవ, పుట్లూరి రవీంద్రరెడ్డి, పాలేటి ప్రేమ్ కుమార్, పోలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, కొత్తకోట మహేంద్ర, కొత్తకోట నరేంద్ర, పూనూరి దయానందం, గంధం రమేష్,గంధం చిన్న , షేక్ మహబూబ్ సాహెబ్, షేక్ నాయబ్ రసూల్, పుట్లూరి విష్ణువర్ధన్‌రెడ్డి, పుట్లూరి లక్ష్మీ నారాయణరెడ్డి, పుట్లూరి మాలకొండయ్య, పుట్లూరి విజయభాస్కర్, బాలెబోయిన మాల్యాద్రి, బాలెబోయిన మాలకొండరాయుడు, అంబటి నాగిరెడ్డి, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, తెలుకుట్ల శ్రీను, మద్దులూరి మహేష్, రెక్కల సాయి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, షేక్ బడే, షేక్ ఆరీఫ్, డబ్బుకొట్టు వెంకటేశ్వర్లు, తాతపూడి జయరావు, షేక్ నాయబ్ రసూల్, గంధం ఏలియాజర్, పాలేటి కటాక్ష్యం, గంధం ఏసురత్నం, షేక్ చాంద్ భాష, బత్తుల దుర్గయ్య, రాగిపిండి తిరుపతయ్య, రాగిపిండి హరినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

7_7.qxd 2/10/2026 12:29 AM Page 1



## తుది శ్వాస వరకు సిపిఎం పార్టీలోనే కొనసాగిన ధన్యజీవి ఏనుగుల పుల్లయ్య

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య**



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

నమ్ముకున్న సిద్ధాంతం కోసం వామపక్ష ఉద్యమంలో చేరి తుది శ్వాస వరకు సిపిఎం పార్టీలోనే కొనసాగిన ధన్యజీవి ఏనుగుల పుల్లయ్య అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య పేర్కొన్నారు. మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్లో గల సిపిఎం నేత కామ్రేడ్ ఏనుగుల పుల్లయ్య విగ్రహం వద్ద సోమవారం జరిగిన ఆయన 17 వర్ధంతి సభలో సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే వ్యక్తిగా పేరున్న ఆయన తన తుదిశ్వాస వరకు ఎర్రజెండ విడవలేదన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల పంపిణీ కోసం పేదలను కూడగట్టి అనేక ఉద్యమాలు చేపట్టారన్నారు. ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకాని వెంకటరమణ మాట్లాడుతూ మార్కాపురం డివిజన్లోనే ప్రజాశక్తి పత్రికలో మొట్టమొదటి విలేఖరిగా ఏనుగుల పుల్లయ్య పనిచేస్తూ, ఆ పత్రిక అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. నిరంతరం కష్టజీవుల సమస్యలను పరిష్కరించే పనిలో నిమగ్నమయ్యేవారన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ రిక్షా యూనియన్, ముఠా వర్కర్స్ యూనియన్, పలకల ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్, పోస్టల్, ఎల్ఐసి, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, విఆర్ఏ, మున్సిపల్, ఉపాధ్యాయ, అంగన్వాడీ, ఆర్టీసీలో ఎస్‌డబ్ల్యూఎఫ్ వంటి ఉద్యోగ, కార్మిక సంఘాలను నిర్మించి, వారికి సమస్యలు వచ్చినప్పుడు నేనున్నానంటూ ఉద్యమించి పరిష్కరించేవారన్నారు. తనకు వయసు మీద పడినా కళాశాల విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసి, వారితో అనేక కార్యక్రమాలను ముందుండి నడిపించారన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పుల్లయ్య తన ఉద్యోగానికి రాజీనామా చేసిన తర్వాత వచ్చే పెన్షన్ లో కొంతభాగం తన వెంట నడిచిన విద్యార్థుల చదువుల కోసం ఖర్చు చేశారని, మిగిలిన భాగాన్నిపార్టీ కార్యక్రమాల కోసం, యూనియన్ల నిర్వహణ కోసం వెచ్చించేవారన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని ఉద్యమించారన్నారు. మార్కాపురంలోని నాగులవరం రోడ్డులోని రాజ్యలక్ష్మ్మ కాలనీ, కొండారెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ, సుందరయ్య కాలనీలను ఏర్పాటుచేసి వందలాది మందికి ఇళ్ల స్థలాలు ఇప్పిచ్చారన్నారు. అలాగే దోర్నాల పట్టణంలో సుందరయ్య కాలనీలో వందలాది పేదలందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించి అక్కడి ప్రజల ఆదరాభిమానాలు పొందారు. పెద్దారవీడు మండలం తంగిరాలపల్లి గ్రామంలో 300 మంది పేదలకు పొలాలు ఇప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుమ్మ బాలనాగయ్య, ఏనుగుల సురేష్ కుమార్, తురక ఏడుకొండలు, ఒర్సు అడివయ్య, మల్లికార్జున, కాశయ్య, విక్టర్, నాగరాజు, మాజీ కౌన్సిలర్ జవ్వాజి రాజు, జిక్కి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు పి సుబ్బరాయుడు, పోస్టల్ యూనియన్ నాయకులు టి చెన్నకేశవులు, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏనుగుల రవికుమార్, జి ముక్తేశ్వరరావు, మార్కాపురం జిల్లా ప్రజాశక్తి దినపత్రిక ఇన్చార్జ్ వెన్నా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండకు బడ్జెట్లో రూ.2వేల కోట్లు కేటాయించాలి

**- మార్కాపురంలో అఖిలపక్షాల ధర్నా**



**మార్కాపురం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**

శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇచ్చిన హామీ నెరవేరాలంటే 2026-27 రాష్ట్ర బడ్జెట్లో కనీసం రూ.2000 కోట్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వెలిగొండ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటు వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.బడ్జెట్లో తగిన నిధులు కేటాయించినప్పుడే రెండో టన్నెల్ లైనింగ్, ఫీడర్ కెనాల్, రిటైనింగ్ వాల్ పనులు, నిర్వాసితుల ఆర్ ఆర్ ప్యాకేజీ, పునరావాస కాలనీల మౌలిక సదుపాయాలు పూర్తవుతాయని తెలిపారు. నిర్వాసితులకు కనీసం కుటుంబానికి రూ.20 లక్షల ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, 18 ఏళ్ల నిండిన యువతకు కటాఫ్ తొలగించి పునరావాస ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, లోక్‌సత్తా, రైతు సంఘాలు, వెలిగొండ నిర్వాసితుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జీడీపీ-2047 లక్ష్యాలపై కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**మార్కాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

రాష్ట్ర జీడీపీని 2047 నాటికి గణనీయంగా పెంచే దిశగా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. సోమవారం అమరావతి సచివాలయం నుంచిముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్లతో పలు కీలక అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదాయార్జన శాఖల పనితీరు, 10సూత్రాల యాక్షన్ ప్లాన్ అమలు, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్, అలాగే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులపై సీఎం సమీక్షించారు. జిల్లాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం మండలం పాలుట్ల తండాలోని 600గృహాలకు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే యర్రగొండపాలెం నుంచి సుమారు 40కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. మార్కాపురం నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డీఎంహెచ్‌వో టి వాణిశ్రీ, మైనింగ్ ఏడీ పోలిరెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఏడీ జెన్నెమ్మ, విద్యుత్ శాఖ ఈఈ నాగేశ్వరరావు, డ్వామా పీడీ నిర్మలాదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ గిరిధర్ శర్మ



**రాచర్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రాచర్లలోని జిల్లా పరిషత్, కేజీబీవీ, కాల్వపల్లి, రాచర్ల ఎంపీపీఎస్ పాఠశాలలను మండలవిద్యాశాఖ అధికారి వి.గిరిధరశర్మ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యలో వెనుకబడ్డ విద్యార్థుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ముందుకు తీసుకువచ్చేందుకు తీసుకోవాల్సి చర్యల గురించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.జిఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఏ4పరీక్షలు, ఎస్ఎస్‌సి వందరోజుల యాక్షన్ ప్లాన్ విధానాన్ని పరిశీలించారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అధిక మార్కులు ఎలా సాధించాలి అనే విషయం గురించి దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు కోరారు. అన్ని రకాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## యూనిఫైడ్ సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలి



**రాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

కుటుంబ ఆధారిత (యూనిఫైడ్) సర్వేను సిబ్బంది పకడ్బంధీగా నిర్వహించాలని మండల ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రాచర్లలో జరుగుతున్న సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారి పూర్తి సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలని, సర్వే సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఐ.వెంకటేష్, కార్యదర్శి ఎంవి నాయక్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంపై రైతులకు శిక్షణ



**మార్కాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం వద్ద సోమ వారం తర్లుపాడు మరియు మార్కాపురం మండలాలకు చెందిన రైతులకు వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం (రాడ్)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయం, ఉద్యానవన పంటలు, పాడి పరిశ్రమ, తేనెటీగల పెంపకం, వానపాముల పెంపకం వంటి అనుబంధ రంగాల్లో రైతులు పెట్టుబడి సాయంతోపాటు అదనపు ఆదాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాడ్ పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మార్కాపురం, తర్లుపాడు మండలాల్లోని ఎనిమిది గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి రైతుకు ప్రభుత్వం రూ.30వేల వరకు రాయితీ రూపంలో ఆర్థిక సహాయం అందజేస్తుందని వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మార్కాపురం, తర్లుపాడు మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇక నుంచి రైతులకు రెవెన్యూ కష్టాలకు చెక్

**- రైతుల ఇబ్బందులు తొలిగేలా చర్యలు - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడి**

**- లింగసముద్రంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**- అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్యే సూచన**



**లింగసముద్రం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

రైతుల రెవెన్యూ కష్టాలకు ఫుల్‌స్టాప్ పెట్టేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను లింగసముద్రంలో ఆయన సోమవారం రైతులకు పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే కార్యక్రమంలో ఇష్టమొచ్చినట్లు రికార్డులు తయారు చేసి, రైతులందరికి కొత్త సమస్యలు తెచ్చి పెట్టారని విమర్శించారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి రీ సర్వేను హడావుడిగా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను తీర్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. మొదటగా పాసు పుస్తకాలపై జగన్ ఫొటోను తొలగించి, రాజముద్రతో కూడిన పుస్తకాలను ప్రస్తుతం అందిస్తున్నామని చెప్పారు. అలాగే విస్తీర్ణంలో తేడాలు, ఆన్‌లైన్ సమస్యలు, రికార్డులను సరి చేయడం వంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించాలని, అంతకు మించిన సమస్యలను మాత్రమే సబ్ కలెక్టర్ కోర్టుకు వెళ్లేలా చూడాలని అదికారులకు ఎమ్మెల్యే సూచించారు. రెవెన్యూ అధికారులు ప్రస్తుత రీ సర్వే విషయంలో మరింత బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రైతులందరికి న్యాయం చేయాలని, సున్నితమైన సమస్యలను తన దృష్టికి వెంటనే తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ హనుమాయమ్మ, ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు, మండల ఎడ్యుకేషన్ అధికారి కే.మాల్యాద్రి,మండల టీడీపీపార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు అడపా రంగయ్య,వంకాయలపాటి మాల్యాద్రి, బింకం శేషయ్య, జంపాల శివ, పొంకం బ్రహ్మయ్య, అంగులూరి చిన్న కొండయ్య,షేక్ రఫీ, కరిముల్లా, సోంపల్లి మనోహర్‌రెడ్డి,ఉన్నం వీరాస్వామి,రామారావు, బోయిళ్ల కొండపనాయుడు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



**మార్కాపురం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం వెళ్లే శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏలూరి లక్ష్మీ ్మదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. దోర్నాల నుంచి శ్రీశైలం నడకదారిలో ఈ నెల 13 నుంచి 16 వరకు శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో జ్వరం, ఒళ్ళునొప్పులు, అలసట వంటి సాధారణ ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు, మందులు, సలహాలు అందించనున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ శివభక్తుల ఆరోగ్య సేవే శివసేవగా భావించి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## అనుమలవీడు పిహెచ్‌సిలో 24 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు



**రాచర్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అనుమలవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారి ఎస్ భానుకుమార్ రెడ్డి 24మంది గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది రక్త పరీక్షలు చేసి రక్తహీనత ఉన్నవారికి అవసరమైన మందులు,టానిక్‌లు అందించారు. అనంతరం వైద్యాధికారి భానుకుమార్ రెడ్డి మాట్లాడుతూ గర్భవతులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరగాలని అన్నారు. రక్తం పెరిగేందుకు ఆకుకూరలు, కాయకూరలు ఎక్కువగా వాడాలన్నారు. ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వై రంగనాయకులు, ఎం ప్రసాద్, వీర కుమారి, గాయత్రి,షమీం, స్వరూప, సలీమా, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.


## 10 వ తరగతి పరీక్షల్లో అందరూ పాసవ్వాలి - డీఈవో



**కందుకూరు పిబ్రవరి 9,ప్రభాతవార్త**

రానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్టడీ అవర్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు.ప్రతిరోజు స్లిప్ టెస్టులు నిర్వహించి విద్యార్థుల ప్రగతిని అంచనా వేయాలని సూచించారు.మోడల్ పేపర్లను విద్యార్థుల చేత క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.బాలోత్సవ్ పోటీలలో జిల్లా స్థాయిలో బహుమతులు సాధించిన బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు డిఈఓ బహుమతులు అందజేశారు. అనంతరం పలుకూరు హైస్కూల్‌ను డీఈఓ సందర్శించి 10వ తరగతి ప్రీపబ్లిక్ పరీక్షలను, అలాగే ఏఫ్.ఏ4 పరీక్షలను తనిఖీ చేశారు. తదుపరి మహాదేవపురం స్పెషల్ పాఠశాలను సందర్శించి జీఎఫ్ఎల్ఎన్, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. అలాగే పట్టణంలోని మహబూబ్‌నగర్ ఉర్దూ జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్‌లు పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. వారివెంట డీవైఈఓ పీపీ నరసింహారావు, ఎంఈఓలు కె.సుబ్బారెడ్డి, ఎంఎస్ కె శర్మ, సీఆర్పీ రమణారెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి - సీపీఐ



**కందుకూరు పిబ్రవరి 9,ప్రభాతవార్త**

ఈ నెల 12వ తేదీ జరుగు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ, ఏఐటియుసి శ్రామికవర్గానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కోడ్‌లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. సోమవారం పలువురు సీపీఐనేతలు కందుకూరులో సార్వత్రికసమ్మె ఆవశ్యకతను వివరించారు.ఇందులోబాగంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికచట్టాలను కాలరాస్తుందన్నారు.ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేటర్లకు ఊడిగం చేస్తుందన్నారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికచట్టాలను తొలగించడం దారుణమన్నారు..సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి.సురేష్‌బాబు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు రైతు సంఘాలు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి, వై ఆనంద్ మోహన్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో అసంఘటిత శ్రామికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఇందుకోసం కార్మికులు సన్నద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎం లక్ష్మినారాయణ, కె.రాము, పి కోటేశ్వరరావు, బి బాల బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె జయప్రదానికి వినతి



**కురిచేడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు పి.నాగమల్లేశ్వరి కోరారు. ఈ మేరకు సమ్మె నోటీసును కురిచేడు ఎంఈఓకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అనేక మంది మహిళలు కుకింగ్ ఏజెన్సీ నిర్వహిస్తూ కనీస వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ గాని, గ్రాడ్యుటీ గానీ, ఏమి లేకుండా కవట్టి చేతులతో రిటైర్మెంట్ కావాల్సి వస్తుందని అన్నారు. మిడ్‌డే మిల్స్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ ఈనెల జరిగే సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు కురిచేడు మండల గౌరవ అధ్యక్షులు సందు వెంకటేశ్వరరావు, వెంకట రత్తమ్మ, పుల్లలచెరువు వెంకటేశ్వర్లు, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు వైద్యపరీక్షలు చేయించుకోవాలి



**తాళ్లూరు, ఫిబ్రవరి9,ప్రభాతవార్త**

గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రండాక్టర్ కె.మోనిక సూచించారు. తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం (పిఎంఎస్ఎంఏ) కింద గర్భిణులు, బాలింతలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 26మంది గర్భిణీలకు వైద్యపరీక్షల చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సీ హెచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిహెచ్ఈఓ చంద్రశేఖర్,పిహెచ్ ఎన్ రమణమ్మ, హెచ్ వీ సుశీల, శిల్పా,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదవాలి బీవీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు వితరణ





**తాళ్లూరు, ఫిబ్రవరి9,ప్రభాతవార్త**

కష్టపడి చదివితే సులభంగా లక్ష్యం చేరుకోవచ్చని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాదు రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు అన్నారు. సోమవారం మండలంలోని బొద్దికూరపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూచేపల్లి వెంకాయమ్మ,సుబ్బారెడ్డిల (బీవీఎస్ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6నుంచి పదో తరగతి 200 మంది విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. ఇటీవల పదో తరగతి విద్యార్థులకుఆల్ ఇన్ వన్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే శివప్రసాదు రెడ్డికి బ్యాగులు చిరిగిపోయి ఉన్నాయని, కొత్తవి సమకూర్చాలని విద్యార్థులు అయన దృష్టికి తీసుకొచ్చారు.విద్యార్థులకు బీవీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా బ్యాగులు అందిస్తానని హామీ ఇచ్చారు. హామీ మేరకు విద్యార్థులు అందరికి బ్యాగులు అందజేశారు.ఈ సందర్భంగా శివ ప్రసాదు రెడ్డి మాట్లాడుతూ తన తల్లి వెంకాయమ్మ స్వగ్రామానికి, పాఠశాల అభివృద్ధికి తమ కుటుంబం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు.పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచిఫలితాలలో సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో సర్పంచ్ మందా శ్యాంషన్,ఉప సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు పులి ప్రసాదురెడ్డి, నాయకులు పులి రామిరెడ్డి,ముచ్చుమూరి బ్రహ్మారెడ్డి, సంగన యోగిరెడ్డి, పులిబ్రహ్మారెడ్డి,చిన్న ఓబుల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి. సుబ్బారావు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్. అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అప్రమత్తంగా ఉండాలి



**పొన్నలూరు ,ఫిబ్రవరి 9 ,ప్రభాతవార్త**

ప్రస్తుత పరిస్థితులలో మహిళలు, పిల్లలు సమాజంలో అప్రమత్తంగా ఉండాలని పొన్నలూరు ఎస్.ఐ పి.సత్యనారాయణ మహిళలకు సూచించారు. మండలంలోని ముత్తరాసుపాలెం వద్ద మంగళవారం మహిళలు, మైనర్ బాలికల పై జరుగుతున్న నేరాలపై మహిళలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం మహిళలు,పిల్లలు,విద్యార్థులపై అధికంగా ఉందని అందులో చూస్తున్న విషయాలపై వారు ఆకర్షితులవుతున్నారన్నారు.వాటిలో చూస్తున్న వాటిలో మంచి విషయాలనే ప్రతి ఒక్కరూ తీసుకోవాలని చెడు విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటివల్ల ఎదురయ్యే సమస్యలను వివరించారు. ముఖ్యంగా మహిళలు సమాజంలో జాగ్రత్తగా ఉండాలని, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎటువంటి అనుమానం వచ్చినా కుటుంబ సభ్యులకు , పోలీసులకు ముందస్తుగా తెలియజేసి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## మార్కాపురం జిజిహెచ్‌లో వైద్య సేవలు కుప్పకూలాయి

**- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆందోళన**

**- జిల్లా కలెక్టరేట్ గ్రీవిన్స్ సెల్‌లో వినతిపత్రం సమర్పణ**

**- వైద్యులు, నర్సులు, సిబ్బంది కొరతతో ఆస్పత్రి నిర్వీర్యం**



**మార్కాపురం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పడిన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జి.జి.హెచ్)లో పూర్తి స్థాయి వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని మాజీ ఎమ్మెల్యే,వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గసమన్వయకర్త అన్నా రాంబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పబ్లిక్ గ్రీవిన్స్ సెల్ కార్యక్రమంలో ఆయన సంబంధిత అధికారికి వినతిపత్రం సమర్పించారు. జి.జి.హెచ్‌ను అప్‌గ్రేడేషన్ ద్వారా 100 పడకల ఆస్పత్రి నుంచి 350 పడకల ఆసుపత్రిగా విస్తరించినప్పటికీ, అవసరమైన వైద్యులు, సిబ్బంది నియామకం జరగకపోవడం వల్ల ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 75మంది వైద్య నిపుణులు, మొత్తం 498మంది సిబ్బంది సేవలందించగా, ప్రస్తుతం కేవలం 15మంది వైద్య నిపుణులు మాత్రమే ఉండటం బాధాకరమన్నారు. గతంలో రోజుకు 700 నుంచి 800 మంది వరకు ఔట్‌పేషెంట్లు, సుమారు 100మంది ఇన్‌పేషెంట్లు చికిత్స పొందేవారని, ప్రస్తుతం ఔట్‌పేషెంట్లు 250మందికి, ఇన్‌పేషెంట్లు 20 నుంచి 30 మందికి పరిమితం కావడం ఆందోళనకరమని తెలిపారు. దీనికి ప్రధాన కారణం వైద్యులు, స్టాఫ్ నర్సులు, వైద్యేతర సిబ్బంది కొరతేనని అన్నారు. ప్రత్యేకంగా చికిత్సలకు కీలకమైన 53మంది స్టాఫ్ నర్సులను బదిలీ చేయడం వల్ల ఆస్పత్రి మూతపడే పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మార్కాపురం జి.జి.హెచ్‌లో అవసరమైన వైద్య నిపుణులు, నర్సులు, సిబ్బందిని తక్షణమే నియమించి ప్రజలకు పూర్తిస్థాయి, మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నా రాంబాబు డిమాండ్ చేశారు.

## వైకాపా నుంచి 15 కుటుంబాలు టీడీపీలో చేరిక



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో కాట్రగుంట, గొట్లగట్టు గ్రామాలకు చెందిన 15 కుటుంబాలు వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం గొట్లగట్టులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని వైకాపా నుండి టీడీపీలో చేరిన వారిని పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురంను జిల్లాగా ఏర్పాటు చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తవుతుందన్నారు.ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పాలన, మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి టీడీపీలో చేరుతున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో కాట్రగుంటకు చెందిన పెండెం కిష్టయ్య,కుర్ర యోగయ్య,పెండెం చిన్న కొండయ్య,పెండెం బాల చంద్రుడు, గుండూరి చిన్నబ్రహ్మయ్య,గొంగటి జైరావు,పెండెం శ్రీను,జల్దిబాబు, చుక్క పెద్ద కాశయ్య, ఊస వీరాంజనేయులు, మోర శ్రీనివాసరెడ్డి తదితర కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, వెలుగొండ ఆలయ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, నాయకులు పరిటాల సుబ్బయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు వేముల శ్రీను, పొదిలి తిరుపతయ్య, మాజీ సర్పంచ్ పొదిలి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల కన్వీనర్ అంకాల రోశయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్ర జన్మదినం సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో సేవా కార్యక్రమం

### - ఉపాధ్యాయులకు కుర్చీలు అందజేసిన టీడీపీ నాయకులు



**కనిగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి టౌన్ 7వ వార్డు, కొత్తూరు వార్డు అధ్యక్షులు పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి పాఠశాలకు అవసరమైన కుర్చీలను అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, ఉండేలా శ్రీనివాసరెడ్డి, తమ్మినేని సురేంద్ర, షేక్ నిజాముద్దిన్, చిలకపాటి లక్ష్మయ్య, కొబ్బరిబోండాల సుబ్బారావు, నీలిశెట్టి అంజి నాయుడు, నాగ పాతూరు, షేక్ జిలాని, బేరి రాజమోహన్‌రెడ్డి, షేక్ ఆరిఫ్, వక్కపూబాలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తమ విద్యావసరాలను గుర్తించి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నంలో అనురాగం... స్నేహహస్తం సంతృప్తి



**కనిగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో స్ఫూర్తిదాయకమైన ఉచిత భోజన వసతి కార్యక్రమం జరిగింది. మానవతా మూర్తులైన ట్రస్టు సభ్యులు ప్రేమతో వండిన భోజనాన్ని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు,వారి బంధువులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, నిరాశ్రయులు, మతిస్థిమితం లేని వృద్ధులు వంటి వందల మందికి అందజేశారు. ట్రస్టు అధ్యక్షుడు సుధీర్‌బాబు మాట్లాడుతూ ఆకలిని తీర్చడం అనేది కేవలం సేవ కాదు, అది మనసు నుండి వచ్చే మానవత్వం. ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే రోగులు, పేద ప్రజలకు మా వంతు సహాయం అందించడం ఆనందంగా ఉంది. ఇది కర్తవ్యమేగాక, ఆత్మసంతృప్తినిచ్చే పుణ్యకార్యం అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, శంకర్ స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్, కిషోర్‌బాబు, మెర్లిన్, ఇతర సేవా స్ఫూర్తిగల సభ్యులు పాల్గొని భోజనం పంపిణీ చేశారు. ప్రతి పళ్లెంలో కనిపించిన ప్రేమ, ప్రతి చిరునవ్వులో ప్రతిబింబించిన సంతృప్తి ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తెచ్చింది.

## కనిగిరి మాజీ సైనికుల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**కనిగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గంలోని మాజీ సైనికుల నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక సోమవారం కనిగిరి పట్టణంలోని స్థానిక రోటరీ క్లబ్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాజీ సైనికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా వింగ్ కమాండర్ కొండలరావు, ఉపాధ్యక్షుడిగా కే.వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శులుగా ఓ.సత్యనారాయణ, జి.ప్రతాపరెడ్డి, కోశాధికారిగా చెన్నకేశవులు, కో-ఆర్డినేటర్ సభ్యుడిగా ఆర్.రమేష్, సాంస్కృతిక సభ్యుడిగా కోమటిగుండ్ల బాబురావు ఎన్నికయ్యారు. అలాగే ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులుగా బి.కొండలరావు, ఆనందరావు, జి.సుదర్శన్, పీవీఆర్ రెడ్డి తదితరులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వింగ్ సీడీఆర్ కొండలరావు మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలకు తెగించి సేవలందించిన మాజీ సైనికులు, వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ ఫలాలు సకాలంలో అందేలా కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ ఉగ్ర



**పామూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం పామూరు మండలంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు అలాగే ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రతి కార్యకర్తకి, నాయకులకు, మహిళా కార్యకర్తలకు, నా అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**అద్దంకి , ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**
దేశవ్యాప్తంగా ఈనెల 12న ఆల్ ఇండియా కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా సమ్మె నిర్వహించడం జరుగుతుందనిఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ తంగిరాల వెంకటేశ్వర్లు పిలిపునిచ్చారు. సోమవారం మున్సిపల్ వర్కర్స్ మస్టర్ పాయింట్ గేటు మీటింగ్‌లో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ బిల్లు పేరుతో కార్మికులను నట్టేట ముంచే విధంగా చర్యలు చేపడుతుందని ఈ చర్యలను ఖండిస్తూ ఈ నెల 12 జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికులతో పాటు గ్రామపంచాయతీ భవన నిర్మాణ కార్మికులు ముఠా కార్మికులు తోపుడు బండ్ల వ్యాపార కార్మికులు వ్యాపార దుకాణాల్లో పనిచేసే కార్మికులు అన్ని కార్మిక వర్గాలు ఈ సమ్మెలో పాల్గొని కార్మికుల హక్కులను కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పెనుబాక ఆదాం అద్దంకి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఉసురుపాటి శామ్యూల్ కే నాగేశ్వరరావు, బత్తుల వీరయ్య, దాసరి అలివేలమ్మ, ఎం అంజమ్మ, బి కృష్ణ,ఎ.సుబ్బారావు, ఇంజనీర్ విభాగం సభ్యులు మున్నంగి కోటేశ్వరరావు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## వూట్ల సుబ్బారావు పెద్దకర్మకు హాజరై కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ అశోక్ కుమార్



**సంతమాగులూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**
మండలంలోని కుందుర్రు గ్రామంలో సంతమాగులూరు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ వూట్ల నాగేశ్వరరావు తండ్రి వూట్ల సుబ్బారావు పెద్దకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వూట్ల సుబ్బారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కరణం వెంకటేష్, బాచిన చెంచు గరటయ్య, కృష్ణ చైతన్యలు కూడా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన తండ్రి సుబ్బారావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు, మండల పార్టీ కన్వీనర్లు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మాలకొండయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన గంగసాని



**పామూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
పామూరు మండలం కోడిగుంపల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త కొడవటికంటి మాలకొండయ్య (55) ఈ మధ్య కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ నిన్న చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న పామూరు మండలం వైఎస్సార్సీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయం చేశారు.వారితో పాటు రమణయ్య, మాధవ, భీమవరపు మాల్యాద్రి, బ్రింగి వెంకటేశ్వర్లు, కే.రత్తయ్య,ఎస్.ఆనందరావు,కే.యేసు,ఏలియా,కే.యాకోబు,దానియేలు,కే.చిన్న, కే.రత్తయ్య, కే.ఆశీర్వాదం, ఎస్.సుమన్, సురేష్, రమేష్, రాజేష్ బాబు, ఎస్.వర్ధయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన తవ్వా సాగర్‌రెడ్డి



**పామూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
చెన్నైలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం రేగిచెట్లపల్లి వైసీపీ యువ నాయకులు తవ్వా సాగర్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ యువ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి కలవడం జరిగింది.

## బాలోత్సవంలో పోటీల్లో శ్రీ విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ



**సింగరాయకొండ, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**
జిల్లాస్థాయి బాలోత్సవంపోటీల్లో సింగరాయకొండ శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి పలు విభాగాల్లో ఫస్ట్,సెకండ్,థర్డ్ స్థానాల్లో విజయం సాధించారు. విజేతలకు ఆదివారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు సర్టిఫికెట్లు, మెమెంటోలను అందజేశారు.సోమవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు విద్యార్థులను అభినందించారు. వక్తృత్వంలో షేక్ మాహియా, డ్రాయింగ్ (జూనియర్) లో లోకేష్, ఎస్సే రైటింగ్ (ఉర్దూ) లో షేక్ సుమియా, అగ్రికల్చర్ ఇన్నోవేషన్స్ లో టీ. లితిక్ ఫస్ట్ ప్లేస్ సాధించారు. ఎలక్యూషన్ (తెలుగు) లో జి.మమత, (ఇంగ్లీష్) లో ఏ.వి. భార్గవి, విచిత్ర వేషధారణలో షేక్ జాకీయా సెకండ్ ప్లేస్ సాధించారు. ఏకపాత్రాభినయంలో బి. యామిని, ఫోక్ డాన్స్ (జూనియర్)లో థర్డ్ ప్లేస్ సాధించారు.మొత్తం పది మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. హెడ్‌మాస్టర్ సైకం శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్ర జన్మదినానికి ప్రత్యేక ప్లెక్సీలు

### - కనిగిరి ప్రజలను ఆలోచింపజేసిన సందేశాలు



**కనిగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
కనిగిరి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం కనిగిరి పట్టణ పురవీధుల్లో ఏర్పాటు చేసిన ప్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యారవ రమాదేవి- శ్రీనివాసులు దంపతులు ఏర్పాటు చేసిన ఈ ప్లెక్సీల్లో, కేవలం జన్మదిన శుభాకాంక్షలకే పరిమితం కాకుండా, ఉగ్ర ప్రజాసేవ, నాయకత్వ లక్షణాలు, నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన చూపిన శ్రద్ధను ప్రతిబింబించే సందేశాలు పొందుపరిచారు. ప్లెక్సీల్లో ఉపయోగించిన భావవంతమైన పదాలు, ప్రజలను తాకేలా రూపొందించిన కంటెంట్ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా వెళ్లే ప్రజలు ఆ ప్లెక్సీల వద్ద ఆగి, అందులోని సమాచారాన్ని ఆసక్తిగా చదువుతూ బాగుంది, ఆలోచింపచేసే విధంగా ఉంది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రత్యేకంగా ఉగ్ర నాయకత్వం, ప్రజలతో ఆయనకున్న అనుబంధం, సేవా దృక్పథాన్ని ప్రతిబింబించే అంశాలు ప్లెక్సీలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. సాధారణంగా కనిపించే శుభాకాంక్షల ప్లెక్సీలకు భిన్నంగా, సందేశాత్మకంగా రూపొందించడంతో ఈ ప్లెక్సీలు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఉగ్ర జన్మదినాన్ని పురస్కరించుకుని కనిగిరి పట్టణంలో నెలకొన్న ఈ ప్లెక్సీ సందడి, సేవా కార్యక్రమాలు ప్రజల్లో ఆయన పట్ల ఉన్న అభిమానాన్ని మరోసారి చాటిందని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

## విజ్ఞాన యాత్రలో ఉద్యాన రైతులకు ఆధునిక సాగు పద్దతులపై ప్రత్యేక శిక్షణ

### - కనిగిరి ఉద్యానవన శాఖ అధికారి పి.విష్ణు ప్రియ



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ఉద్యాన రైతుల ఆదాయం పెంపును లక్ష్యంగా పెట్టుకుని ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక విజ్ఞాన యాత్రను నిర్వహించడం జరిగిందని కనిగిరి ఉద్యానవన శాఖ అధికారి పి.విష్ణు ప్రియ తెలిపారు. మార్కాపురం జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులను అనంతపురం జిల్లాలో ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తున్న ఆదర్శ రైతుల తోటల సందర్శనకు ఫిబ్రవరి6వ తేదీ నుండి 8వ తేదీ వరకు తీసుకెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ యాత్రలో భాగంగా రైతులకు క్షేత్ర స్థాయిలోనే ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కళ్యాణదుర్గం మండలం చాపిలి గ్రామంలోని రైతు పాతిరెడ్డి తోటను క్షేత్ర సందర్శనం చేపట్టడం జరిగిందని, అక్కడ రైతు పండిస్తున్న దానిమ్మ, బత్తాయి కూరగాయల పంటలను రైతులు వీక్షించారని, ఆ రైతు దానిమ్మ పంటలో రైతు తీసుకుంటున్న మెలుకువలు, నాణ్యమైన యాజమాన్య పద్ధతుల గురించి దానిమ్మలో తెగుళ్ల యాజమాన్యం ముఖ్యంగా బ్లైట్ అలాగే విల్ట్ యాజమాన్యం గురించి రైతులు తెలుసుకోవడం జరిగిందని ఆమె తెలియజేశారు. అలాగే కళ్యాణ దుర్గంలోని కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారని, అక్కడ కృషి విజ్ఞాన కేంద్రంలో చేస్తున్న పరిశోధనల గురించి, వివిధ ఉద్యాన పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులను రైతులు తెలుసుకోవడం జరిగిందని, అదే విధంగా బెస్తరపల్లి గ్రామంలో రాఘవేంద్ర తోటలో పండిస్తున్న దానిమ్మ పంటలో ఇంప్రూవ్డ్ రకం శరత్ కింగ్ ను సందర్శించడం జరిగిందని, ఈ విజ్ఞాన యాత్రలో భాగంగా రైతు వెంకటరమణ పండిస్తున్న అవకాడో అలాగే డ్రాగన్ ఫ్రూట్ తోటలను రైతులు సందర్శించి అవకాడో పంట గురించి నేల, మొక్కల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులను అలాగే తక్కువ నీటితో కార్బుజ పంట పెంపకం గురించి రైతులు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామంలో ఉద్యాన పరిశోధన స్థానంను సందర్శించడం జరిగిందని తెలియజేశారు. అక్కడ ఉద్యాన పంటలలో చేస్తున్న పరిశోధనల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. చింత, దానిమ్మ, సీతాఫలం, అంజూరలోని మేలైన రకాలని వాటిలో మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియజేశారు. ఈ విజ్ఞాన యాత్ర వలన మన ప్రాంతంలో రైతులు దానిమ్మ పంటలో తెగుళ్ల యాజమాన్యం తెలుసుకోవడం వలన దానిమ్మలో ముఖ్యమైన సమస్య అయిన విల్ట్ , బ్లైట్ సమస్యను నివారించడంపై రైతులకు అవగాహన కల్పించడం అలాగే కొత్త ఉద్యాన పంటలను పండించడానికి ఆసక్తి చూపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వీహెచ్‌ఏ నాగాజు, ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వేములపాడు బస్టాండ్ నుండి మహమ్మదాపురం హైస్కూల్ వరకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో రూ. 49 లక్షలతో సీసీ రోడ్డు పనులను తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు చీకటి వెంకట సుబ్బయ్య, మండల యూనిట్ ఇన్‌చార్జి దేవిరెడ్డి రాజారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, వేములపాడు గ్రామ సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, కోతుల సుబ్బారావు, గుంటకల చెన్నయ్య, హనుమంతు, రాయ వెంకటరెడ్డి, పేరూరి కాశయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలు కల్పించలేదని శ్రీశైలంలో శివస్వాముల ఆందోళన - పోలీసుల లాఠీచార్జ్





**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో శివరాత్రి ఉత్సవాల నడుమ శివదీక్ష పరుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది.స్పర్శ దర్శనానికి అనుమతించక పోవడం, దర్శన క్యూలైన్ల వద్ద తాగునీటి సౌకర్యం కల్పించలేదని ఆరోపిస్తూ సోమవారం శివ స్వాములు నిరసనకు దిగారు.దూర ప్రాంతాల నుండి కాలినడకన వచ్చిన భక్తులు, స్వాములు గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి కూడా దర్శనం దక్కకపోవడం ఎండ తీవ్రతకు తోడు తాగునీరు లేక బీపీ, షుగర్ ఉన్న భక్తులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. నిరసన క్రమం తీవ్రరూపం దాల్చడంతో పరిస్థితిని అదుపులోకితెచ్చేందుకుపోలీసులు జోక్యంచేసుకున్నారు. అయితే భక్తులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీచార్జికి దిగినట్లు తెలుస్తుంది. శివస్వాములు ఆలయ అధికారులపై నిరసనలు తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఆలయ అధికారులపై కుట్ర జరుగుతుందని కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.

## క్రికెట్‌టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కందుకూరు పిబ్రవరి 9,ప్రభాతవార్త**
కందుకూరు పట్టణంలో సోమవారం రాష్ట్రస్థాయి కెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.బాలుర హైస్కూల్ ఆవరణలో జరిగాయి.సభ ప్రారంభంలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కానిస్టేబుల్ షేక్ సాజిద్‌కి ఘన నివాళులు అర్పించారు.తదుపరి ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుకు రావాలన్నారు.కందుకూరులో క్రీడాకారుల అవసరాలను దృష్ట్యా తన సొంత నిధులుతో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తానన్నారు.మంత్రి నారా లోకేష్ రాబోయే జన్మదినం లోపు ఈ కార్యక్రమం పూర్తిచేస్తానన్నారు.ఇలాంటి రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు యువ ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 24జట్లు ఇందులో పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో రేశిలి టోర్నమెంట్ కమిటీ నిర్వాహకులు షేక్ జలీల్, షేక్ రియాజ్, కె.చిరంజీవి, షేక్ మస్తాన్ వలి, షేక్ నాయబ్ రసూల్, నాగరాజు, సయ్యద్ తాసిన్ క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శివుని కృపకు మోక్ష మార్గానికి ప్రతీక కైలాస ద్వారం



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో ఉన్న కైలాస ద్వారంకు అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక పౌరాణిక ప్రాధాన్యత ఉంది.

**కైలాస ద్వారం ప్రత్యేకత :**
కైలాస పర్వతానికి ప్రతీక. కైలాస ద్వారము పరమేశ్వరుడు నివసించే కైలాస పర్వతానికి ప్రతిరూపంగా భావిస్తారు. అందుకే శ్రీశైలాన్ని భూలోక కైలాసంగా పిలుస్తారు.

**ఉత్తరాభిముఖద్వారం :**
శ్రీశైల మల్లిఖార్జున స్వామి ఆలయంలోని నాలుగు ద్వారాలలో కైలాస ద్వారం ఉత్తర దిశగా ఉంటుంది. ఉత్తర దిశను దేవతల దిశగా శాస్త్రాలు చెబుతాయి.

**ప్రత్యేక రోజుల్లో మాత్రమే దర్శనం :**
సాధారణ రోజుల్లో ఈ ద్వారం మూసి ఉంటుంది. మహాశివరాత్రి, కార్తీక మాస ముఖ దినాల్లో, కొన్ని విశేష పర్వదినాలలో మాత్రమే ఈ ద్వారం తెరుస్తారు. ఆ సమయంలో దర్శనం చేసుకుంటే జన్మజన్మల పాపం నశిస్తాయని వేదాలు ఘోషిస్తున్నాయి.

**మోక్ష ద్వారంగా విశ్వాసం :**
కైలాస ద్వారం గుండా స్వామిని దర్శిస్తే మోక్ష ప్రాప్తి కలిగిస్తుందనే అపార విశ్వాసం ఉంది. అందుకే ఈ ద్వారం తెరిచే వేళ భక్తులు వేల సంఖ్యలో తరలి వస్తారు.

**ఆది శంకరాచార్యులతో అనుబంధం :**
ఆదిశంకరాచార్యులు ఈ ద్వారం ద్వారా ప్రవేశించి తపస్సు చేసి శైవ సిద్ధాంతాన్ని ప్రతిష్టించారని పురాణాలు చెబుతున్నాయి.

**నల్లమల అరణ్యం మౌనం- దివ్యానుభూతి :**
కైలాస ద్వారా వద్ద నల్లమల అడవులు నిశ్శబ్దం గాలిలోవినిపించే ఓంకార ధ్వని భక్తులకు అపూర్వ అనుభూతిని కలిగిస్తుంది. కైలాస ద్వారం కేవలం ప్రవేశ ద్వారం కాదు అది శివుని కృపకు, మోక్ష మార్గానికి ప్రతీక.

## శ్రీశైలం అడవుల్లో ప్లాస్టిక్ నిషేధం

### - దోర్నాల ఫారెస్టు చెక్ పోస్టు వద్ద కఠిన తనిఖీలు





**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
భూలోక కైలాసంగా ప్రసిద్ధిగాంచిన శ్రీశైలానికి తరలి వెళ్తున్న భక్తులు అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా అటవీశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నల్లమల అరణ్యంలో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా దోర్నాల ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద అటవీ సిబ్బంది వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లే భక్తుల వాహనాల్లో ఉన్న ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, ఇతర నిషేధిత వస్తువులు గుర్తించి తొలగిస్తున్నారు. ప్లాస్టిక్ వాడడం వల్ల అటవీ సంపద, వన్య ప్రాణులకు జరిగే ప్రమాదాలపై భక్తులకు అవగాహన కల్పిస్తూ పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్లాస్టిక్ లేకుండా ప్రయాణం చేయాలని, ప్రత్యామ్నాయ గుడ్డ సంచులు,స్టీల్ లేదా గ్లాస్ బాటిళ్లు వినియోగించాలని భక్తులకు సూచనలు ఇస్తున్నారు. ఈ చర్యల వల్ల నల్లమల అడవులు పరిశుభ్రంగా ఉండటంతో పాటు భక్తుల్లో పర్యావరణంపై బాధ్యతాయుతమైన దృక్పథం పెరుగుతుందని అధికారులు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు కూడా అటవీశాఖ తీసుకుంటున్న ఈ చర్యలకు సహకరించి పవిత్ర అరణ్యాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈనెల 14,15,16వ తేదీలలో ఫారెస్టు చెక్ పోస్టు నుండి వాహనాలను ఉచితంగా పంపడం జరుగుతుందని, ఫారెస్టు రేంజ్ అధికారి హరి తెలిపారు.

## ప్రత్యేక విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు



**వేటపాలెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విద్యుత్ వినియోగదారుల సమసల్య పరిష్కార వేదిక విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం, అవగాహన కొరకు విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సును 12-02-26 గురువారం చీరాలలోని ఎస్‌జే రంగనాయకులు బాపనమ్మ గార్ల కళ్యాణ మండపం నందు ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మాజీ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి, సీజీఆర్‌ఎఫ్ విజయవాడ చైర్‌పర్సన్ ఎన్.విక్టర్ ఇమ్మానియేల్ పాల్గొననున్నారు. ఈ సదస్సులో విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, హైస్పీడ్ రీడింగ్, పాత బిల్లులు తదితర అంశాలపై నేరుగా అధికారులతో చర్చించి పరిష్కారం పొందవచ్చునని చీరాల డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జాన్ థామస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం




**వేటపాలెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
2026-27 విద్యా సంవత్సరానికి గాను మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన గురుకుల పాఠశాలలో 5,6,7,8 తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వేటపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,చివరి తేదీ 04-03-2026 అని తెలిపారు.జిల్లా స్థాయిలో నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రవేశం కల్పించబడుతుందన్నారు. ఐదవ తరగతికి సంబంధించి మొత్తం ఆరు గురుకుల పాఠశాలలో ఖాళీల మొత్తం 380 ఉండగా 6,7,8 తరగతుల్లో బ్యాక్‌లాగ్ గ్రూపుకు సంబంధించి మొత్తం 260 సీట్లు ఉన్నట్లు తెలియజేశారు. మహాత్మాజ్యోతిరావు పూలే వెనుకబడిన గురుకుల పాఠశాలలో హాస్టల్, భోజనం తదితర సౌకర్యాలు ఉచితంగా కల్పించబడతాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9618880036 నంబర్‌ను సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

### - జిల్లా పోలీసులు మీ కోసం కార్యక్రమానికి విశేష స్పందన

### - 32 ఫిర్యాదుల స్వీకరణ... బాధితులకు భరోసా ఇచ్చిన అధికారులు




**మార్కాపురం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**
ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలనే లక్ష్యంతో మార్కాపురం జిల్లా పోలీసులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీ కోసం (పబ్లిక్ గ్రీవన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ యు నాగరాజుతోపాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 32 ఫిర్యాదులను స్వీకరించారు.

**ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ - సత్వర చర్యలకు ఆదేశాలు :**
ఫిర్యాదీదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన అధికారులు వారి సమస్యలను సవివరంగా తెలుసుకుని, ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందిస్తామని భరోసా కల్పించారు.అందిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్లు, సర్కిల్ మరియు సబ్‌డివిజన్ అధికారులకు బదిలీ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నడవలేని స్థితిలో ఉన్న బాధితులకు పోలీస్ సిబ్బంది ప్రత్యేక సహాయం అందించి,వారు స్వేచ్ఛగా తమ సమస్యలను తెలియజేసేలా శ్రద్ధ వహించారు.ఈ కార్యక్రమంలో భూ వివాదాలు,ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, భార్యాభర్తల మధ్య వివాదాలు తదితర అంశాలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ లేదా సబ్‌డివిజన్ కార్యాలయాల్లో కూడా ఫిర్యాదులు అందజేయవచ్చుని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సీఐ సుబ్బారావు, త్రిపురాంతకం సీఐ అస్సాం, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలవకూరు గ్రామ వైసిపి అధ్యక్షునిగా పోతిరెడ్డి



**అద్దంకి , ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**
మండలంలోని కలవకూరు గ్రామ వైసిపి అధ్యక్షునిగా పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిని గ్రామపార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకొంది.గ్రామంలోని పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమావేశం నిర్వహించి,గ్రామ వైసిపి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మండలపార్టీ అధ్యక్షులు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డితోపాటు పలువురు గ్రామ నేతలు హాజరు అయ్యారు.




రాష్ట్ర సచివాలయంలో సోమవారం సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు

## ఆర్టీసి పనితీరుపై సిఎం ప్రశంసలు

విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమీక్షా సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు చేయడం అభినందనీయ అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.

# రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి 'లాజిస్టిక్స్' ఇంజిన్

- అందుకే పిపిపి విధానం అమలు
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు




విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లాజిస్టిక్స్ రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇంజిన్‌గా మార్చేందుకు సాంకేతికత, మౌలిక వసతులు, ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యాల సమన్వయంతో ముందుకు సాగుతోందని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అన్నారు. సీఎం చంద్రబాబు,మంత్రుల, అధికారుల సమావేశం ఈ విషయాన్ని కృష్ణబాబు వివరిస్తూనిర్మాణం, రవాణా, పోర్టులు, విమానాశ్రయాలు మరియు మార్కెట్ల మధ్య సమగ్ర అనుసంధానం ద్వారా రాష్ట్రం త్వరలోనే "ఈస్టర్న్ గేట్‌వే ఆఫ్ గ్లోబల్ లాజిస్టిక్స్"గా అవతరించనుంది. రాష్ట్రాన్ని దేశంలోనే తక్కువ లాజిస్టిక్స్ ఖర్చుతో గ్లోబల్ ప్రమాణాల స్థాయికి తీసుకెళ్లే దృష్టితో సమగ్ర ప్రణాళికను రూపొందించడం జరిగింది. రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, అంతర్గత జలమార్గాలు పరస్పర అనుసంధానంతో కూడిన సమర్థవంతమైన రవాణా నెట్వర్క్‌ను ఏర్పరచడం ఈ వ్యూహం ప్రధాన లక్ష్యం. దీని ద్వారా సరకు రవాణా వ్యయం తగ్గి, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లకు సరుకులు వేగంగా చేరేలా చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రభుత్వం రూపొందించిన లాజిస్టిక్స్ విజన్ మిషన్ ప్రకారం, అన్ని రవాణా మార్గాలను సమన్వయం చేసి, ఆటోమేటెడ్ సప్లై చెయిన్ వ్యవస్థలు, రియల్ టైమ్ ట్రాకింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పరిశ్రమ పార్కులు మరియు ఎగుమతి ద్వారాల మధ్య కనెక్టివిటీ బలోపేతం చేయడం, గ్రీన్ ప్రాక్టీసులు, టెక్నాలజీ సమన్వయం ద్వారా స్థిరమైన లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్మించడం కూడా ఈ వ్యూహంలో భాగం. మారిటైమ్ పాలసీ 2024 ప్రకారం, నౌకా నిర్మాణం, నిర్వహణ, పోర్టు అభివృద్ధి రంగాలకు ప్రోత్సాహం లభిస్తోంది. రాష్ట్ర లాజిస్టిక్స్ ప్లానింగ్ మరియు మానిటరింగ్ కోసం గిలిశి మరియు ళిగిబిళీ డేటా ఇంటిగ్రేషన్ ద్వారా కృత్రిమ మేధ ఆధారిత నిర్ణయ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా 97 కొనసాగుతున్న, 64 ప్రణాళిక దశలో ఉన్న ప్రాజెక్టులు అమలవుతున్నాయి. మొత్తం 3,358 కిలోమీటర్ల పొడవులో రూ.76,738 కోట్ల వ్యయంతో రహదారి పనులు 2028 నాటికి పూర్తవుతాయి.

2025-26 ఆర్థిక సంవత్సరంలో 1,424 కి.మీ. పనులు పూర్తి చేయడం లక్ష్యం. జిల్లాల వారీగా భూసేకరణ ప్రక్రియను 100 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అదనంగా, 12 హై ట్రాఫిక్ రోడ్లను శిశి మోడల్‌లో 7,781 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.

రైల్వే కనెక్టివిటీలో భాగంగా 652 ప్రాజెక్టులు ప్రగతిలోను, 48 ప్రణాళిక దశలో ఉన్నాయి. మొత్తం 7,953 కి.మీ పొడవులో రూ.3.21 లక్షల కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. 2026-29 మధ్య దశలవారీగా కొత్త రైల్వే లైన్లు ప్రారంభించబడతాయి. అన్ని జిల్లాల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు 2028 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

విమాన రవాణా రంగంలో 6 ఆపరేషనల్ ఎయిర్‌పోర్టులు, 1 ప్రభుత్వ (కర్నూల్), 1 ప్రైవేట్ (పుట్టపర్తి) విమానాశ్రయాలు ఉన్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 96.8శాతం పూర్తయ్యాయి, జూన్ 2026లో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అదనంగా 9 గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు అభివృద్ధి దశలో ఉన్నాయి. 2024-25లో రాష్ట్రం 57.5 లక్షల దేశీయ ప్రయాణికులు, 1.5 లక్షల అంతర్జాతీయ ప్రయాణికులను నిర్వహించింది. అలాగే కర్నూల్, రాజమండ్రి విమానాశ్రయాల్లో ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లు ప్రారంభమవుతున్నాయి. ఏవియేషన్ పాలసీ 2026 ఆమోద దశలో ఉంది.

మారిటైమ్ కనెక్టివిటీలో భాగంగా మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే వంటి ప్రధాన పోర్టులు అభివృద్ధి దశలో ఉన్నాయి. మొత్తం రూ.13,901 కోట్ల వ్యయంతో 2026-28 మధ్య ఈ పోర్టులు పూర్తి కానున్నాయి. అలాగే జువ్వలదిన్నె, నీజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల పనులు 84శాతం పురోగతితో 2026 మార్చిలో పూర్తి అవుతాయి. రెండవ దశలో బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, వాడరేవు, బియ్యపుతిప్ప హార్బర్లకు రూ.1,585 కోట్ల వ్యయం ప్రతిపాదించబడింది.

రాష్ట్రం డిజిటల్ లాజిస్టిక్స్ వ్యవస్థ వైపు దూసుకెళ్తోంది. లాజిస్టిక్స్ ఇంటెలిజెన్స్ డ్యాష్‌బోర్డ్ (ఐఎల్‌డి), ద్విభాషా (తెలుగు-ఇంగ్లీష్) మొబైల్ యాప్ ద్వారా ట్రక్ బుకింగ్, సరుకు ట్రాకింగ్, ధర లెక్కింపు వంటి సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ట్రాన్సు పోర్టర్లు, రైతులు, వ్యాపారులు, హార్టికల్చర్ అధికారులు, డ్రైవర్లు అందరికీ ఇది ఎంతో ఉపయోగకరం. కమోడిటీ లాజిస్టిక్స్ స్టడీలో బనానా, టమోటా, మామిడి, స్వీట్‌లైమ్, దానిమ్మ పంటల విలువ విశ్లేషణ పూర్తయింది. బనానా ఉత్పత్తి 68.38 లక్ష టన్నులు, మామిడి 72.17 లక్ష టన్నులు కాగా, బనానా ఎగుమతులు రూ.322 కోట్ల ఆదాయం సాధించాయి. ఈ పరిశీలనలో ప్రీకూలింగ్, కోల్డ్ స్టోరేజ్ కొరత, గ్రామీణ రహదారుల దుస్థితి, రిఫర్ ట్రక్కుల కొరత వంటి లోపాలు గుర్తించబడ్డాయి.

# జిఎస్‌డిపిలో ఎపి భేష్

- రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్

విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ ఆర్థిక సర్వే 2025-26 మేరకు స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి)తో సమాంతరంగా స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో ఏపీ మెరుగైన ఫలితాలను కనబరుస్తుందని రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ పవర్ అన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో నిర్వహించిన మంత్రులు, కలెక్టర్ల సమావేశంలోకేంద్రం వర్సెస్ రాష్ట్రం పోలిక అంశాలపై పియూష్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఆర్థిక సర్వే ప్రకారం, భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునరుద్ధరణ దశలోకి ప్రవేశించింది. గత సంవత్సరం (2024-25)లో 6.5 శాతం ఉన్న స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి) వృద్ధి రేటు, ఈ సంవత్సరం 7.4 శాతానికి పెరిగింది. మధ్యకాలిక ఆర్థిక వృద్ధి సామర్థ్యం సుమారు 7శాతంగా అంచనా వేయబడింది. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండి, ఏప్రిల్-డిసెంబర్ 2025 మధ్యకాలంలో రిటైల్ ద్రవ్యోల్బణం కేవలం 1.7 శాతంగా నమోదైంది. ఇది గత దశాబ్దంలో కనిష్ఠ స్థాయి. వ్యవసాయ రంగం 3.1 శాతం, పరిశ్రమ రంగం 7.0శాతం, సేవల రంగం 9.3శాతం వృద్ధి సాధించాయి. పెట్టుబడులు, వినియోగ వ్యయం మరియు బ్యాంకింగ్ రంగ స్థిరత్వం వంటి అంశాలు వృద్ధికి దోహదపడ్డాయి. మొత్తం స్థిర మూలధన నిర్మాణం (జిఎఫ్‌డిసి) జిడిపిలో 30శాతం, బ్యాంకింగ్‌లో నికర ఎన్‌పీఏలు 2.2శాతంకు తగ్గడంతో ఆర్థిక స్థిరత్వం బలపడింది. దేశ ఎగుమతులు (యుఎస్‌డి) 825 బిలియన్లను దాటాయి. మౌలిక సదుపాయాల రంగంలో వేగవంతమైన పురోగతి కనిపిస్తూ, హై స్పీడ్ కారిడార్లు 2014లో 550కిలోమీటర్ల నుండి 2026 నాటికి 5,364 కిలోమీటర్లకు పెరిగాయి. అలాగే భారత గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ ర్యాంక్ 2019లో 66వ స్థానంలో ఉండగా, 2025లో 38వ స్థానానికి మెరుగుపడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ స్థాయిలో స్థూల దేశీయ ఉత్పత్తి పరంగా 8వ స్థానంలో నిలిచింది. 2025-26లో రాష్ట్ర జిడిపి రూ.17,62,357 కోట్లుగా అంచనా వేయబడింది. ఇది గత సంవత్సరం కంటే 10.75 శాతం వృద్ధి. రాష్ట్ర మొత్తం ఆదాయం రూ.1,18,245 కోట్లు కాగా, అందులో స్వంత పన్ను ఆదాయం రూ.1,05,331 కోట్లు. మొత్తం వ్యయం రూ.1,97,950 కోట్లు ఉండగా, ఇందులో ఆదాయ వ్యయం 90 శాతం, మూలధన వ్యయం 10శాతం. రెవెన్యూ లోటు రూ.60,481 కోట్లు, ఫిస్కల్ లోటు రూ.85,269 కోట్లు. రాష్ట్ర అప్పులు 35 శాతం, రాష్ట్ర స్వంత ఆదాయం 7.6 శాతం మాత్రమే ఉన్నాయి. ఇది ఒడిశా (13.3శాతం), ఛత్తీస్‌గఢ్ (12శాతం) కంటే తక్కువగా ఉండడం వల్ల రాష్ట్రం కేంద్ర నిధులపై అధికంగా ఆధారపడుతున్నదని సూచిస్తోంది.

రాష్ట్ర ఆర్థిక దిశ సానుకూలంగా ఉంది. స్థిర ధరలపై జిఎస్‌డిపి వృద్ధి రేటు 9.88 శాతం, ఇది జాతీయ సగటు 7.4శాతం కంటే ఎక్కువ. రంగాల వారీగా వ్యవసాయ అనుబంధ రంగం 10.14శాతం, పరిశ్రమ రంగం 9.15శాతం, సేవల రంగం 10.67శాతం వృద్ధి సాధించాయి. స్థూల రాష్ట్ర ఉత్పతిస్థిర ధరలపై రూ.9,52,261 కోట్లు, ప్రస్తుత ధరలపై రూ.17,62,357 కోట్లు. ప్రతి వ్యక్తి ఆదాయం రూ.2,94,507, ఇది గత సంవత్సరం రూ.2,66,699తో పోలిస్తే 10.43 శాతం వృద్ధి. వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన వృద్ధి నమోదైంది. బియ్యం ఉత్పత్తి 126.68 లక్షమెట్రిక్ టన్నుల నుండి 146.09 లక్ష టన్నులకు (+15.3శాతం), మొక్కజొన్న ఉత్పత్తి 21.76నుండి 29.13 లక్ష టన్నులకు (+18.9శాతం), చేపల ఉత్పత్తి 34.33 నుండి 38.59లక్ష టన్నులకు (+12.4శాతం) పెరిగింది. పరిశ్రమలలో నిర్మాణ రంగం 14.18 శాతం వృద్ధితో ప్రధాన పాత్ర పోషించింది. సేవలరంగంలో వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్ విభాగాలు 10-13 శాతం వృద్ధిని సాధించాయి. జిల్లాల వారీగా విశాఖపట్నం జిల్లా రాష్ట్ర స్థూల జిల్లా ఉత్పత్తిలో 9.1శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలు మరియు జిల్లాల పనితీరును కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు ఆధారంగా పర్యవేక్షిస్తోంది. వీటిలో ఆదాయ వృద్ధి, వ్యయ సామర్థ్యం, ప్రాజెక్టుల అమలు వేగం, ప్రజా సేవల నాణ్యత, పెట్టుబడుల ప్రభావం వంటి ప్రధాన సూచికలు ఉన్నాయి. "స్వర్ణ ఆంధ్ర లక్ష్యం 2030" ప్రకారం, రాష్ట్రం ప్రతి సంవత్సరం 15 శాతం వృద్ధి రేటు, రూ.31.06 లక్షల కోట్ల జిఎస్‌డిపి, ప్రతి వ్యక్తికి రూ.5.15 లక్షల ఆదాయం సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత వృద్ధి ధోరణుల ప్రకారం, 2028-29 నాటికి రూ.27 లక్షల కోట్ల జిఎస్‌డిపి సాధ్యం అవుతుందని అంచనా. కెపిఐఎస్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా రాష్ట్ర పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత, ఫలితాల ఆధారిత నిర్ణయాలు మరింత బలోపేతం అవుతున్నాయన్నారు.

# తిరుమల సమాచారం

## సూర్య, చంద్రప్రభలపై కపిలేశ్వరుడు కటాక్షం



తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శైవాలయం కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు ఉదయం స్వామివారు సూర్యప్రభపై, రాత్రి చంద్రప్రభపై కొలువుదీరి ఆలయ పురవీదుల్లో ఊరేగారు. భక్తులు స్వామివారి వాహనసేవల ముందు హరహరమహాదేవ... శంభో .. శంభో కపిలేశ్వరాయనమ: అనే నినాదాలు చేశారు. సూర్యుడు ప్రభ లోకబంధువైన కోటిసూర్యప్రభూమూర్తి శివదేవునికి వాహనమైంది. మాయామోహాందకారాన్ని తొలగించే సోమస్కంధమూర్తి భక్తులకు సంసారతాపాన్ని తొలగిస్తారు. ఈ వాహనసేవల్లో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## బ్రహ్మముహూర్తంలో కాలినడకన శ్రీవారి దర్శనం పుణ్యఫలం

### - శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవంలో వక్తలు

తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: బ్రహ్మముహూర్తంలో కాలినడకన మెట్లను అధిరోహించి తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం పుణ్యఫలమని వక్తలు తెలిపారు. పూర్వం పురందరదాసు, వ్యాసరాజ యతీశ్వరుడు, తాళ్ళపాక అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి మహానీయులు భక్తిప్రపత్తులతో తిరుమలకొండలను అదిరోహించి స్వామి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని అన్నారు. అటువంటి వారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. సోమవారం వేకువజామున దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో త్రైమాసిక మెట్లోత్సవం వేడుకగా జరిగింది. ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులు పెద్దసంఖ్యలో అలిపిరి మెట్లమార్గంలో పాదాలకు పూజలు చేసి తిరుమలకు వచ్చారు.

## తిరుపతికి చేరిన బండ్ల గణేశ్ సంకల్పయాత్ర

తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయురారోగ్యాలకోసం ఆయనకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ సినీ నిర్మాత బండ్ల గణేశ్ చేపట్టిన సంకల్పయాత్ర సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకుంది. తిరుపతి రూరల్ మంగళం ప్రాంతంలో ఆయనకు టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సిఎం చంద్రబాబు ఆరోగ్యం కాంక్షిస్తూ పార్టీల కతీతంగా తెలంగాణలోని షాద్‌నగర్ నుండి ప్రారంభించిన సంకల్ప పాదయాత్ర 22రోజులు 500 కిలోమీటర్లు సాగిందని తెలిపారు. సాయంత్రం అలిపిరి గరుడవిగ్రహం కూడలి వద్ద బండ్ల గణేశ్‌కు దారిపొడవునా టిడిపి శ్రేణులు స్వాగతం చెప్పారు. రాత్రికి అలిపిరి వద్దనే బసచేసి మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకోనున్న ఆయన విఐపి బ్రేక్‌లో దేవదేవుడ్ని దర్శనం చేసుకోనున్నారు. దారిపొడవునా తనకు సహకరించిన ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా చూసిన పోలీస్ అదికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబుపై వచ్చిన అబాండాలు, ఆరోపణలు, కేసులన్నీ తొలగిపోవాలని ఏడుకొండల స్వామిని ప్రార్థించానని, నా ప్రతి అడుగు గోవింద నామస్మరణతో పూర్తి భక్తిభావంతో సాగిందన్నారు. చంద్రబాబు కష్టాలు తీరాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. ఈ పాదయాత్ర ఇప్పుడు చెల్లించుకున్నానని చెప్పారు.





## లడ్డూ వ్యవహారంలో పాపాలు ఒప్పుకోండి

### - అలిపిరి వద్ద ధార్మిక సంఘాల నిరసన

తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండలస్వామి పవిత్రమైన లడ్డూప్రసాదాలకు కల్తీనెయ్యి వాడిన పాపంలో వైసిపి నేతలు పాపాలు ఒప్పుకోవాలంటూ హిందూ ధార్మికసంఘాలు నినాదాలు చేశాయి. అలిపిరి పాదాల మండపం వద్ద సోమవారం ఉదయం కొబ్బరికాయలు కొట్టి క్షమించు దేవుడా అంటూ వేడుకున్నారు. తిరుమలకు ప్రధానప్రవేశద్వారం అలిపిరి గరుడ విగ్రహం కూడలి వద్ద హిందూ ధార్మికసంఘాలు సోమవారం ఉదయం నిరసనకు దిగారు. వైసిపి హయాంలో లడ్డూల పాపం ప్రాయశ్చిత్తం కోసం క్షమాపణలు చేసుకోవాల్సిందిపోయి అబద్దాలతో మాటలు మాట్లాడుతున్నా రన్నారు. తప్పుచేసిన ద్రోహులను క్షమించరాదని హెచ్చరించాయి. ఏడుకొండల స్వామి లడ్డులను కల్తీచేసిన వైసిపిని ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. స్వామిలడ్డూప్రసాదం కల్తీ పాపం కాదని... మహాపాపమని హిందూ ధార్మికసంఘాలు నిరసన తెలిపాయి. ప్రసాదం కల్తీవెనుక భక్తుల విశ్వాసంపై దాడిచేసినట్లేనని అన్నారు. కుట్రపూరితంగా కల్తీచేసిన పాపంలో వైసిపికి హిందువులే బుద్ధిచెప్పాలన్నారు. కల్తీనెయ్యి వ్యవహారంపై త్వరలోనే రాష్ట్రపతిని కలుస్తామని హిందూ దార్మికసంఘాల ప్రతినిధులు తెలిపారు.

## 15న మొగలిచర్ల దత్తమందిరంలో మహాశివరాత్రి వేడుకలు



తిరుపతి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: అవధూత మొగలిచెర్లలోని దత్తాత్రేయ మందిరంలో ఈనెల 15వతేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు నిర్వహిస్తున్నట్లు మందిరం వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో ప్రత్యేక రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగుతాయి. లింగోద్భవ సమయంలో విశేష అభిషేకాదులు నిర్వహించడం జరుగుతుంది. ఆరాత్రికి భరతనాట్య ప్రదర్శన, భక్తిగీతాలాపనలు, పండరి భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం మొగలచర్ల గ్రామంలోని దత్తాత్రేయ మందరింలో మహాశివరాత్రి ప్రత్యేక రుద్రాభిషేకంలో పాల్గొనదచలని భక్తులు 9908973699, 9182882632, 7207875712 నంబర్లకు సంప్రదించాలని నాగేంద్రప్రసాద్ కోరారు. అంతేగాక పరోక్షంగా కూడా ఈ రుద్రాభిషేకంలో భక్తులు పాల్గొన వచ్చని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 14వతేదీ శనివారం రాత్రికి జరగాల్సిన పల్లకీసేవ రద్దుచేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో దత్తమందిరం భక్తులకు అన్నదానం సదుపాయం కల్పించబడిందన్నారు.




# భక్తులకు ఇక సులభంగా లడ్డూప్రసాదం

- వితరణశాలలో కౌంటర్ల వద్దే డిజిటల్ చెల్లింపులకు సన్నాహాలు
- కియోస్క్ యంత్రాల వద్ద రద్దీతో వినూత్న ఆలోచన

తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలను ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులు సులభంగా అందుకునేందుకు తిరుమల తిరుపతిదేవస్థానం అధికారులు వినూత్న ఆలోచన చేశారు. ఇప్పటివరకు పలు రకాలుగా విధానాలు అమలుచేస్తున్నా భక్తులు లడ్డూలు అందుకునేందుకు వితరణ శాలలోని కౌంటర్ల వద్ద రద్దీ ఎక్కువగానే ఉంటుంది. గత కొంతకాలంగా అమలవుతున్న కియోస్క్‌యంత్రాల ద్వారా డిజిటల్ పేమెంట్ నగదు చెల్లింపులకు రద్దీ పెరగడంతో, కొన్ని సందర్భాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దీనివల్ల భక్తులు ఇక్కడ నిరీక్షించడంతోబాటు కౌంటర్ల వద్ద బారులు తీరి నిలబడుతున్నారు. ఐదు నుండి పదిలడ్డూలు అందుకునేందుకు కూడా ఎక్కువ సమయం నిరీక్షించాల్సి వస్తోందని పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని కొంతవరకు అధిగమించి భక్తులకు సాఫీగా, సులభంగా లడ్డూలు అందించేందుకు వీలుగా టిటిడి నూతన ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వినూత్న ఆలోచన చేశారు. శ్రీవారి భక్తులకు లడ్డూప్రసాదాన్ని మరింత సులభంగా, వేగంగా అందించేందుకు లడ్డూ కౌంటర్ల వద్ద డిజిటల్ పేమెంట్ (యుపిఐ) ద్వారా చెల్లింపులు జరిపేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చెల్లింపులు విధానాన్ని అమలుచేస్తే భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం నిలబడకుండా కౌంటర్లలోని సిబ్బంది ద్వారా లడ్డూలను పొందవచ్చని టిటిడి అధికారులు భావిస్తున్నారు. తిరుమలకు ప్రతిరోజూ 90వేలమంది వరకు భక్తులు వస్తున్నారు. రోజువారీగా సరాసరి 80వేల మంది వరకు భక్తులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుం టున్నారు. తిరుగు ప్రయాణంలో లడ్డూప్రసాదం అందుకునేందుకు వితరణ శాలలో కౌంటర్ల వద్ద బారులు తీరుతున్నారు. రోజు వారీగా సరాసరి నాలుగు లక్షల లడ్డూలు విక్రయిస్తున్నారు. ఈ రద్దీని తగ్గించేందుకు టిటిడి కియోస్క్ యంత్రాలను ఏర్పాటు చేసి,దానిద్వారా యుపిఐ విధానంలో డబ్బులు చెల్లిస్తే ఒక్కో భక్తునికి ఐదు లడ్డూల వరకు అందుకునే అవకాశం ఉంది. ఈ రశీదును కౌంటర్‌లోని సిబ్బందికి చూపితే అన్ని లడ్డూలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విధానానికి భక్తుల నుండి పెద్ద స్పందన రావడంతో లడ్డూలకోసం ఇక్కడా కూడా బారులుతీరుతున్నారు. దీంతో భక్తులకు ప్రత్యామ్నాయం చూపాలని టిటిడి అధికారులు ఆలోచన చేశారు. లడ్డూ కౌంటర్ల వద్ద క్యూఆర్‌కోడ్ బోర్డులను, స్టిక్కర్లను ఏర్పాటుచేసి, భక్తులు శ్రీవారి దర్శనానంతరం నేరుగా కౌంటర్ వద్దకు చేరుకుంటే క్యూఆర్ కోడ్ స్కాన్‌చేసి యుపిఐ చెల్లింపులు జరుపుకోవచ్చు. దీనివల్ల భక్తులకు మరింత వేగంగా సత్వరం లడ్డూలు కౌంటర్లలోని సిబ్బంది అందించేందుకు వెసలూబాటు కలుగుతుంది. తిరుమలలో 60వరకు ఉన్న కౌంటర్లలో తొలివిడతగా 20వరకు కౌంటర్లలో ఈ వారంలో అమలుచేయాలని భావిస్తున్నారు. రానున్న వేసవికాలం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ముందుగానే కొన్ని ఆధునిక సాంకేతికత సేవలు అందించేలా చూస్తున్నారు. ఈ యుపిఐ సేవలు అందుబాటులోకి వస్తే లడ్డూల కోసం భక్తులు నిరీక్షించే ఇబ్బందులు తప్పుతాయి. కాగా ఇప్పటికే తిరుమలలో సేవా టిక్కెట్లు, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లకు సంబంధించి కూడా భక్తులు డిజిటల్ పేమెంట్ విధానం ద్వారా ఎక్కడ ఉన్నా చెల్లింపులు జరిపి దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లోనే పొందుతున్నారు. ఇప్పుడు లడ్డూలకు యుపిఐ చెల్లింపుల విధానం అమలైతే భక్తులకు క్యూలైన్లలో నిరీక్షణ బాదలు తప్పుతాయి. తిరుమలకు వచ్చిన భక్తులకు ఒక లడ్డూ ఉచితంగా అందిస్తున్నారు. ఇంకా అదనపు లడ్డూలకు వితరణశాల వద్ద కౌంటర్లలో బారులు తీరాల్సి వస్తోంది.


# మరింత స్వచ్ఛతిరుమలకు అందరి సహకారం

- ఆలయం ముందు స్టీల్ చెత్త డబ్బాలు



తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: పుణ్యక్షేత్రం తిరుమలను మరింత స్వచ్ఛంగా ఉంచడానికి, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు భక్తులు కూడా టిటిడికి సహకరించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇప్పటికే తిరుమలలో ఆరోగ్య విభాగం పారిశుధ్యకార్మికులు వినియోగిస్తున్న ప్లాస్టిక్ చెత్తడబ్బాలతో చెత్తసేకరణ ఇబ్బందిగా మారింది. ఆ ప్లాస్టిక్ డబ్బాలు బరువుకు పగలిపోయి, తడిచెత్తతో దుర్వాసన వెదజల్లింది. చెత్తకూడా క్రిందపడి ఈగలు వాలడం, వ్యర్థాలతో దుర్గంధం, మురుగు కారడం జరిగేది. దీంతో తిరుమలలో పూర్తిగా ప్లాస్టిక్ చెత్త బుట్టలు ఉండకూడదని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిర్ణయించారు. ఇందుకోసం చెత్తకోసం నూతనంగా స్టీల్ చెత్త డబ్బాలను ఏర్పాటు చేయించారు. ఇందుకోసం తిరుమలకు 525 స్టీల్ చెత్తడబ్బాలను శ్రీవారి ఆలయం పరిసరాల్లో, మాఢవీధుల్లో గ్యాలరీలు, భక్తులు రద్దీగా ఉండే లడ్డూ కౌంటర్ల ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ స్టీల్ చెత్త డబ్బాలకు పై మూతలు కూడా సులభంగా తెరచుకునేలా ఆ తరువాత మూసుకునేలా విధానం అద్భుతంగా ఉంది. చెత్తసేకరణ సులభంగా ఉండటమేగాక అడవి పందులు వీటి దరికి రావని వైద్యవిభాగం సమాచారం. భక్తులు కూడా స్వచ్ఛ తిరుమలలో భాగంగా తమవెంట తీసుకువచ్చే చెత్తచెదారాన్ని, నిరుపయోగ పదార్థాలను ఈ స్టీల్ చెత్తడబ్బాల్లో వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో యాత్రికులు శీతలపానీయాలు తాగిన టెట్రాప్యాక్‌లు, టిన్‌లను భక్తులు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా డిపాజిట్ రీఫండ్ యంత్రాలలో వేస్తే తిరుమల పరిశుభ్రత మరింత మెరుగుపడుతోంది.

# భృంగి వాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు



శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మహాశివరాత్రిని పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవరోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.

ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సోమవారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను అక్క మహాదేవి అలంకార మండపంలో భృంగి వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. తదుపరి ఆలయ రాజగోపురం నుండి వెలుప లకు తొడుకోని వచ్చి గంగధర మండపం నుండి ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. భృంగి వాహనంపై దర్శనమివ్వడంతో భక్తులు కన్నులారా వీక్షించి పునీతులయ్యారు.

గ్రామోత్సవంలో శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి.రమేష్ నాయుడు, ఈవో యం.శ్రీనివాసరావు దంపతులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ ధేష్, కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలుసేవ, గొరవన్నృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమురకం, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

10-2Pg6exHMNWJQE 10_10-2Pg6exHMNWJQE.qxd 10/Feb/26 12:23 AM Page 1



## బ్రహ్మంగారి మఠం అభివృద్ధి ప్రాజెక్టుకు మోక్షం!

● కేంద్ర మంత్రి షెకావత్‌ను కలిసిన ఎంపి పుట్టా మహేష్



విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాత వార్త ప్రతినిధి: కడప జిల్లాలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి మఠం కోసం ప్రసాద్ (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక వృద్ధి డ్రైవ్) పథకం కింద నిధులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో తన తండ్రి, మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తో కలిసి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసిన ఎంపి ఈ మేరకు కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. బ్రహ్మంగారి మఠం విషయంలో, ప్రతిపాదిత అభివృద్ధి పనులకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను (డిపిఆర్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు ఇప్పటికే సమర్పించినట్లు చెప్పిన ఎంపి, శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మత, చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ క్షేత్రానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాది భక్తులు వస్తారని, "ప్రసాద్" పథకం కింద మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలాన్ని అభివృద్ధి చేయడం వల్ల యాత్రికుల సౌకర్యాలు పెరిగి, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం లభించడంతో పాటు స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపి వివరించారు.

కేంద్ర మంత్రిని కలిసిన అనంతరం ఎంపీ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అభివృద్ధి ప్రాజెక్టు గురించి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో మాట్లాడటం జరిగిందని, 202627 ఆర్థిక సంవత్సరంలో నిధుల కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారని ఎంపి పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

## భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు

### నేడు కన్నప్ప ధ్వజారోహణతో శివరాత్రికి శ్రీకారం



శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంగా కనువిందు

తొట్టంబేడు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. కన్నప్ప కొండను అందంగా తీర్చిదిద్దారు. నెల రోజుల నుండి మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు సమీక్షలు. స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పలు మార్లు పరిశీలనలు, సమీక్షలు, పనుల పురోభివృద్ధి పర్యవేక్షించారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెండు సార్లు సమీక్షా సమావేశాలు జరిపారు. ఇఓ బాపిరెడ్డి పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు తేడా లేకుండా కృషి చేసి ఏర్పాట్లు పూర్తి చేశారు. శివరాత్రికి అవసరమైన ఏర్పాట్లు అన్ని చేపట్టారు.

## భక్తులకు సుదర్శనం

### విఐపిలకు నిర్ణీత సమయం - శ్రీకాళహస్తీశ్వరాలయం ఇఓ బాపిరెడ్డి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 10 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఇందుకు ప్రత్యేక ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి, కార్యదర్శి హరిజవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, స్థానిక శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలతో చేపట్టామని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ప్రభాతవార్త సోమవారం ఆలయ ఇఓతో ముఖాముఖి నిర్వహించారు. గతం కన్నా నాయకులు అధికారుల సూచనలతో కొత్తదనంతో శివయ్య పండగను నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. ఎప్పటికప్పుడు స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో పలు మార్పులు చేర్పులు చేశామని వివరించారు. ముఖ్యంగా విఐపిల దర్శనాలకు ప్రత్యేక సమయాన్ని శివరాత్రి పర్వదినాన ఏర్పాటు చేశామన్నారు.

ప్రభాతవార్తః ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల బడ్జెట్ ఎంత?

ఇఓః బడ్జెట్‌తో సంబంధం లేకుండా జనం మెచ్చేరీతిలో శివయ్య పండగను జరపాలని మంత్రి ఆదేశించారు. ప్రాధమిక అంచనాల మేరకు రూ.6 కోట్లు.

ప్రభాతవార్తః సామాన్యభక్తలకు అందిస్తున్న సదుపాయాలేమిటి?

ఇఓః శివయ్య పండగ అంతా సామాన్యభక్తులకే ప్రాధాన్యత ఇస్తున్నాము. సామాన్యభక్తుడు మళ్ళీ మళ్ళీ వచ్చేటట్లు ఏర్పాట్లు చేపట్టాము. క్యూలైన్లో ప్రవేశించిన తరువాత చంటి బిడ్డలకు పాలు, బాటిల్స్ తో నీళ్ళు, బిస్కెట్లు అందిస్తున్నామన్నారు. అందుకు దాతలు ముందుకు వచ్చారు.పార్లె కంపెనీ బిస్కెట్లు అందిస్తున్నాము. ఇక మంత్రి మజ్జిగ ఏర్పాటు చేయమన్నారు. ఈ ఏర్పాట్లు చేస్తున్నాము. ఉచిత ప్రసాదంగా లడ్డు అందిస్తున్నామన్నారు.

ప్రభాతవార్తః మహిళలు, వృద్దులు, వికలాంగులకు ఎలా అనుమతిస్తారు?

ఇఓః మహిళలకు ఈ శివరాత్రి నుంచి జాకెట్, పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు అందించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. వృద్దులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేసామన్నారు. వికలాంగుల సేవకు ప్రత్యేకంగా వీల్ చైర్‌తోపాటు దర్శనానికి ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేసాము.

ప్రభాతవార్తః వచ్చిన భక్తులకు దర్శనాలకు తీసుకుంటున్న చర్యలేమిటి?

ఇఓః సమయమంతా సామాన్య భక్తులకే పెద్దపీట. భక్తులకు సత్వర, సుదర్శనం కోసం 'మహాలఘుదర్శనం' మాత్రమే కల్పిస్తున్నాము.

**బంగారు నగల అలంకరణ:** శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మత్సవాల సందర్భంగా బ్యాంకు లాకర్లలో భద్రపరచిన రాజులు ఇచ్చిన ఏడు వారాల నగల్ని మూడు రోజుల పాటు అలంకరణకు తీస్తున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. ఇందులో వందకు పైగా రకాలున్నాయని అలంకరణకు అవసరమైన నగల్ని బయటకు తీసి నందిసేవ, రథోత్సవం, తెప్పోత్సవం సందర్భంగా అలంకరించి భక్తుల కనువిందు చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు పోలీసు బందోబస్తును కూడా కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు.

## కాణిపాకం ఆలయానికి రూ.కోటి విరాళం



కాణిపాకం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంకు ఓ భక్తుడు సోమవారం రూ.కోటి విరాళాన్ని ప్రకటించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌కు చెందిన మీనాక్షి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ అధినేత కె.శ్రీనివాసరావు అనే భక్తుడు సోమవారం కుటుంబసభ్యులతో కలసి కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చారు. ఈసందర్భంగా ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులకు దేవస్థానం వద్ద మౌలిక సదుపాయాల కల్పన కోసం కోటి రూపాయల విరాళ మొత్తాన్ని ప్రకటించారు. ఈమేరకు దేవస్థానంలో భక్తుల సౌకర్యాల కల్పనలో భాగంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఈఈ వెంకట నారాయణలు దాతలకు వివరించారు. దీనితో ఈవిరాళ మొత్తానికి సంభందించి దాతలు కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఈఓకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని వెక్కిరిస్తున్న మన్యం రోడ్లు

● కోట్లు వెచ్చించినా కొల్లిక్కిరాని రహదారి సమస్య ● అటవీశాఖ అభ్యంతరాలతో అర్ధాంతరంగా నిలిచిన రోడ్లు ● దశాబ్దాలుగా రహదారి సమస్యతో సతమతమౌతున్న మన్యం వాసులు



చింతూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మన్యం పల్లెలో రహదారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏటా వందల కోట్లు వెచ్చించినా రహదారుల సమస్య పరిష్కారం కాకపోగా రహదారుల నిర్మాణం పేరుతో వెచ్చించిన సొమ్ములు నీళ్ళలా ఖర్చు అయి పోతున్నాయి తప్ప రహదారుల సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. అనేక చోట్ల రహదారులపై వేసిన మెటల్ లేచిపోయి కనీసం వాహనాలు నడవటానికి కూడా ఇబ్బందిగా ఉంది. అనేక చోట్ల పనులు అర్ధాంతంగా నిలిచిపోవటంతో వర్షాకాలంలో రోడ్లపై కాలువలు పారీ పెద్ద పెద్ద కాలువలు ఏర్పడ్డాయి. వాటి గురించి పట్టించుకునే వాళ్ళు మాత్రం లేరు.ఎందుకు ఈ సమస్య? దీనికి గల కారణాలను లోతుగా అధ్యయనం చేస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. అయినా వాటిని ఉన్నత స్ధాయిలో అధికారులు పెద్దగా పట్టించుకోరు. ఒక వేళ ఎవరైనా అధికారి పెద్దగా పట్టించుకున్నా రాజకీయ వత్తిళ్ళు రావటంతో మనకెందుకులే అనే ధోరణిలో కొందరు అధికారులు ఉంటె, మరి కొందరు ఆ సమస్య పరిష్కారం కాకుండానే మరో ప్రాంతానికి బదిలి కావటంతో ఆ తరువాత వచ్చిన అధికారులు దానిపై దృష్టి సారించక పోవటంతో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇధే తంతు కొనసాగుతుంది. ఇక అసలు విషయానికి వస్తె మన్యం గ్రామాల్లో లింక్ రోడ్ల సమస్య పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్లు నిధులు వెచ్చిస్తున్నాయి. వాటిలో మన్యం ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం కోసం అధిక శాతం నిధులు కేటాయిస్తున్నా నేటికి సరైన రహదారి సౌకర్యం లేని గ్రామాలు కోకొల్లలు. ఎక్కడ ఏ రోడ్డు నిర్మాణం చేయాలన్న అటవిశాఖ అభ్యంతరాలతో రహదారుల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోతుంది. ఉదాహరణకు చింతూరు ఐటిడిఎకు సుమారు 7కిలోమీటర్ల దూరంలో అనేక రహదారులు అటవిశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయాయి. దాదాపు 10సంవత్సరాలుగా ఈ రహదారులు నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి అక్కడి ప్రజలు సరైన రహదారి సౌకర్యం లేక నిత్యం నరకం అనుభవిస్తున్నారు. చింతూరు మండలం సర్వేల సమీపంలో జాతీయ రహదారి యన్.హెచ్.30 నుండి లచ్చిగూడెం, పేగ, అల్లిగూడెం, దొంగల జగ్గారం, తెలంగాణా సరిహద్దు వరకు దాదాపు 22 కిలోమీటర్ల రహదారి గత టిడిపి ప్రభుత్వ హాయంలో దాదాపు 8సంవత్సరాల క్రితం రూ॥8కోట్ల 40లక్షలతో మంజూరు అయ్యింది. ఈ రహదారి గతంలో కొని దశాబ్దాలుగా మెటల్ రోడ్డు ఉన్న రహదారి. ఈ రహదారిలో పెద్దగా ఎక్కడా దండ కారణ్యం లేదు. అయితె కొత్త చట్టాల ప్రకారం తారురోడ్ల నిర్మాణానికి అటవిశాఖ నుండి అనుమతి పొందాల్సి ఉంటుంది. అయితె ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు పిలవటంతో గుత్తెదారులు డబ్ల్యుబియం వరకు అభ్యంతరాలు లేని ప్రాంతాల్లో పనులను చేపట్టి పూర్తి చేశారు. అనుమతులు లేని చోట్ల ఎపనులు మొదలు పెట్టలేదు. నేటికి పూర్తి స్ధాయిలో అనుమతులు రాలేదు. దాదాపు 8 సంవత్సరాలుగా వేసి డబ్ల్యుబియం రోడ్లు ఆటోలు తిరిగి ప్రతి రోడ్డుపై మూడ చక్రాల గాళ్ళు పడ్డాయి. మెటల్ మొత్తం లేనిపోయి ద్విచక్రవాహనాలతో నరకప్రయాంగా మారింది. ఒక వేళ ఇప్పుడు అనుమతులు వచ్చినా అప్పటి యస్.యస్.ఆర్.రేట్లతో ఆ రహదారుల కొనసాగింపు అనేది గుత్తెదారులకు ఇబ్బందికరమే. దాంతో ఆ రహదారుల నిర్మాణం రద్దుచేయటం తప్ప మరో మార్గం లేదు. ఇదే కోవలో చింతూరు ఐటిడిఎ పరిధిలోని నాలుగు మండలాల్లో అనేక రహదారుల పరిస్దితి అదే. చింతూరు మండల కేంద్రం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సింపేట అనే గ్రామము మీదుగా కుందులూరు, పెద్దమట్టలి వైపు ఉన్న రహదారి పరిస్దితి అదే. చింతూరు మండలం కన్నులూరు నుండి చదలవాడ, చౌలూరు, మిట్టవాడ మీదుగా లక్కవరం వరకు ఇదే పరిస్దితి. చింతూరు మండలం ఏడుగురాళ్ళపల్లి నుండి పేగ వరకు గత 40సంవత్సరాల క్రితమే బిటి రోడ్డు ఉంది. ఆ రోడ్డు మొత్తం పోవటంతో రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అటవిశాఖ అభ్యతరాలు పెట్టడంతో సగం రోడ్డు నిర్మాణం మాత్రమే పూర్తి చేశారు. మిగిలి రోడ్డు పనులు చేయటాన్ని అటవిశాఖ అడ్డుకోవటంతో రహదారి నిర్మాణం ఆగిపోయింది. దాంతో ఆ ప్రాంత ప్రజలు నిత్యం నరకం అనుభవించాల్సి పరిస్దితి. ఇలా అనేక రోడ్లు మంజూరు కావటం. అటవిశాఖ అభ్యంతరాలతో ముందు వెళ్ళక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే పరిస్దితి దాపురించి అక్కడి ప్రజలు సరైన రహదారి సౌకర్యానికి నోచుకోక నరకం అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా ఈ రహదారులపై రాష్ట్ర ప్రభుత్వం లేదా డిప్యూడి సిఎం పవన్ కల్యాణ్ అయినా దృష్టి సారించి మన్యంలో రహదారుల నిర్మాణ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.




## కృష్ణా రివర్ క్రాస్ ఈతల పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మర్స్ ప్రతిభ

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన 26వ కృష్ణా రివర్ క్రాస్ ఈతల సోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మర్ స్ ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి మూడు పతకాలు సాధించారు. దుర్గా ఘాట్ నుండి 1.5 కిలోమీటర్లలోగల ప్రకాశం బ్యారేజ్ చివర సీతానగరం వరకు నిర్వహించిన ఈ ఈతల పోటీల్లో యువతకు స్ఫూర్తినందిస్తూ 70, 62, 55 ఏండ్ల వయసులోని వారు పోటీపడి పతకాలు పొందటం గమనార్హం. జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మర్ స్ కోచ్ పి పాండురంగారావు, టీమ్ మేనేజర్ అన్నంవీడి కళ్యాణ్, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రీమర్ స్విమ్మర్ స్ పోటీల్లో తలబడ్డారు. 70-80 ఏండ్ల వయసు విభాగంలో గంజి మోహన్‌బాబు ప్రథమ స్ధానంతో రూ.10 వేల నగదు, స్వర్ణ పతకం, 60-70 ఏండ్ల వయో విభాగం మహిళల్లో కస్తాల ఏసుమణి ద్వితీయస్ధానంతో రూ.6 వేల నగదు, రజిత పతకం, 50-60 ఏండ్ల మహిళల విభాగంలో పొట్టాబత్తిన లక్ష్మి తృతీయస్ధానంతో రూ.4 వేల నగదు, కాంశ్య పతకం సాధించారు. విజేతలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డ్రీమర్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు డాక్టర్ సామినేని దీపక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, పి రమాదేవి, యువకోచ్ పొట్టాబత్తిన సందీప్ అభినందించారు.

## ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ సర్వీసులకు ప్రిపెయిడ్ మీటర్లు

### - ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్

తిరుపతి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, అనంతపురం, శ్రీసత్య సాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల విద్యుత్ సర్వీసులకు ఇప్పటికే ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లకు ప్రిపెయిడ్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లతో సిఎండి శివశంకర్ లోతేటి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఆధునిక సాంకేతికతతో మరింత మెరుగైన సేవలతో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు స్మార్ట్ మీటర్లను అమర్చడం జరుగుతోందన్నారు. సంస్థ పరిధిలో కార్పొరేషన్/ మున్సిపాలిటీలు, వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్స్, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాలో 16,802, తిరుపతి 19,460, చిత్తూరు 13,871, అన్నమయ్య 13,311, కడప 16,829, అనంతపురం 8,136, శ్రీసత్యసాయి 6,717, కర్నూలు 10,457, నంద్యాల జిల్లాలో 9,836 సర్వీసులకు స్మార్ట్ మీటర్లను అమర్చినట్లు తెలిపారు. ఈ సర్వీసులన్నింటినీ ప్రస్తుతం ప్రీపెయిడ్ మీటర్లుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రిపెయిడ్ మీటర్లకు రీఛార్జ్ చేసేందుకు వీలుగా ఈవాలెట్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ మీటర్ల ద్వారా వినియోగదారులు విద్యుత్తు వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, తదనుగుణంగా విద్యుత్తు ఆదా చేయడం ద్వారా బిల్లును కూడా తగ్గించుకోచ్చని తెలిపారు. విద్యుత్ వినియోగంపై వినియోగదారుల్లో జవాబుదారీతనం పెంపొందుతుందని తెలియజేశారు. దశలవారీగా మిగిలిన కేటగిరీల వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను అమర్చేందుకు చర్యలు చేపడుతామని వివరించారు. సంస్థ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్‌ఆర్‌డి) కె.గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఏసి) రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, పద్మ, రమణాదేవి, ఉమాపతి, ఎం. మురళి కుమార్, ఎం. కృష్ణారెడ్డి, కె. సంపత్ కుమార్, సిహెచ్ రామచంద్రరావు, జనరల్ మేనేజర్లు సురేంద్రరావు, జగదీష్ చక్రపాణి, లత తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో శివస్వాములు ఆందోళన

శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శివ... శివా శ్రీశైల మల్లన్న నీ దర్శనభాగ్యం కొరకు తరలివచ్చిన శివస్వాముల ఆర్తనాధాలు మిన్నంటాయి. సదుపాయాల కల్పనలో అధికారులు విఫలమంటు ఆంధోళనకు దిగారు. మల్లన్న దర్శనభాగ్యం కొరకు గంటల తరబడి వేచిఉన్న తమను పట్టించుకున్న నాధుడే లేదని అక్రోశం కట్టలు తెంచుకొని క్యూలైన్ల కంచేను సైతం పెరికి తమ గోడు వినుస్వామి అంటూ ఆలయ ప్రధాన రాజగోపురం ముందు దర్నకు దిగారు. ఈఓ డౌన్ డౌన్ అంటూ నిరసన జ్వాలా ఊపందుకుంది.దర్శనం కొరకు ఎన్నోగంటల తరబడి క్యూలైన్ల వేచి ఉన్న కనీస సదుపాయాలు మంచినీళ్ల కూడా ఇచ్చే దిక్కులేరని ఆరోపించారు. అధికారులు లోలోపల విఐపిల సేవలో తరిస్తూ శివస్వాములును అవస్థలు పెడుతున్నారని అగ్రహించారు. శ్రీశైలక్షేత్రంలో రెండవ రోజున మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలల్లో చోటు చేసుకున్న పరిస్థితి. శ్రీశైలం మల్లన్నక్షేత్రానికి పెద్ద సంఖ్యాలో భక్తులు కాలినడకన, వాహనాలల్లో తరలివస్తున్నారు. భక్తుల సౌకర్యాల కల్పనపై పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే మహాశివరాత్రి పర్వదినం ముగింపు వరకు ఎవరికి కూడా స్పర్శ దర్శనాలు నిర్వహించబడవని దేవస్థానం ప్రకటించారు. అచరణలో అమలుకు నోచుకోవడం లేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. క్యూలైన్లన్ని పకడ్బందిగా ఏర్పాట్లు చేసామన్నా ఇంజనీరింగు అధికారులు శివస్వాములు కంచే పెరికివేసారంటే ఎంత పకడ్బందిగా ఉందో తెలిసిపోతుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహాణకు ఓ ప్రత్యేక అధికారిని కూడా ఏర్పాటు చేసారు. ఉచిత దర్శనం క్యూలైన్లలో మండుటేండలో భక్తుల అవస్థలు అన్నిఇన్ని కావు. భక్తుల ఏర్పాట్ల అవస్థలపై ప్రత్యేక అధికారి దృష్టి సారించిదేక్కడ. క్షేత్రంలో కాని, క్యూలైన్ల వద్ద కాని బందోబస్తు జాడ కానరాకపోవడం బాదకరం. మహాశివరాత్రి రెండవరోజున శ్రీశైలం చేరుకున్న భక్తులకు అవస్థలు తప్పక భక్తులు గేట్లు ఎక్కి, గోడలు దూకడం జరిగింది.

## శారీరక ఆరోగ్యంతో ఉల్లాసం

### టిటిడి వార్షిక క్రీడాపోటీల్లో అదనపు ఇఓ వెంకయ్యచౌదరి



తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: దైనందిన జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని, టిటిడి ఉద్యోగులు రోజువారీ జీవితంలో ఏదో ఒక క్రీడను అలవరచుకోవాలని అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. క్రీడలతో శారీరక ఆరోగ్యంతోబాటు ఉత్సాహంతో, బాద్యతతో విదులు నిర్వర్తించగలరని అన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు వస్తున్నారని, వారందరికీ ఇతోధిక సేవలందించడంలో పని ఒత్తిడికి గురవుతుంటారన్నారు. క్రీడల ద్వారా సమర్ధంగా ఒత్తిడిని అధిగమించవచ్చని ఆయన తెలిపారు. టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు సోమవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలోని పరేడ్‌మైదానంలో వేడుకగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి, సంక్షేమవిభాగం డిప్యూటీ ఇఓ ఆనందరాజు, డిప్యూటీ ఇఓలు విఆర్ శాంతి, సెల్వం, రాజేంద్ర కుమార్, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గోని తెల్లటిపావురాలను, బెలూన్లను గాల్లోకి ఎగురవేసి క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ మన ఆలోచనలకు అనుగుణంగానే మన ప్రవర్తన ఉంటుందన్నారు. ఉద్యోగుల సంక్షేమం, మానసిక వికాసం దృష్టిలో పెట్టుకుని 1977వ సంవత్సరం నుండి ఉద్యోగుల క్రీడా పోటీలను నిర్వహిస్తుండటం సంతోషకరమన్నారు.

క్రీడల వల్ల సమయపాలన, ప్రణాళికా దృక్పథం, క్రమశిక్షణ, కార్యనిర్వహణ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు అలవడి ముందుకు సాగే తత్వం ఉంటుందన్నారు. అనంతరం వాలీబాల్ ఆడి క్రీడాపోటీలను ప్రారంభించారు. పురుషులు, మహిళలు వేర్వేరుగా పోటీలు నిర్వహించడంతోబాటు ప్రత్యేక ప్రతిభావంతులు, సీనియర్ అధికారులు, విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేక విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. ఈ క్రీడల్లో తొలిరోజే టగ్‌ఆఫ్ వార్‌తో మొదలయ్యాయి.



## అట్టపెట్టెలో పసికందును పెట్టి కాల్వలో వదిలేశారు!

### మదనపల్లె కోళ్లబైలులో ఘటన

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కన్నప్రేమ కరువైందో.. లేక సామాజిక భయమో తెలియదు కానీ, అప్పుడే పుట్టిన పసిగుడ్డును కాలవలో పారేసిన అమానుష ఘటన మదనపల్లె మండలంలో చోటుచేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మండలంలోని కోళ్లబైలు సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీనీవా కాలువలో సోమవారం ఒక అట్టపెట్టె నీటిపై తేలుతూ రావడాన్ని గమనించిన స్థానికులు, కుతూహలంతో దానిని బయటకు తీశారు. తీరా ఆ పెట్టెను తెరిచి చూడగా, అందులో అప్పుడే పుట్టిన ఒక పసిబిడ్డ మృతదేహం కనిపించడంతో వారు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. లోకం చూడకముందే ఆ పసికందు ప్రాణాలు గాలిలో కలిసి పోవడం చూసి అక్కడి వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఏ తల్లికి ఏ కష్టం వచ్చిందో కానీ, నవమాసాలు మోసి కన్న బిడ్డను ఇలా కాలువలో వదలడానికి మనసెలా ఒప్పింది.. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కసాయి తల్లి చేసిన ఈ పనిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అభాగ్య పసికందుకు అనాథగా వదిలేయడం ఇష్టం లేక, మానవత్వంతో స్థానికులే దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ బిడ్డ ఎక్కడి నుండి కొట్టుకువచ్చింది? తల్లిదండ్రులు ఎవరు? అనే కోణంలో చర్చ జరుగుతోంది.

## బైక్ ప్రమాదంలో యువకుడు మృతి



తోటపల్లి గూడూరు (నెల్లూరు), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మండలంలోని వరకవిపూడి గ్రామంలో సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో నెలటూరు జెన్కోలో పనిచేస్తున్న శివ కుమార్ (35) అనే యువకుడు విధులుముగించుకుని సాలిపేట లోని తన నివాసానికి మోటార్ బైక్ పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో వరకావిపూడి గ్రామం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా నెల్లూరు అపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. ఈ విషాదకర ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాసాల శివకుమార్ తండ్రి వెంకయ్యతో పాటు కుటుంబానికి ఈ సంఘటన తీరని దుఃఖాన్ని మిగిల్చింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## ఆ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

పెనగలూరు. ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం చక్రంపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కీచక ఉపాధ్యాయుడు తిరుపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. తరచూ మద్యం సేవించి పాఠశాలకు రావడం, ప్రయివేట్ వ్యక్తి కూడా విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని చెప్పు కోలేని చోట్ల చేతులు వేస్తున్నాడని పిల్లలు, తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యార్థులను నేలపై కూర్చోబెట్టి ఉపాధ్యాయుడు తిరుపాల్ మాత్రం దర్జాగా బెంచీలపై పడుకుంటున్నాడు. తిరుపాల్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చి ఆన్లైన్‌లో హాజరు చేసుకుని ఇంటికి వెళ్తుండటం విశేషం. ఆయన ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రయివేటు వ్యక్తిని ఏర్పాటు చేసి పిల్లలకు చదువు చెప్పిస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని తీవ్ర స్థాయిలో విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ విషయంపై ఎంఈవోలను వివరణ కోరగా చక్రంపేట ఉపాధ్యాయుడు తిరుపాల్‌పై కఠిన చర్యలు తీసుకుంటా మని ఎంఈవోలు గిరివరదయ్య, సుబ్బారాయుడు తెలిపారు. గతంలో కూడా ఉపాధ్యాయుడు ప్రవర్తన సరిగ్గా లేకపోవటం వలన మెమో ఇచ్చి ఉన్నామని చెప్పారు. ఈ విషయాన్ని డిఈవో దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.

## రవూఫ్ ఆశయాలను కొనసాగించాలి

అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురంలో సోమవారం కామ్రేడ్ ఎస్‌ఏ రవూఫ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో కామ్రేడ్ రవూఫ్ 12వ వర్ధంతి సభను వీకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కామ్రేడ్ రవూఫ్ చిత్రపటానికి కేరళ రాష్ట్రానికి చెందిన మార్క్సిస్ట్ నాయకుడు కామ్రేడ్ అజిత్, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు అరసవెల్లి కృష్ణ, పాణి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు. మార్క్సిస్ట్ నాయకుడు కామ్రేడ్ అజిత్ మాట్లాడుతూ కామ్రేడ్ ఎస్‌ఏ రవూఫ్ కమ్యూనిస్టుగా తన జీవితాన్ని ప్రారంభించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తన విప్లవపందాను మార్చుకొనలేదు. కడవరకు విప్లవ పందనే కొనసాగించి రాజీలేని పోరాటాన్ని చేసి భారతదేశ పీడిత ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొందారన్నారు. కామ్రేడ్ రవూఫ్ ఆశయాలను కొనసాగించడమే మనందరి కర్తవ్యం అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విప్లవ రచయితల సంఘం అరసవెల్లి కృష్ణ, పాణి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమన, అనంత హక్కుల పోరాట సంఘం కార్యదర్శి సోమర రాహుల్, తుమచర్ల సర్పంచ్ మల్లేష్, మహాత్మ పూలే యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర చర్ల హరి, రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యదర్శి వెంకటేష్, హరిత, రైతు కూలి సంఘం నాయకులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే నంది నాటకోత్సవాలు

- నంది అవార్డులను అందజేస్తాం
- కవులే సమాజానికి మార్గదర్శకులు
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్




విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రకృతి ఒడిలో సాగే సాహిత్య సమ్మేళనాలు సమాజానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కవులే సమాజానికి మార్గదర్శకులు, అలసిన హృదయానికి ఓదార్చే అక్షర సెలయేళ్ళు అన్నారు. ఉదయాస్తమానం విజయవాడ భవానిపురం సమీపంలోని హరిత బెర్మ్ పార్కు వద్ద ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఏపీ పర్యాటక శాఖ, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "కృష్ణా తీరం కవితా హారం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశతో కలిసి బోధిసిరి నౌకలో ప్రయాణిస్తూ, 51 మంది కవులు వినిపించిన కవితలను ఆసక్తిగా ఆలకించారు. కృష్ణమ్మ అలల పైన కదులుతున్న పడవలో కవి సమ్మేళనం జరగడం ఒక కొత్త ఒరవడికి నాంది అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. అమరావతి ఒడిలో ప్రవహించే కృష్ణమ్మకు ఈ తరం కవులు సమర్పించిన కవితా హారతి ఇది అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పలు కీలక అంశాలను వెల్లడించారు. త్వరలోనే నంది నాటకోత్సవాలు నిర్వహించి, నంది అవార్డులను అందజేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన సాంస్కృతిక రంగాన్ని గాడిలో పెడుతున్నామని, ఉగాది పురస్కారాలు, కందుకూరి పురస్కారాలను ఘనంగా అందజేస్తామన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మహాకవి తిక్కన విగ్రహ ఏర్పాటుపై ఇప్పటికే సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇదే తరహాలో పెన్నా, గోదావరి నదీ తీరాల్లో సాహిత్య కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా దేవీపట్నం నుండి పాపికొండలు వెళ్లే లాంచీలో త్వరలోనే కవి సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. సమకాలీన సమాజంలోని అట్టడుగు వర్గాల ఆవేదనను ప్రతిబింబించేలా సాగిన ఈ కవితలను వీడియో డాక్యుమెంటేషన్ ద్వారా డిజిటలైజ్ చేసి భావితరాలకు అందించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. కవులు, కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ విమర్శల మధ్య ఇలాంటి సాహిత్య వేదికలు తమకు మానసిక శాంతిని, సమాజ సేవకు పునరంకితమయ్యే స్ఫూర్తిని ఇస్తాయని మంత్రి దుర్గేష్ చమత్కరించారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు సమాజానికి వెలుగునిచ్చే భావభానులని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. రచయితలు, వారి రచనలను పరిరక్షించుకోవడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కళలు, సాహిత్యం మన సంస్కృతికి జీవన రేఖలని, చెట్టు వేర్ల వంటివని.. ఇవి ఎంత బలంగా ఉంటే మన సమాజం అంత బలంగా ఉంటుందని పేర్కొన్నారు. సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. స్థానిక పర్యాటకాన్ని, సంస్కృతిని, కళలు, సంప్రదాయాలను ఎప్పుడూ కాపాడుకోవాలని ముఖ్యమంత్రి చెబుతుంటారని పేర్కొన్నారు. రచయితలు తమ రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేస్తారని, భావజాల వికాసంలో వారి పాత్ర అనిర్వచనీయమన్నారు. కవులు, రచయితలు, రచనలు లేని సమాజాన్ని ఊహించుకోలేమని.. తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించే వారందరికీ ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందని జాతీయ సాంస్కృతిక ఉత్సవాల స్ఫూర్తితో నేడు నిర్వహించిన కృష్ణాతీరం కవితా హారం కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించిన మల్లెతీగ సాహిత్య సేవా సంస్థకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఏపీ సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ ఒక జాతి బతకాలంటే భాష బతకాలి, సమాజం బతకాలంటే సాహిత్యం బతకాలి.. చరిత్ర అనేది రాజుల శాసనాల నుంచి కాదు.. కవుల పద్యాల నుంచి తెలుసుకున్న చరిత్రమనదని పేర్కొన్నారు. నది భూమిని సస్యశ్యామలం చేస్తుంటే, కవులు మనుషుల మనసులను సస్యశ్యామలం చేస్తారని పేర్కొన్నారు. వేమన పద్యాలు, సుమతీ శతకం అందించే జ్ఞానం ప్రపంచమంతా తిరిగినా దొరకదని, సాహిత్యం అనేది తరతరాలకు విజ్ఞాన వారధి అని పేర్కొన్నారు. మనం ఎంత ఆధునికమైన ఏఐ యుగంలో జీవిస్తున్నప్పటికీ మూలాలను మరచిపోకూడదన్నారు. భాష-సాహిత్యాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తేజస్వి స్పష్టం చేశారు.

మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ.. మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా సరికొత్తగా రూపాంతరం చెందిన, చెందుతున్న నేటితరం కవిత్వాన్ని కాలగర్భంలో కలిసి పోకుండా భద్రపరిచి, ముందుతరాలకు అందించేందుకు రికార్డు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమానికి చేయూతనిచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, వెస్ట్ తహసీల్దార్ రెబకా రాణిఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబై నుంచి వచ్చిన 51 మంది కవులను మంత్రి దుర్గేష్ ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు

**వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్**

విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, భౌతికదాడులకు దిగుతున్నారని వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి 20 నెలల పాలనలో జరుగుతోంది కేసులు పెట్టడమేనని, అంబటి రాంబాబును వీలైనన్ని ఎక్కువ రోజులు జైల్లో పెట్టాలని నిర్ణయించుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు పిటి వారెంట్లు వినియోగిస్తున్నారని అన్నారు. అంబటిపై పాత కేసులను తిరగదోడి, పిటి వారెంట్లతో వేధింపులకు దిగుతున్నారని అన్నారు. వైసిపిపై దుష్ప్రచారం చేసిన ఫ్లెక్సీలు తొలగించాలని కోరడమే రాంబాబు చేసిన తప్పని అన్నారు. రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులకు పాల్పడిన వారిపై కేసులు లేవని, బాధితులనే జైళ్లకు పంపుతున్నారని అన్నారు. అంబటి రాంబాబుపై అన్యాయంగా కేసులు పెట్టారని, రెండు రోజుల్లో 36 కేసులు నమోదు చేశారని వైసిపి లీగల్ సెల్ నాయకులు పొన్నవోలు సుధాకరరెడ్డి తెలిపారు. అంబటి వ్యాఖ్యలపై కేసు పెట్టిన పోలీసులు వారింటిపై దాడిచేసి తగులబెట్టిన వారిపై ఎటువంటి కేసూ నమోదు చేయలేదని తెలిపారు. పైగా రెండు రోజుల్లో 36 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. వీటిపై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటీషన్ దాఖలు చేయగా అన్ని కేసుల్లోనూ ఒకేసారి బెయిల్ ఇచ్చిందని పేర్కొన్నారు.

**ఉద్యోగులపై ప్రభుత్వానికి కక్ష: నలమారు**

ఉద్యోగులపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని వైసిపి ఉద్యోగ సంఘాల విభాగం నాయకులు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కొత్త రూల్స్‌తో ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. 33 ఏళ్లకే బలవంతంగా రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల ఉద్యోగులు విలువైన సర్వీసు కోల్పోతున్నారని అన్నారు. సచివాలయ ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని, జాబ్‌ఛార్టును మించి పనులు అప్పగించారని చెప్పారు. సర్వేల ఒత్తిడితో ఉద్యోగులు చనిపోతున్నారన్నారు.



# కనకదుర్గ ఆలయ పాలకమండలిలో భేటీలో
# పలు టెండర్లకు గ్రీన్‌సిగ్నల్

- సమావేశంలో పలు నిర్ణయాలు ఆమోదం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంకు చెందిన పలు టెండర్లకు పాలకమండలి ఆమోదం తెలిపారు. సోమవారం నాడు జరిగిన పాలకమండలి సమావేశంలో ఇఒ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. 2026 జనవరి1 నుండి 31.12.2026 వరకు లడ్డూ, పులిహోర ప్యాకింగ్‌కు కవర్స్, క్యారీబాగ్స్‌ను సప్లయి చేయడానికి తక్కువ టెండర్‌ను పాలకమండలి ఆమోదించారు. అమ్మవారి దత్తత ఆలయమైన కొమరవోలు ఆలయానికి రిపేర్లు, పెయింటింగ్, మెయింటనెన్స్ చేయడానికి ఆమోదం తెలిపారు. దత్తత దేవాలయమైన సీతారామపురం శ్రీగౌరీ సమేత కేదారేశ్వర విజయగణపతి స్వామివారి దేవస్థానంకు రు.6లక్షలు ఇవ్వాలని కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కోరగా 30శాతం పెంపుదలకు ఆమోదించారు. శ్రీ అమ్మవారి దేవస్థానం కొండపై రాయబార మండపం ఉత్తర భాగంలో గల మెట్ల మార్గం అభివృద్ధికి రు.8,25,000లకు ఆమోదం తెలిపారు. ఆలయంలో రు.14,50,000లతో చలువ పందిర్లు వేయడానికి నిర్ణయించారు. వేదపాఠశాలలో పేద బ్రాహ్మణులకు ఉపనయనములు సామూహికంగా నిర్వహించడానికి నివేదించగా దీనిపై చర్చించాలని పాలకమండలి నిర్ణయించింది. 2026లో కుంభాభిషేకం సందర్భంగా స్కాఫోల్డింగ్, అనుబంధ ఏర్పాట్లు కల్పించడానికి రు.6.50లక్షలతో తయారు చేసిన అంచనాలను ఆమోదించారు. భవానీ దీక్షల విరమణలు 2025లో లడ్డూ తయారీ కాంట్రాక్టర్‌కు రు.19,85,620 బిల్లు చెల్లించడానికి ఆమోదం లభించింది. సివి రెడ్డి చారిటీస్‌లో రు.1,10,00,000లతో మినరల్ వాటర్ బాటిల్ ప్లాంట్ ఏర్పాటు, నిర్మాణంలో వున్న అన్నప్రసాద భవనంలో రు.1,70,00,000లతో 4 లిఫ్టుల ఏర్పాటు, 2025-26 ఆదాయ వ్యయాలు పట్టిక, నిర్మాణంలో అన్న ప్రసాద భవనంలో రు.70,00,000లతో 2లిఫ్టుల ఏర్పాటుకు పాలకమండలి ఆమోదం లభించింది.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగే అభివృద్ధి పనులకు రు.1,01,116ల విరాళాన్ని ప్రకాశం జిల్లా వాంతరావురు గ్రామానికి చెందిన కొప్పుల రవికిరణ్‌బాబు, తమ కుటుంబసభ్యులతో



కలిసి సోమవారం చైర్మన్ రాధాకృష్ణకు అందించారు. అలాగే గొల్లపూడికి చెందిన వెనిగళ్ళ కృష్ణకుమారి పేరిట వారి కుటుంబసభ్యులు రు.5,00,116ల విరాళాలు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



దుర్గమ్మవారి దర్శనానికి వస్తున్న హైకోర్టు జడ్జి

**దుర్గమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి**

దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉట్కూరు శ్రీనివాస్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రాష్ట్రస్థాయి లిప్ త్రోబాల్ పోటీల్లో అనంతపురం జట్టు విజేత

- ఉత్కంఠ భరితంగా సాగిన మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలు
- ఫైనల్స్‌లో ఏలూరు జట్టు పై అనంత జట్టు గెలుపు



అనంతపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రస్థాయిలో లిప్ త్రో బాల్ ఆటలో మహిళా టీచర్ల వివిధ జిల్లాల జట్లకు ఆదివారం, సోమవారం రోజుల్లో సెమీఫైనల్స్, ఫైనాన్స్ పోటీలు గుంటూరు జిల్లా మంగళగిరిలోని డాక్టర్స్ క్రికెట్ అకాడమీ మైదానంలో ఉత్కంఠ భరితంగా సాగాయి. లిప్ త్రోబాల్ పోటీల్లో ఫైనల్స్‌కు అనంతపురం, ఏలూరు జట్లు వచ్చాయి. ఫైనల్స్‌లో మొదటి మ్యాచ్‌లో అనంతపురం జట్టుకు 25 పాయింట్స్, ఏలూరు జట్టుకు 21 పాయింట్స్ రావటంతో అనంతపురం గెలిచింది. రెండవ మ్యాచ్‌లో అనంతపురంకు 17 పాయింట్స్, ఏలూరుకు పాయింట్స్ 22 రావటంతో ఏలూరు గెలిచినట్లు అయ్యింది. చివరకి 15 పాయింట్స్‌కి రెండు జట్ల మధ్య ఫైనల్ పోటీ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ ఫైనల్ పోటీలో ఏలూరు జట్టుపై 5 పాయింట్స్ తేడాతో అనంతపురం మహిళా టీచర్స్ జట్టు విజయం సాధించి కప్ గెలుచుకుంది. అనంతపురం జట్టు గెలవటం పట్ల పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన లిప్ త్రోబల్ టోర్నమెంట్‌ని మంగళగిరి డాక్టర్స్ క్రికెట్ అకాడమీలో జరిగాయి. వివిధ జిల్లాల్లో డివిజన్ స్థాయి పోటీలు పూర్తయిన తర్వాత ఈ టోర్నమెంట్లో భాగంగా మొదట అనంతపురం జిల్లా అనకాపల్లితో ఫస్ట్ త్రో బాల్ మ్యాచ్ గెలవగా సెకండ్ క్వార్టర్ ఫైనల్స్‌లో చిత్తూరు జిల్లాపై అనంతపురం విజయం సాధించింది. తర్వాత సెమీ ఫైనల్ అల్లూరి సీతారామరాజు జిల్లాతో గెలిచి ఫైనల్‌కి అనంతపురం జిల్లా చేరుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో ఏలూరు జిల్లాతో పోటీపడి అనంతపూర్ జిల్లా విజయం సాధించింది.

అనంతపురం జిల్లా లీఫ్ త్రో బాల్ జట్టు కెప్టెన్ కె.లక్ష్మీదేవి (జడ్పీహెచ్ఎస్, పోలికి), బి.ఇందుమతి (జడ్.పి.హెచ్.ఎస్, పాల్తూరు), ఎస్.నాగమ్మ (జడ్పీహెచ్ఎస్ చీకలగురికి), జి.ప్రమీల (ఎపి మోడల్ స్కూల్, విడపనకల్లు), ఎఎస్ సరస్వతి బాయ్, సి.లక్ష్మీదేవి (పొట్టి శ్రీరాములు, అనంతపురం మున్సిపల్ హైస్కూల్), కోనా వరలక్ష్మి (12వ వార్డ్ మున్సిపల్ స్కూల్, అనంతపురం), వి సునీత (ఎంపిపిఎస్, ఓబులాపురం), హెచ్ సునీత (ఎంపిపిఎస్, డి.హీరేహల్). ఏ.జ్యోతి (జడ్.పి.హెచ్.ఎస్ హంచన్ హాల్), కోచ్ శకుంతల, స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరుపున శ్రీనివాసులు పాల్గొన్నారు.

# దుబాయ్ కేంద్రంగా ఆన్‌లైన్ గేమింగ్ కుంభకోణం

**డొల్ల కంపెనీలకు రూ.5 వేల కోట్ల మళ్లింపు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమింగ్‌పై హైదరాబాద్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారుల దాడుల్లో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ గేమింగ్ స్కాం దుబాయ్ కేంద్రంగా సాగిందని అధికారులు నిగ్గు తేల్చారు. ఈ గేమింగ్ స్కాంను హైదరాబాద్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు ఆదివారం నాడు రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ సహా ముంబయి. ఢిల్లీ నగరాలలో ఏక కాలంలో దాడులు చేసి భారీగా డాక్యుమెంట్లను, కంప్యూటర్లను జప్తు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా భారీగా అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు గుర్తించారు. ఈ గేమింగ్ వెనుక ముంబాయికి చెందిన విగోఫిన్ డిజిటల్ సోల్యూషన్స్ డైరక్టర్లు ప్రభుకుమార్, హైదరాబాద్ వాసి రాజశేఖర్ రెడ్డి ప్రధాన సూత్రధారులుగా గుర్తించగా వీరు దుబాయ్ నుంచి ఈ దందాలు జరిపినట్లు నిర్ధారణ అయ్యింది. డొల్ల కంపెనీలకు ఐదు వేల కోట్ల రూపాయలను వీరిద్దరు మళ్లించినట్లు తేలింది. ఫిన్‌టెక్ ప్లాట్ ఫాంలు, రెంటెడ్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా ఈ అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు అధికారులు తేల్చారు. జీఎస్టీ ఎగవేతకు గానూ ఒక్సో ఖాతాలను దుర్వినియోగం చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. పిన్‌టెక్ సంస్థలు, రేస్‌జీ ఈటీ 247 వంటి వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగినట్లు తేలింది. ఇందుకుగానూ బ్యాకింగ్ ఏపీఐలను అక్రమంగా ఉపయోగించి, ఆడిట్‌కు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. రియల్ మనీ గేమింగ్ ప్లాట్ ఫామ్‌ల ద్వారా భారీ మొత్తాలు షెల్ కంపెనీలకు మళ్లించినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ స్కాంలో కీలకంగా వున్న విగోఫిన్ డిజిటల్ సోల్యూషన్స్ డైరక్టర్లు వైఎస్ ప్రభుకుమార్, రాజశేఖర్ రెడ్డిలను ఇప్పటికే అరెస్టు చేయగా వీరిని విచారిస్తున్నారు. వీరి సహచరులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న జీఎస్టీ అధికారులు స్కాంకు సంబంధించిన మరిన్ని విషయాలను వెలికి తీసేందుకు యత్నిస్తున్నారు. ఈ గోల్‌మాల్‌లో మరింత మంది నిందితులు వుండే వీలుందని తెలిసింది.



**హాంకాంగ్ మీడియా టైకూన్‌కు**

# 20 యేళ్ల జైలు!

హాంకాంగ్, ఫిబ్రవరి 9: హాంకాంగ్‌లో ప్రజాస్వామ్య ఉద్యమానికి మద్దతుగా నిలిచిన మీడియా దిగ్గజం, యాపిల్ డైలీ పత్రిక వ్యవస్థాపకుడు జిమ్మీ లాయ్‌కు స్థానిక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 78 ఏళ్ల జిమ్మీ లాయ్‌పై జాతీయ భద్రతా చట్టం కింద ఈ తీర్పునిచ్చింది. హాంకాంగ్‌లో ఈ చట్టం కింద విధించిన అత్యంత కఠినమైన శిక్ష ఇదే కావడం గమనార్హం. విదేశీ శక్తులతో కుమ్మక్కై చైనా, హాంకాంగ్‌లపై ఆంక్షలు విధించేలా కుట్ర పన్నారని, దేశద్రోహపూరిత కథనాలను ప్రచురించారని జిమ్మీ లాయ్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఈ ఆరోపణలపై విచారణ జరిపిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆయనను దోషిగా నిర్ధారించింది. 2019 నాటి ప్రజాస్వామ్య అనుకూల నిరసనల తర్వాత ఈ కుట్రలకు జిమ్మీ లాయ్ 'మాస్టర్‌మైండ్'గా వ్యవహరించారని కోర్టు పేర్కొంది. 2020లో బీజింగ్ ప్రభుత్వం హాంకాంగ్‌లో వివాదాస్పద జాతీయ భద్రతా చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఈ చట్టం కిందనే జిమ్మీ లాయ్‌ను అరెస్టు చేసి విచారించారు. మరో కేసులో గత రెండేళ్ల నుంచి ఆయన జైలు శిక్ష అనుభవిస్తుండడంతో, ఈ తాజా తీర్పుతో ఆయన మరో 18 ఏళ్లు జైల్లోనే గడపాల్సి ఉంటుందని జడ్జి పేర్కొన్నారు. ఈ తీర్పుపై జిమ్మీ లాయ్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత కఠోరమైన, క్రూరమైన శిక్ష అని ఆయన కుమారుడు సెబాస్టియన్ అన్నారు. ఈ వయసులో ఈ శిక్ష ఆయన ప్రాణాలకు ముప్పుఅని పేర్కొన్నారు. తన తండ్రి ఆరోగ్యం క్షీణిస్తోందని, ఈ శిక్షతో ఆయన జైల్లోనే అమరుడవుతారని కుమార్తె ఆవేదన వ్యక్తం చేశారు.

# పసికూన కెనడాపై దక్షిణాఫ్రికా విజయం

**57 పరుగుల తేడాతో కెనడా ఓటమి**



అహ్మదాబాద్, ఫిబ్రవరి 9: దక్షిణాఫ్రికా జట్టు టి20 అంతర్జాతీయ కప్‌సిరీస్ పదో ఎడిషన్‌లో అదిరే బోణీ చేసింది. బ్యాటింగ్ యూనిట్ దంచేయగా బౌలింగ్ దళం కెనడాను వణికించింది. లుంగి ఎంగిడి(4-31) సంచలన స్పెల్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించాడు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు పడినా నవనీత్ ధలివాల్(64) అర్ధ శతకంతో మెరిస్తే హర్ష్ ఠాకెర్(33)తో రాణించాడు. సాధించాల్సిన రన్‌రేటు పెరిగిపోవడంతో పెద్ద షాట్లు ఆడబోయి టెయిలెండర్లు సైతం పెవిలియన్ చేరారు. సఫారీ టీమ్ 57 పరుగుల తేడాతో గెలుపొంది ఘనంగా టోర్నీలో అడుగుపెట్టింది. పొట్టి ప్రపంచకప్ ఆరంభ పోరులో దక్షిణాఫ్రికా అలవోక విజయంతో బోణీ కొట్టింది. అహ్మదాబాద్‌లో కెప్టెన్ ఎడెన్ మర్‌క్రమ్(54), ట్రిస్టన్ స్టబ్స్(34 నాటౌట్), డేవిడ్ మిల్లర్(39 నాటౌట్)ల మెరుపులతో 214 పరుగుల భారీ స్కోర్ బాదిన ప్రొటీస్ జట్టు ఆతర్వాత ప్రత్యర్థిని 156కే కట్టడి చేసింది. పేసర్ లుంగి ఎంగిడి(4-31) నిప్పులు చెరగగా కెనాడా బ్యాటర్లు చేతులెత్తేశారు. నవనీత్ ధలివాల్(64) హాఫ్ సెంచరీతో చెలరేగినా సహచరుల నుంచి స్పందన కరువవ్వడంతో సఫారీ జట్టు 57 పరుగులతో జయభేరి మోగించింది. భారీ ఛేదనలో కెనడా తొలి ఓవర్ మొదటి బంతికే వికెట్ కోల్పోయింది. ఎంగిడి(4-31) సంధించిన బంతిని ఆడాలా సందేహంతో టచ్ చేసిన కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా(0) వికెట్ కీపర్ డికాక్ చేతికి చిక్కాడు. ఆ తర్వాతి ఓవర్లో యువరాజ్ సమ్ర(12), నికోలస్ కిర్టన్(4)లను ఔట్ చేసిన ఎంగిడి కెనడాను కష్టాల్లోకి నెట్టాడు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన ప్రత్యర్థిని ఈసారి రబాడ దెబ్బకొట్టాడు. భారీ షాట్లు ఆడుతున్న శ్రేయాస్ మొవ్వ(9) ను బౌల్డ్ చేసి నాలుగో వికెట్ అందించాడు. టాపార్డర్ కుప్పకూలిన వేళ నవనీత్ ధలివాల్(64), హర్ష్ ఠాకెర్(33)లు జాగ్రత్తగా ఆడుతూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాది స్కోర్ వంద దాటించారు. కవర్స్‌పై బౌండరీ బాదిన హర్ష్ ఆ తర్వాత బంతికే బిగ్ షాట్ ఆడి ఔటవ్వగా ఐదో వికెట్ 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అర్ధ శతకం తర్వాత ధలివాల్ దూకుడుగా ఆడే క్రమంలో బాష్ ఓవర్లో వెనుదిరిగాడు. ఆ తర్వాత ఆడేవాళ్లెవరూ లేకపోవడంతో కెనడా 156కే పరిమితమైంది. 57 పరుగులతో గెలిచిన ప్రొటీస్ జట్టు వరల్డ్‌కప్ వేటను ఘనంగా ఆరంభించింది. టాస్ గెలిచిన కెనడా బ్యాటింగ్ బదులు బౌలింగ్ ఎంచుకొని అందర్నీ ఆశ్చర్యపరిచింది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన దక్షిణాఫ్రికాను తక్కువకే కట్టడి చేయాలనుకున్న ఆ జట్టు ఆశలు ఆడియాశలయ్యాయి. ఓపెనర్ ఎడెన్ మర్‌క్రమ్ (59) క్వింటన్ డికాక్(25)లు కెనడా బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ ధనాధన్ ఆడారు. డికాక్‌ను బౌల్డ్ చేసిన దిల్‌ప్రీత్ బజ్వా తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించి పునాది వేసిన ఈ ద్వయాన్ని విడదీశాడు. మర్‌క్రమ్ దూకుడుగా ఆడి 28 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నా కాసేపటికే అతడు అన్ష్ పటేల్ ఓవర్లో ఔటయ్యాడు. అనంతరం డెవాల్డ్ బ్రెవిస్(6) విఫలమైనా రియాన్ రికెల్టన్(33) 3 ఫోర్లుఒక సిక్సర్‌తో చెలరేగాడు. ట్రిస్టన్ స్టబ్స్(34 నాటౌట్), డేవిడ్ మిల్లర్(39 నాటౌట్)లు డెత్ ఓవర్లలో బౌండరీలతో చెలరేగి స్కోర్ బోర్డును ఉరికించారు. ఫలితంగా సఫారీ జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా లుంగి ఎంగిడి ఎంపికయ్యాడు. 31 పరుగులిచ్చి 4 వికెట్లు తీసాడు.

# తెలుగు ఒక సంస్కృతి, జీవనశైలి

**విశ్వజనీన అంశాలపై పరిశోధకులు దృష్టి పెట్టాలి**

**ఓయులో ఘనంగా లిటరరీ కాంగ్రెస్ మహాసభలు**

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కాలేజీ వేదికగా 2వ తెలుగు సాహిత్య మహాసభ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కవి, రచయిత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ సాహిత్యం లేకపోతే మనిషి మానవీయ గుణాల నుంచి దూరమవుతాడని అన్నారు. చరిత్ర, సామాజిక శాస్త్రాలు స్థల కాలాలను రికార్డు చేస్తాయి కానీ అస్థిత్వం, సంస్కృతి భావోద్వేగాలను ప్రోత్సహించేది సాహిత్యమే అన్నారు. సాహిత్యం చాలా పవర్ ఫుల్ అని, అందె శ్రీ, గద్దర్ లాంటి వారిని గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి వారి సాహిత్యమే ఉపయోగపడిందన్నారు. తెలంగాణ లిటరరీ కాంగ్రెస్ సమాజ మూలాలను కనుగొంటూ, కొత్త దృష్టికి వేదికగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. వైస్‌ఛాన్సలర్ ప్రొ.మొలుగరం కుమార్ మాట్లాడుతూ తెలుగు కేవలం సంభాషణ భాష మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి, జీవనశైలి అని అన్నారు. టెక్నాలజీని వినియోగించి తెలుగుభాష అభివృద్ధికి కృషి చేయవచ్చని తెలిపారు. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, స్పీచ్ టు టెక్స్ట్ వంటి ఏఐ ప్రక్రియల్లో తెలుగు భాషకు విస్తృత స్కోప్ ఉందన్నారు. పీహెచ్‌డీ అప్లికేషన్లు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లోనే ఎక్కువగా వస్తున్నాయని, సినిమాలు, జానపదాల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా తెలుగును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఇంజినీరింగ్ విద్య మరాఠీలో పూర్తి చేసి విజయవంతమైన ఉదాహరణలు ఉన్నాయని చెప్పారు. డిజిటల్ కంటెంట్ రూపకల్పన దిశగా ఈ సభ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి ఉందని, ఇలాంటి వేదికల ద్వారా వారిని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. తెలుగు లిటరరీ కాంగ్రెస్ డైరెక్టర్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం మాట్లాడుతూ సైన్స్ కాంగ్రెస్, హిస్టరీ కాంగ్రెస్ జరిగినట్లే తెలుగు లిటరరీ కాంగ్రెస్ కూడా జరపాలనే ఉద్దేశంతో ఈ మహాసభను ప్రారంభించామని చెప్పారు. తెలుగు యూనివర్శిటీ విసి ప్రొఫెసర్ వెల్దండ నిత్యానంద రావు మాట్లాడుతూ.. అతినాగరికత తోపాటు, నేటి వైజ్ఞానికత దేశాన్ని ధ్వంసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో తరాల మధ్య అంతరాలు కొనసాగుతూ సంఘర్షణ వాతావరణం ఉందన్నారు. తెలుగు సంపద సలహాదారు.. డాక్టర్ రేమిళ్ల మూర్తి మాట్లాడుతూ.. భాషా సాహిత్యం విస్తరణకు తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో ఓయూ తెలుగు శాఖ అధ్యక్షులు, తెలుగు లిటరరీ కాంగ్రెస్ కన్వీనర్ ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎస్ రఘు, డాక్టర్ చంద్రయ్య, తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్సిటీల తెలుగు అధ్యాపకులు, పరిశోదకులు, విద్యార్థులు పాల్గొన్నారు




తెలుగులిటరరీ కాంగ్రెస్‌లో మాట్లాడుతున్న ప్రొ. ఎం.కుమార్

# భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందంపై రైతాంగం కన్నెర్ర

**12న దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: భారత్-అమెరికా మధ్య కుదిరిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని తీవ్రంగా ఖండిస్తూ దేశంలోని పలు రైతు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం)తో పాటు మరికొన్ని రైతు సంఘాలు ఈనెల 12న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయి. ఈ క్రమంలోనే సంయుక్త కిసాన్ మోర్చా దాని అనుబంధ విభాగమైన ఆల్ ఇండియా కిసాన్ సభ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఈ ఒప్పందానికి భారత్ అంగీకరించడం అంటే మన దేశ వ్యవసాయ రంగంతోపాటు మన రైతులు అమెరికా మల్టీ నేషనల్ కంపెనీలకు పూర్తిగా లొంగిపోవడమేనని సంయుక్త కిసాన్ మోర్చా సంచలన ఆరోపణలు చేసింది. వాణిజ్య చర్చల విషయంలో దేశాన్ని తప్పుదోవ పట్టించారని పేర్కొంటూ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు భారత వ్యవసాయ రంగం సురక్షితమని కేంద్రమంత్రి ట్వీట్ చేస్తుంటే మరోవైపు భారత్ అమెరికా సంయుక్త ప్రకటనలో మాత్రం అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై ఉన్న నాన్ టారిఫ్ బారియర్స్ తొలగించేందుకు భారత్ అంగీకరించిందని ఉందని రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ధల్లేవాల్ ఆరోపించారు. ఈ ఒప్పందం వల్ల చాలా ఉత్పత్తులపై ప్రభావం పడుతుందని ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) నేత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. పశువుల మేత, పాడి పరిశ్రమ, పండ్ల తోటలపై ప్రభావం పడి భారత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామాల వారీగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని రైతు సంఘాలు నిర్ణయించాయి. ఈ నిరసనల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పేర్కొన్నాయి. ఈ నిరసనల్లో రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, సామాన్య ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

10-2pg12 ONG_10-2pg10.qxd 09/Feb/26 11:37 PM Page 1





# టీ20 వరల్డ్ కప్.. స్కాట్లాండ్ ఘన విజయం - 73 పరుగుల తేడాతో ఇటలీ చిత్తు

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్-2026 లో భాగంగా ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సోమవారం ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులు చేసింది. 208 పరుగుల లక్ష్య ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. బెన్ మానెంటి (52), హెన్రీ మానెంటి (37), స్మట్స్ (22) మాత్రమే రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లలో స్కాట్లాండ్ బౌలర్లలో లీస్క్ 4 వికెట్లు తీసి ఇటలీ పతనాన్ని శాసించారు. అలాగే మార్క్ వాట్ 2, బ్రాడ్ క్యూరీ, బ్రాడ్ వీల్, దేవిడ్సన్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన స్కాట్లాండ్ జట్టు చెలరేగి ఆడింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జ్ మున్సే(84) ఇటలీ బౌలర్లపై విరుచుపడ్డాడు. ఓపెనర్ జార్జ్ మున్సే (84) అద్భుతమైన హాఫ్ సెంచరీ చేశాడు. మరో ఓపెనర్ మైకేల్ జోన్స్ (37) పరుగులు రాబట్టాడు. ఈ జోడీ తొలి వికెట్‌కు 126 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. తర్వాత వచ్చిన బ్రాండన్ మెక్‌మిలన్ (41 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. రిచీ బెరింగ్టన్ (15) పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో మైకేల్ లీస్క్ (22) వరుసగా 4, 2, 4, 6, 6 బాదడంతో స్కోరు 200 దాటింది. ఇటలీ బౌలర్లలో అలీ హసన్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా, స్మట్స్ తలో వికెట్ తీశారు. కాగా వెస్టిండీస్‌పై ఓడిన స్కాట్లాండ్ ఇటలీపై గెలిచి తమ తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది.

# షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. ఈషాకు కాంస్యం - మనుభాకర్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్‌షిప్ 2026 రైఫిల్ మరియు పిస్టల్ ఈవెంట్లలో వియత్నాంకు చెందిన థుయ్ ట్రాంగ్ చేతిలో భారత్‌కు చెందిన ఒలింపిక్స్ డబుల్ పతక విజేత మనుభాకర్ 25 మీటర్ల పిస్టల్ విభాగంలో బంగారు పతకాన్ని కోల్పోగా, ఈషా కాంస్యం సాధించింది. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఈ ఈవెంట్‌లో మను ఐదు షాట్‌ల 10 సిరీస్‌లలో రెగ్యులేషన్ 50 షాట్‌లు వేసిన తర్వాత 35-35తో తుయ్ ట్రాంగ్‌తో సమం చేసింది. నాల్గవ సిరీస్ తర్వాత మను ట్రాంగ్ కంటే మూడు షాట్ల వెనుకబడిపోయింది. అయితే, టైబ్రేకింగ్ షూటాఫ్‌లో మను విఫలమైంది. మొదటి రౌండ్‌ను 2-2తో ముగించిన తర్వాత, ప్రత్యర్థి ట్రాంగ్ రెండవ రౌండ్‌ను 3-2తో కైవసం చేసుకుని స్వర్ణం గెలుచుకుంది. ఈ సంవత్సరం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ నిరాశపరిచడంతో ఆమె వ్యక్తిగత విభాగంలో ఏడవ స్థానంలో నిలిచింది. మరోపక్క ఈ పోటీలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన ఒలింపియన్ ఇషా సింగ్ 25 మీటర్ల ఈవెంట్‌లో 3-0 స్కోరుతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. మరో భారతీయుడు రిథమ్ సంగ్వాన్ 27 పాయింట్లతో నాల్గవ స్థానంలో నిలిచాడు.

# జింబాబ్వే సూపర్ విక్టరీ - 8 వికెట్ల తేడాతో ఒమన్ ఓటమి

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా జరిగిన తొలి పోరులో ఒమన్‌పై 8 వికెట్ల తేడాతో జింబాబ్వే అఖండ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే బౌలర్లు చెలరేగిపోయారు. ఒమన్ 19.5 ఓవర్లలో 103 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే ముందుంచగా, 13.3 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులతో గెలుపొందింది. కొలంబోలో సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఒమన్ బ్యాటర్లను వణికిస్తూ బ్లెస్సింగ్ ముజరబని(316), బ్రాడ్ ఎవాన్స్(3 18), రిచర్డ్ ఎగర్వ(317)లు వికెట్ల పండుగ చేసుకున్నారు. ముజరబని, ఎన్వగరలు టాపార్డర్‌ను పడగొట్టగా, డెత్ ఓవర్లలో ఎవాన్స్ రెచ్చిపోయాడు.



శుభారంభం లభించక పోవడంతో ఒమన్ ఆటగాళ్లు క్రీజులో నిలిచేందుకు అపసోపాలు పడ్డారు. సూఫియన్ మొహమూద్(25), వినాకయక్ శుక్లా(28)ల పోరాటంతో వంద రన్స్ చేసిన ఒమన్ మరో బంతి మిగిలి ఉండగానే ఆలౌటయ్యింది. వరల్డ్‌కప్‌లో చిన్న జట్లు సంచలన ప్రదర్శన చేస్తుండగా ఒమన్ బ్యాటర్లు మాత్రం తేలిపోయారు. ఆరంభ పోరులో జింబాబ్వే బౌలర్ల ధాటికి క్రీజులో నిలువలేక పెవిలియన్ చేరారు. ఓపెనర్లు అమీర్ ఖలీమ్(5), జతిందర్ సింగ్(5)లను ఔట్ చేసి షాకిచ్చిన ముజరబని అదే ఊపులో కరన్ సొనవాలే(0)ను సాగనంపాడు. అసలేం జరుగుతుందో తెలుసుకునేలోపే హమ్మద్ మిర్జా(0)ను డకౌట్‌గా నగరవ వెనక్కి పంపాడు. కాసేపటికే సికిందర్ రజా ఓవర్లో వసీమ్ అలీ(3) సైతం ఔటవ్వగా 27 పరుగులకే సగం వికెట్లు పడ్డాయి. జింబాబ్వే బౌలర్లు పోటీపడి వికెట్లు తీయగా ఒమన్ 60/70లోపే కుప్పకూలేలా కనిపించింది. నిప్పులు చెరుగుతున్న జింబాబ్వే పేసర్లను కాచుకొని క్రీజులో నిలిచిన సూఫియాన్ మెహమూద్(25), వినాయక్ శుక్లా(28)లు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఆరో వికెట్‌కు 42 పరుగులు జోడించిన ఈ ద్వయాన్ని నగరవ విడదీయగా, లోయర్ ఆర్డర్‌లో నదీమ్ ఖాన్(20) బ్యాట్ ఝులిపించాడు. కానీ, ఎవాన్స్ ఓవర్లో షకీల్ అహ్మద్ బౌల్డ్ కావడంతో 103కే ఒమన్ ఆలౌటయ్యింది.

# విశ్వవిజేత రేసులో.. నిప్పులు చెరుగుతున్న జట్లు

## ఇండియాకు మూడు దేశాల ముప్పు

ఆట

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026 అసలైన మజా మొదలైంది. భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో ఈసారి ఆట కంటే ఎక్కువగా మైదానం బయట జరుగుతున్న రాజకీయ పరిణామాలే హాట్ టాపిక్‌గా మారాయి. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టును ఢీకొట్టడం ఏ జట్టుకైనా సవాలే. కానీ, టైటిల్ రేసులో భారత్‌కు చెక్ పెట్టేందుకు మరో మూడు, నాలుగు జట్లు కూడా అంతే బలంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రపంచకప్‌లో భారత జట్టు అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా ఉంది. ముఖ్యంగా భారత్, శ్రీలంక పిచ్‌లపై టీమిండియా స్పిన్నర్లు మాయ చేసే అవకాశం ఉంది. పాకిస్థాన్ వంటి జట్లు చిన్న జట్ల మీద గెలవడానికే ఆపసోపాలు పడుతున్న తరుణంలో, టీమిండియా మాత్రం ప్రయోగాలు చేస్తూనే విజయాలు సాధిస్తోంది. ఫిబ్రవరి 7న కొలంబోలో నెదర్లాండ్స్‌పై పాక్ అతి కష్టమ్మీద గెలిచిందంటేనే వారి ఫామ్ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. భారత్ తర్వాత అత్యుత్తమ బౌలింగ్ దళం ఎవరి దగ్గరైనా ఉందంటే అది దక్షిణాఫ్రికా దగ్గరే. కగిసో రబాడ, అన్రిచ్ నోర్కియా, మార్కో యాన్సెన్ వంటి బుల్లెట్ వేగంతో బంతులు విసిరే బౌలర్లకు తోడు, కేశవ్ మహరాజ్ వంటి స్పిన్నర్ ఉన్నాడు. ఇక క్వింటన్ డికాక్, క్లాసెన్, మిల్లర్ వంటి పవర్‌ఫుల్ బ్యాటర్లు ఏ క్షణమైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. మరోవైపు న్యూజిలాండ్ జట్టు గత నెల రోజులుగా



భారత్‌లోనే పర్యటిస్తుండటం వారికి కలిసి వచ్చే అంశం. ఫిన్ అలెన్, డారిల్ మిచెల్ వంటి వారు మన పిచ్‌లపై పట్టు సాధించారు. సాంట్నర్ మరియు లోకీ ఫెర్గూసన్ కివీస్ జట్టుకు ప్రధాన బలంగా మారారు. ఆస్ట్రేలియా జట్టులో ఈసారి పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి ప్రధాన బౌలర్లు గాయాల కారణంగా లేకపోయినా, వారిని తక్కువ అంచనా వేయలేం. నాథన్ ఎల్లిస్, జేవియర్ బార్ట్లెట్ వంటి యువ బౌలర్లు టీ20ల్లో అద్భుతంగా రాణిస్తున్నారు. ట్రావిస్ హెడ్, గ్లెన్ మాక్స్‌వెల్ వంటి హిట్టర్లు చెలరేగితే ఆపడం కష్టం. ఇక శ్రీలంక జట్టుకు హోమ్ అడ్వాంటేజ్ పెద్ద ప్లస్ పాయింట్. వానిందు హసరంగా, మహీష్ తీక్షణ వంటి స్పిన్నర్లు మన పిచ్‌లపై బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగలరు.

# డేవిస్ కప్.. భారత్ గెలుపు

## నెదర్లాండ్స్ 3-2 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరితమైన టైలో నెదర్లాండ్స్‌ను 3-2 తేడాతో ఓడించి, డేవిస్ కప్ 2026 క్వాలిఫయర్స్‌లో భారత్ విజయం సాధించింది. నిర్ణయాత్మక పాత్ర పోషించిన దక్షిణేశ్వర్ సురేష్ అద్భుతమైన ప్రదర్శన భారత్ విజయానికి దారితీసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 1-1తో టై సమంగా ఉండటంతో, డబుల్స్‌లో భారత్ తొలి గోల్ చేసింది.



సురేష్-యుకీ భాంబ్రీల జంట డచ్ ద్వయం సాండర్ అరెండ్స్-డేవిడ్ పెల్‌లను ఓడించి, 7-6, 3-6, 7-6 తేడాతో విజయం సాధించింది. అలాగే డేవిస్ కప్ స్టాండింగ్స్‌లో ఆరో స్థానంలో ఉన్న నెదర్లాండ్స్ ప్లేయర్ జాస్పర్ డి జోంగ్ మొదటి రివర్స్ సింగిల్స్‌లో సుమిత్ నాగల్‌ను ఓడించి టైను 2-2తో సమం చేశాడు. ఇది నిర్ణయాత్మక చివరి సింగిల్స్ మ్యాచ్‌కు దారితీసింది. ప్రారంభంలో దాదాపు మూడు గంటలు కోర్టులో గడిపినప్పటికీ, 25 ఏళ్ల సురేష్ అద్భుతమైన ప్రదర్శించాడు. అతను గై డెన్ ఔడెన్‌ను 6-4, 6-4, 7-6తో వరుస సెట్లలో ఓడించి, భారత్ తదుపరి రౌండ్‌కు చేరుకునేలా చేశాడు. టై ముందు, సురేష్ ప్రారంభ రోజు సింగిల్స్‌లో ప్రపంచ టాప్ 100లో ఉన్న డి జోంగ్‌ను ఓడించాడు. ఈ విజయంతో, భారతదేశం డేవిస్ కప్ 2026 క్వాలిఫయర్స్‌లో రెండవ రౌండ్‌కు చేరుకుంది.



# రెక్కలు విచ్చుకున్న పసిడి, వెండి!

**ముంబయి, ఫిబ్రవరి 9:** బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1.60 లక్షలు, వెండి కిలో ధర రూ.2.70లక్షలవద్దకొనసాగాయి. ఖరీదైన ఈ లోహాల ధరలు ఇటీవల భారీ దిద్దుబాటుకు గురయ్యాయి. బంగారం ధరలు రూ.1.80 లక్షలనుంచి భారీగా పతనమై తర్వాత కాస్త కోలుకుంది. వెండి ధర అయితే దాదాపు సగం పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి ఇటీవల డాలర్ పతనం కావడం కూడా కారణమని చెబుతున్నారు. చైనా సెంట్రల్ బ్యాంకు వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో డిమాండ్ బాగా పెరిగిందని అంటున్నారు. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు బంగారం, వెండి ధరలను ప్రభావితం చేస్తాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి దాదాపు 5 శాతం పెరిగింది. ఎంసీఎక్స్‌లో కిలో వెండి మార్చి కాంట్రాక్ట్ రూ.11,000 పెరిగి రూ.2,61,745 పలికింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.2 వేలు పెరిగి రూ.1,57,540 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం రూ.5 వేల మార్కు దాటింది. అయితే దేశీయ కమోడిటీ మార్కెట్‌లో గందరగోళం నెలకొంది. సోమవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో బులియన్ ట్రేడింగ్‌లో తీవ్ర ఒడిదొడుకులు కనిపించాయి. అయితే, వివిధ ఫైనాన్షియల్ వెబ్‌సైట్లు, డేటా ప్రొవైడర్లు చూపిస్తున్న ధరల్లో భారీ వ్యత్యాసాలు ఉండటంతో ఇన్వెస్టర్లు అయోమయానికి గురవుతున్నారు. ఒకే కమోడిటీకి వేర్వేరు ప్లాట్‌ఫామ్‌లపై భిన్నమైన ధరలు కనిపించడం ఈ గందరగోళానికి కారణమవుతోంది. ఉదయం ట్రేడింగ్‌లో వెండి ధర కిలోకు రూ. 2.50 లక్షల మార్కును దాటినట్లు చూపించాయి. అదే సమయంలో ఇతర విశ్వసనీయ డేటా సోర్స్‌లు గత ట్రేడింగ్ సెషన్ ముగింపు ధరను కిలోకు రూ. 2.29 లక్షలుగా పేర్కొన్నాయి. బంగారం ధర 10 గ్రాములకు రూ. 1.53 లక్షల నుంచి రూ. 1.55 లక్షల మధ్య ఉన్నట్లు వేర్వేరు వెబ్‌సైట్లు చూపిస్తున్నాయి.

# ఈక్విటీ సూచీలకు ఇన్వెస్టర్ల మద్దతు!

## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ





**ముంబయి, ఫిబ్రవరి 9:** బెంచ్‌మార్క్ ఈక్విటీసూచీలు రెండోరోజు వరుసగా లాభాల్లోముగిసాయి. ఇండో యుఎస్‌ట్రేడ్ డీల్‌తోపాటు విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరగడంతో మార్కెట్లు లాభాల్లోకి దూకాయి. దీనికితోడు ఇండో నేసియా భారత్‌ల మధ్య జరిగిన ఒప్పందాలు కూడా కీలకంగా మారాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 485.35 పాయింట్లుపెరిగి 84,065.75 పాయింట్లవద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 173.60 పాయింట్లు పెరిగి 25,867.30 పాయింట్లవద్ద స్థిరపడింది. రెండుట్రేడింగ్‌లలోనేసెన్సెక్స్, నిఫ్టీలు 0.90శాతం,0.88శాతంచొప్పున పెరిగాయి.ఎస్‌బిఐ 7.63శాతం, శ్రీరామ్ ఫైనాన్స్6.03శాతం, టైటాన్ కంపెనీ 3.04శాతంచొప్పున పెరిగాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ కూడా 1.66శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 2.45శాతం చొప్పున పెరిగాయి.మార్కెట్లపరంగా 3110 షేర్లుపెరిగితే 1254 కంపెనీలు క్షీణించాయి. 173 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 90.74వద్ద కదలాడాయి. గోల్డ్ ఫ్యూచర్లు ఏప్రిల్ నాటికి 0.77శాతంపెరిగాయి.

## వాణిజ్యం

# భారతీయ భాషల్లో అత్యుత్తమ స్టార్టప్ 'సర్వమ్ ఎఐ'

**ముంబయి, ఫిబ్రవరి 9:** టెక్నాలజీ రంగంలో భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ సంస్థ, తాము అభివృద్ధి చేసిన కొన్ని ఏఐ మోడళ్లు భారతీయ భాషల విషయంలో గూగుల్ జెమిని, ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ వంటి గ్లోబల్ దిగ్గజాలను మించి అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నాయని ప్రకటించింది. ఈ మేరకు సర్వమ్ విజన్, బుల్ బుల్ 3 పేరుతో రెండు కొత్త ఏఐ మోడళ్లను




ఆవిష్కరించింది. సర్వమ్ విజన్ అనేది భారతీయ భాషల్లోని డాక్యుమెంట్లను చదివి, విశ్లేషించగల ఒక శక్తిమంతమైన ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ మోడల్. ఇది హిందీ, తెలుగు, తమిళం సహా 22 అధికారిక భాషల్లోని పత్రాలను అధిక కచ్చితత్వంతో అర్థం చేసుకోగలదని సంస్థ తెలిపింది.

బుల్ బుల్3 అనేది టెక్స్‌ను అత్యంత సహజమైన మానవ స్వరంలోకి మార్చే టెక్స్ట్‌టు స్పీచ్ మోడల్. ప్రస్తుతం ఉన్న గ్లోబల్ ఏఐ మోడళ్లు ఆంగ్ల భాషకే అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో, భారతీయ భాషల్లో వాటి పనితీరు తక్కువగా ఉంటోందని, ఆ లోటును భర్తీ చేయడానికే ఈ మోడళ్లను రూపొందించినట్లు సర్వమ్ ఏఐ సహ వ్యవస్థాపకులు డాక్టర్ వివేక్ రాఘవన్, డాక్టర్ ప్రత్యూష్ కుమార్ తెలిపారు.

స్వతంత్ర సర్వేలో సర్వమ్ ఎఐ 84.3 శాతం కచ్చితత్వం సాధించిందని పేర్కొన్నారు. టెలిఫోనీ ఆడియో నాణ్యతలో బుల్ బుల్ ఇతర పోటీ మోడళ్ల కన్నా మెరుగైన ఫలితాలు ఇచ్చిందని అధ్యయనంలో తేలిందన్నారు.

ఈ డాక్యుమెంట్ ఇంటెలిజెన్స్ ఏపీఐలు, విజన్ అనుభవాన్ని ఫిబ్రవరి చివరి వరకు ఉచితంగా అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది.

ప్రస్తుతం 11 భాషల్లో అందుబాటులో ఉన్న బుల్ బుల్‌ను త్వరలో 22 భాషలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఇకపై పిఎఫ్ యుపిఐ సాయంతో విత్‌డ్రా!




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన సేవలను మరింత వేగవంతం, సులభతరం చేస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది పీఎఫ్ ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చేలా సరికొత్త మొబైల్ అప్లికేషన్‌ను తీసుకురానుంది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా, సభ్యులు తమ పీఎఫ్ ఖాతాలోని అర్హతగల మొత్తాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా తక్షణమే విత్‌డ్రా చేసుకునే సౌకర్యం కలగనుంది. ఈపీఎఫ్ఓ 3.0 అప్‌గ్రేడ్‌లో భాగంగా ఈ కొత్త డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. ప్రస్తుతం పీఎఫ్ డబ్బుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే, ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు పడుతోంది. కాగా, కొత్త ఆటోసెటిల్‌మెంట్ విధానంలో ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా మూడు రోజుల్లోనే క్లెయిమ్‌లు పరిష్కారమై, డబ్బు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటోసెటిల్‌మెంట్ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. ఏటా 5 కోట్లకు పైగా క్లెయిమ్‌లను పరిష్కరించే ఈపీఎఫ్ఓపై భారాన్ని తగ్గించి, బ్యాంకుల తరహాలో వేగవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కొత్త యూపీఐ విత్‌డ్రా వ్యవస్థలో పలు కీలక ఫీచర్లు ఉండనున్నాయి. సభ్యులు తమ యూపీఐ పిన్ ఉపయోగించి, అర్హత ఉన్న నిధులను దాదాపు తక్షణమే తమ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేసుకోవచ్చు. వివాహం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రాథమికంగా ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.25 వేల వరకు విత్‌డ్రా చేసుకునే పరిమితిని ప్రతిపాదించారు. యాప్‌లో విత్‌డ్రాకు అందుబాటులో ఉన్న అర్హతగల బ్యాలెన్స్ స్పష్టంగా కనిపిస్తుంది. పదవీ విరమణ భద్రత కోసం మొత్తం బ్యాలెన్స్‌లో కనీసం 25 శాతం లాక్ చేసి ఉంచుతారు. ప్రస్తుతం కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ 100 డమ్మీ ఖాతాలతో ఈ యాప్‌పై ట్రయల్ రన్స్ నిర్వహిస్తోంది. ఏవైనా సాంకేతిక సమస్యలుంటే గుర్తించి, పరిష్కరించిన తర్వాతే దీన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కొత్త యాప్ యూపీఐ విత్‌డ్రాయల్స్‌కు ప్రధాన వేదికగా మారినప్పటికీ, ఈపీఎఫ్ఓ యూనిఫైడ్ మెంబర్ పోర్టల్, ఉమాంగ్ యాప్ వంటి పాత ప్లాట్‌ఫామ్‌లు ఇతర సేవల కోసం యథావిధిగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు.

# ఐటి కంపెనీలకు ఎఐ ఫీవర్!

## మూడు సెషన్లలోనే రూ.2.50 లక్షలకోట్లు ఆవిరి

**ముంబయి, ఫిబ్రవరి 9:** దేశీయ ఐటీ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి వాటి స్టాక్స్ భారీగా నష్టపోతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో ఈ ఐటీ స్టాక్స్ భారీగా పడడంతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 8 శాతం మేర నష్టపోయింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద మూడు రోజుల్లోనే ఏకంగా రూ. 2.50 లక్షల కోట్లు కరిగిపోయింది. భారతీయ ఐటీ స్టాక్స్‌లో భారీ అమ్మకాల ఒత్తిడి కనిపిస్తోంది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ మూడు సెషన్లలోనే ఏకంగా 8 శాతం మేర పడిపోయింది. దీంతో ఈ మూడు రోజుల్లోనే ఇన్వెస్టర్లకు ఏకంగా రూ.2.50 లక్షల కోట్లు నష్టం వచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఆటోమేషన్ కారణంగా సంప్రదాయ ఔసోర్సింగ్ మోడల్ దెబ్బతింటుందన్న భయాలతో ఇన్వెస్టర్లు ఐటీ కంపెనీల స్టాక్స్‌ను భారీగా విక్రయిస్తున్నారు. ఇన్ఫోసిస్, విప్రో వంటి షేర్లు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టపోగా, టీసీఎస్, హెచ్‌సీఎల్ వంటి షేర్లు స్వల్పంగా లాభపడ్డాయి. ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ కొత్త ఆటోమేషన్ టూల్స్ లాంచ్ చేసింది. తమ ఏఐ ప్లాట్ ఫారం ఇకపై ఎఐ మైగ్రేషన్‌ను కేవలం కొన్ని వారాల్లోనే పూర్తి చేస్తుందని ప్రకటించింది. ఈఆర్‌పీ అమలు అనేది ఏఐతో వచ్చే సమస్యలను అడ్డుకుంటుందని ఇప్పటి వరకు భావించడం, అదే సమయంలో ఆంత్రోపింక్ కొత్త టూల్స్ లాంచ్ చేయడంతో ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. ఏఐ కారణంగా ఐటీ సర్వీసు కంపెనీల ఆదాయం 30-40 శాతం మేర తగ్గిపోతుందని పలాంటిర్ అంచనా వేశారు. కొత్త ఏఐ ప్రభావం యాప్ డెవలప్మెంట్, నిర్వహణ, టెస్టింగ్‌పై చూపుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో 30-50 శాతం ఉత్పాదకతపై ఈ ప్రభావం ఉంటుందని, 9-12 శాతం మేర ఐటీ సర్వీసెస్ రెవెన్యూ పూర్తిగా ఆగిపోతుందని అంచనా వేశారు. ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో లిమిటెడ్ షేరు ధర వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాల్లో ముగిసింది. సోమవారం ఈ స్టాక్ 0.27 శాతం మేర తగ్గి రూ.230.10 వద్ద ముగిసింది. గత 5 సెషన్లలో ఈ స్టాక్ 7.48 శాతం మేర నష్టపోయింది. దేశీయ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్ షేరు మళ్లీ నష్టపోయింది. 0.67 శాతం నష్టంతో రూ.1497 వద్ద ముగిసింది. అయితే గత 5 సెషన్లలో ఈ స్టాక్ దాదాపు 11 శాతం పడిపోయింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేరు ధర గత 5 సెషన్లలో 7 శాతం మేర నష్టపోయింది. ఈరోజు స్వల్ప లాభాల్లో ముగిసింది. ఇక దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీగా పేరుగాంచిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ షేరు గత 5 రోజుల్లో 8.40 శాతం మేర నష్టపోయింది. కానీ సోమవారం 0.32 శాతం లాభంతో రూ.2951 వద్ద స్థిరపడింది.




# రిలయన్స్‌నుంచి కొత్తగా స్మార్ట్ ఇన్వర్టర్లు!

**ముంబయి, ఫిబ్రవరి 9:** రిలయన్స్ సంస్థ ఏది చేసినా సెన్సేషనల్ గానే ఉంటుంది. ఇండియాలో సామాన్యుడి చెంతకు కూడా మొబైల్ ఫోన్లను తీసుకెళ్లిన ఘనత రిలయన్స్‌దే. ఆ తర్వాత రిలయన్స్ జియో పేరుతో నెట్ వర్క్ సేవలను ప్రారంభించిన జియో ముందుగా ఉచితం పేరుతో జనాల్లోకి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా ధరలను పెంచుకుంటూ వెళ్లింది. నాణ్యమైన సేవలను అందిస్తున్న నెట్వర్క్ గా రిలయన్స్ దూసుకుపోతోంది. తాజాగా గృహ విద్యుత్ అవసరాల కోసం కొత్త ఉత్పత్తిని తీసుకొచ్చేందుకు రిలయన్స్ సిద్ధమవుతోంది. జియో స్మార్ట్ ఇన్వర్టర్ హోమ్ సిస్టం, సోలార్ ప్యానల్ సొల్యూషన్స్ పేరుతో కొత్తగా జియో ఇన్వర్టర్లు రాబోతున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఉంటున్న సంగతి తెలిసిందే. వేసవిలో కోతలు మరింత ఎక్కువవుతాయి. విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న వినియోగదారులే టార్గెట్ గా జియో ఇన్వర్టర్లను రిలయన్స్ తీసుకురాబోతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps